శుక్రవారం 4•10•2019
కరీంనగర్ • వెల. రూ. 6.50
మన రాష్ట్రం • మన పత్రిక

# నమస్తే తెలంగాణ

•సంపుటి 9 •సంచిక 100 •పేజీలు : 14 + 16
PUBLISHED FROM KARIMNAGAR | HYDERABAD | WARANGAL | KHAMMAM | NALGONDA | MAHABUBNAGAR | NIZAMABAD
WWW. NTNEWS.COM /NTDAILYONLINE




రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో బతుకమ్మ సంబురం






# కొలిక్కిరాని ఆర్టీసీ చర్చలు

## మూడు దఫాలుగా చర్చించిన త్రిసభ్య కమిటీ.. డిమాండ్లపై పట్టువీడని కార్మికసంఘాల జేఏసీ

### నేడు మరోసారి చర్చిస్తామన్న త్రిసభ్య కమిటీ.. ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు సిద్ధమని సంకేతాలు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:**

ఆర్టీసీలో శుక్రవారం నుంచి తలపెట్టిన సమ్మెను నివారించేందుకు త్రిసభ్యకమిటీ రెండోరోజైన గురువారం ఆర్టీసీ కార్మికసంఘాల నాయకులతో జరిపిన చర్చలు కొలిక్కిరాలేదు. మూడుదఫాలుగా, విడివిడిగా జేఏసీ నేతలతో చర్చించినా పురోగతి కనిపించలేదు. సమస్యలు పరిష్కరించేందుకు కొంత సమయం అవసరమని, ఓపికపట్టాలని ఆర్టీసీ కార్మికసంఘాల నేతలను త్రిసభ్య కమిటీ కోరింది. ప్రభుత్వం ఆర్టీసీని కాపాడుకునేందుకు ప్రత్యేకదృష్టి సారించిందని, అందుకే కమిటీ వేసిందని, ఇలాంటి సమయంలో తొందర పాటు నిర్ణయాలు వద్దని సూచించింది. తెలంగాణలో దసరా పండుగ ప్రధాన పండుగ అని, ఈ సమయంలో సమ్మెకు వెళ్తే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని వివరించింది. దీంతోపాటు ఆర్టీసీకి నష్టం వాటిల్లుతుందని తెలిపింది. దాదాపు ఆరుగంటలపాటు ఉభయ పక్షాలమధ్య చర్చలు జరిగాయి. అంతకుముందు ఆర్టీసీ అధికారులతో కూడా కమిటీ సభ్యులు సమావేశమయ్యారు. ఇదే సమయంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు కూడా సిద్ధంగా ఉంటామని కమిటీ సంకేతాలిచ్చింది. ప్రజలకు ఇబ్బందులు ఎదురైతే చూస్తూ ఊరుకునేది లేదని జేఏసీ నేతలకు స్పష్టంచేసింది. శుక్రవారం మరోమారు

మిగతా 2వ పేజీలో



గురువారం ఆర్టీసీ జేఏసీ నేతలతో చర్చల అనంతరం మీడియాతో మాట్లాడుతున్న త్రిసభ్య కమిటీ సభ్యులు సోమేశ్‌కుమార్, రామకృష్ణారావు, సునీల్ శర్మ



గురువారం ఢిల్లీ చేరుకున్న సీఎం కేసీఆర్. చిత్రంలో టీఆర్‌ఎస్ ఎంపీలు కేశవరావు, సంతోష్‌కుమార్, కొత్త ప్రభాకర్‌రెడ్డి, నామా నాగేశ్వర్‌రావు, బీబీపాటిల్, లింగయ్య యాదవ్, రంజిత్‌రెడ్డి, బండా ప్రకాశ్ ఉన్నారు

# నేడు ప్రధానితో సీఎం కేసీఆర్ భేటీ

- గోదావరి-కృష్ణా అనుసంధానంతోపాటు పలు కీలకాంశాలపై చర్చ
- పలువురు కేంద్ర మంత్రులను కలిసే అవకాశం
- ఢిల్లీ చేరుకున్న సీఎం

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:**

రాష్ట్రానికి సంబంధించిన పలు కీలకాంశాలపై ప్రధానమంత్రి నరేంద్రమోదీతో చర్చించడానికి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు గురువారం బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి వెళ్లారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు ప్రధానితో సీఎం సమావేశమవుతారు. గోదావరి-కృష్ణా నదుల అనుసంధానంపై ఈ సమావేశంలో చర్చిస్తారు. ఈ అంశంపై రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య రెండు దఫాలుగా చర్చలు జరిగిన విషయం తెలిసిందే. రెండు రాష్ట్రాల ఇంజినీరింగ్ అధికారులు పలుమార్లు చర్చించారు. రెండు జీవనదుల అనుసంధానం జరిగితే తెలంగాణ, ఏపీల్లోని బీడుభూములన్నింటికీ సాగునీరు అందించే అవకాశం ఉన్నందున.. అతి కీలకమైన ఈ ప్రాజెక్టుకు ఆర్థిక సహాయం అందించాలని సీఎం కేసీఆర్ ప్రధానిని కోరే అవకాశం

మిగతా 2వ పేజీలో

# ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధం!

- ప్రజారవాణాకు ఇబ్బంది కలుగొద్దు
- అధికారులకు మంత్రి పువ్వాడ ఆదేశం
- విధుల్లోకి రెండువేల మంది తాత్కాలిక డ్రైవర్లు
- 37 వేలకుపైగా ప్రైవేట్ వాహనాలకు పర్మిట్లు
- తాత్కాలిక బస్సుల్లోనూ ఆర్టీసీ చార్జీలే
- రవాణాశాఖ అధికారుల వెల్లడి

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ/ సిటీబ్యూరో:** సమ్మె అనివార్యమయ్యే పక్షంలో దసరాపండుగ నేపథ్యంలో ప్రజారవాణాకు ఎలాంటి ఆటంకం కలుగకుండా రవాణాశాఖ అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు. వీటిపై రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గురువారం ట్రాన్స్‌పోర్ట్ భవన్‌లో ఆర్టీసీ ఎండీ, ఇతర అధికారులు, రవాణాశాఖ ఉన్నతాధికారులతో సమీక్షించారు. తీసుకోవాల్సిన

మిగతా 2వ పేజీలో

| చికెన్ ధరలు (వెన్‌కాబ్) (రూ.) | | | |
|---|---|---|---|
| ఫారం ధర | 79.00 | రిటైల్ లైవ్ | 101.00 |
| డ్రెస్‌డ్ | 146.00 | స్కిన్‌లెస్ | 167.00 |

| గుడ్ల ధరలు (వందకు) (రూ.) | | | |
|---|---|---|---|
| హైదరాబాద్ | 407.00 | రంగారెడ్డి | 407.00 |
| మెదక్ | 407.00 | కరీంనగర్ | 410.00 |
| వరంగల్ | 410.00 | చిల్లర ధర | 4.65 |

# స్లాబులు ఆరు

## నూతన మద్యం పాలసీని ప్రకటించిన ప్రభుత్వం

### దరఖాస్తుకు రూ.2 లక్షలు ఫీజు.. లాటరీ పద్ధతిలో 2,216 మద్యం షాపుల ఎంపిక

### నవంబర్ 1 నుంచి రెండేండ్లపాటు అమల్లో..

### 9 నుంచి దరఖాస్తుల స్వీకరణ.. 16న తుది గడువు..18న డ్రా

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:**

రాష్ట్ర ప్రభుత్వం నూతన మద్యం విధానాన్ని ప్రకటించింది. ఈ మేరకు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ గురువారం ఉత్తర్వులు జారీచేశారు. నవంబర్ 1 నుంచి అక్టోబర్ 31, 2021 వరకు అమలులో ఉండే ఈ విధానంలో స్లాబుల సంఖ్యను నాలుగు నుంచి ఆరుకు పెంచారు. 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన స్లాబులను నిర్ణయించారు. మద్యంషాపుల కోసం దరఖాస్తు ఫీజు (నాన్ రిఫండబుల్) రూ.2 లక్షలుగా ఖరారుచేశారు. రాష్ట్రంలోని మద్యం దుకాణాల సంఖ్యలో ఎలాంటి పెంపులేకుండా ప్రస్తుతం ఉన్న 2,216 షాపులను కొనసాగించనున్నారు. వచ్చిన దరఖాస్తుల నుంచి లాటరీ పద్ధతి ద్వారా షాపులను ఎంపికచేస్తారు. లైసెన్స్ ఫీజులను ఐదు వేల జనాభా నుంచి 20 లక్షల జనాభా వరకు ఆరు స్లాబులుగా విభజించి రూ.50 లక్షల నుంచి రూ.1.10 కోట్లుగా నిర్ణయించారు. దరఖాస్తు పత్రాలను ఆయా జిల్లాల్లోని ఎక్సైజ్‌శాఖ సూపరింటెండెంట్ కార్యాలయాల్లో తీసుకోవాల్సి ఉంటుంది. నూతన మద్యం విధానం ప్రకారం ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మద్యం అమ్మకాలకు అనుమతి ఉంటుంది. రాత్రి పది తర్వాత మద్యం షాపులు బంద్‌చేయాలి. జీహెచ్ఎంసీ పరిధిలోమాత్రం రాత్రి 11 గంటల వరకు మద్యం షాపులను తెరిచి ఉంచేందుకు అనుమతించారు. మద్యం షాపులకోసం దరఖాస్తు చేసుకొనేవారికి ఈ నెల 9 నుంచి దరఖాస్తులు అందుబాటులో ఉంటాయని ఎక్సైజ్‌శాఖ అధికారులు తెలిపారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ అదేరోజు

మిగతా 2వ పేజీలో



**తాజా స్లాబుల వివరాలు**

| జనాభా | ఏడాదికి ఎక్సైజ్ పన్ను (రూ. లక్షల్లో) | రెండేండ్లకు ఎక్సైజ్ పన్ను (రూ. కోట్లల్లో) |
|---|---|---|
| 5000 | 50 | 1.0 |
| 5001-50000 | 55 | 1.10 |
| 50,001-1,00,000 | 60 | 1.20 |
| 1,00,001-5,00,000 | 65 | 1.30 |
| 5,00,001-20,00,000 | 85 | 1.70 |
| 20,00,000 కంటే ఎక్కువ | 110 | 2.20 |

# ఆర్థికప్రగతికి నగరాలే దన్ను

### అనేక 'ఉమ్మడి' అంశాలను రాష్ట్రాలకు అప్పగించాలి

### విజనరీ లీడర్‌షిప్ ఉన్న రాష్ట్రాల్లో వేగంగా ఆర్థికాభివృద్ధి

### తెలంగాణ రాష్ట్రమే అందుకు నిదర్శనం.. ఐదేండ్లలో తెలంగాణలో అద్భుత ప్రగతి

### డబ్ల్యుఈఎఫ్ ఇండియా ఎకనామిక్ సమ్మిట్‌లో మంత్రి కే తారకరామారావు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** జాతిపిత మహాత్మా గాంధీ చెప్పినట్లు ఇప్పటికీ దేశం పల్లెల్లోనే నివసిస్తున్నదని, అయితే దేశాన్ని, రాష్ట్రాలను ఆర్థికంగా నడిపిస్తున్నవి కచ్చితంగా నగరాలు, పట్టణాలేనని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి కే తారకరామారావు చెప్పారు. గురువారం ఢిల్లీలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యుఈఎఫ్) నిర్వహించిన ఇండియా ఎకనామిక్ సమ్మిట్‌లో భాగంగా యూనియన్ ఆఫ్ స్టేట్స్ సెషన్‌లో మాట్లాడిన కేటీఆర్.. ఆర్థికప్రగతి సాధించేందుకు

మిగతా 2వ పేజీలో



గురువారం ఢిల్లీలో ఇండియా ఎకనామిక్ సమ్మిట్‌లో పాల్గొన్న పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్









epaper.ntnews.com

HONDA
The Power of Dreams

కలలను సాకారం చేస్తాం

# ఈ పండుగకి
# సంతోషాలను అపారంగా ఇంటికి తీసుకురండి

హోండా
పండుగ ధమాకా
₹11,000#
వరకు ప్రయోజనాలు




Activa 5G




CB Shine
LIMITED EDITION

**ఆకర్షణీయమైన ఫైనాన్స్**
₹8,900^
వరకు ఆదా

**FREE HONDA joyclub**
₹2,100##
వరకు ప్రయోజనాలు

**తక్కువ**
డౌన్ పేమెంట్
₹1,100*

**Paytm CASHBACK**
Scan & Book!
Get benefits worth up to ₹7000^^

**ప్రముఖ క్రెడిట్ మరియు డెబిట్ కార్డ్స్ పైన EMI+**
EMI Powered by Pine Labs

ALWAYS WEAR A HELMET WHILE RIDING

Also available:
Annual Maintenance Contract**
Road Side Assistance**
Engine Health Assurance**

Follow us on

HDFC BANK We understand your world | IndusInd Bank | IDFC FIRST Bank | L&T Financial Services

హోండా అంటే HONDA

**Honda Motorcycle and Scooter India Pvt. Ltd., Registered Office:** Commercial Complex II, Sector - 49-50, Golf Course Extension Road, Gurugram - 122018 [Haryana], India; **Website:** www.honda2wheelersindia.com; **Customer Care:** customercare@honda2wheelersindia.com

^Conditions apply, Rs 8,900 Savings calculated against the general market finance scheme considering the certain loan amount & may vary on the actual condition. ##Honda Joy Club Program is a paid loyalty program and only members can avail mentioned benefits with respect to program terms and conditions. For further details visit www.hondajoyclub.com or call 1800-532-2555 (Monday to Friday 9.30 am to 6.30 pm). #Benefits up to Rs 11,000 is the sum total of the savings on the finance scheme in row one and the Joy Club Benefits. *Rs 1,100 Low Down Payment Scheme is subject to financier policy and is available through preferred Finance partners at their sole discretion. ^^Paytm cashback offer is subject to Paytm and respective dealers terms and conditions at their sole discretion. +Contact your local HMSI dealership for details on EMI on leading credit & debit cards Powered by Pine Labs. The same is subject to availability at select dealerships. Multiple schemes & offers cannot be clubbed together, all the attached schemes and offers are applicable for a limited time period and can be withdrawn from the market without prior notice. All the schemes and offers are applicable on selected models or their variants. All the schemes and offers are available on selected dealerships. All disputes arising due to above shall be subject to exclusive jurisdiction of Gurugram, Haryana. Product shown in the picture may vary from the actual product available in the market. Accessories shown in the picture are not a part of the standard fitment. **Conditions Apply.

**Honda Exclusive Authorized Dealerships: KARIMNAGAR:** Samrat Honda - 0878-2277299; 9441333665; Srikanth Honda - 0878-2224555, 7799946632; **JAGATIAL:** Samrat Honda - 9701200045, 9704500045; **HUZURABAD:** Samrat Honda - 8099979050; **SIRCILLA:** Srikanth Honda - 08723-233336, 7799700245; **PEDDAPALLY:** Srikanth Honda - 7799700259; **SULTANABAD:** Aradhna Honda - 9849885862; **VEMULAWADA:** Srikanth Honda - 9177662757; **METPALLY:** Saanvi Honda - 9581295818; **JAMMIKUNTA:** Srikanth Honda - 7799700263; **DHARMARAM:** Sairam Honda - 9642828885, 08728-270950; **HUSANABAD:** Laxmi Honda - 9949915222; **ADILABAD:** Sree Mahalakshmi Honda - 9010977757; **RAMAGUNDAM:** Sai Ram Krishna Honda - 8100779999; **PEDDAPALLY:** Sai Ram Krishna Honda - 9100044414; **MANCHERIAL:** Jagadamba Honda - 08736-259303; **BELLAMPALLY:** Thirumala Honda - 08735225975; 9059979909; **NIRMAL:** Sree Mahalakshmi Honda - 9010977757; **ASIFABAD:** Sainath Honda - 9010431431, 8500612233; **KHANAPUR:** Sri Ganesh Honda - 9010977757; **BHAINSA:** Sree Mahalakshmi Honda - 9010977757; **KAGAZNAGAR:** Sree Mahalakshmi Honda - 9010977757; **ICHODA:** Sree Mahalakshmi Honda - 9010977757.

**For Bulk/Institutional enquiries, please write us at: institutionalsales@honda2wheelersindia.com**


epaper.ntnews.com

# వాట్సప్‌లో ఆటోమెటిక్ డిలీట్!

- కొంత సమయం తర్వాత మాయం కానున్న మెసేజ్‌లు
- త్వరలో అందుబాటులోకి

**న్యూఢిల్లీ:** ప్రముఖ సోషల్ మెసేజింగ్ యాప్ 'వాట్సప్' త్వరలోనే తన వినియోగదారులకు అద్భుతమైన ఫీచర్‌ను పరిచయం చేయబోతున్నది. ఫోన్‌లో కుప్పలు తెప్పలుగా పేరుకుపోతున్న మెసేజ్‌లకు పరిష్కారం చూపేదిశగా అడుగులు వేస్తున్నది. మనం పంపే సందేశాలు నిర్ణీత సమయం తర్వాత మాయమయ్యే సదుపాయాన్ని అభివృద్ధి చేస్తున్నది. ఇప్పటికే మనం పంపే మెసేజ్‌లను గంట సేపటిలోగా ఎప్పుడైనా డిలీట్ చేసుకునే అవకాశం ఉన్నది. అయితే ఆటోమెటిక్‌గా సందేశాలు డిలీట్ అయ్యేలా వాట్సప్ సంస్థ 'డిసప్పియరింగ్ మెసేజెస్' పేరుతో సరికొత్త ఫీచర్‌ను అభివృద్ధి చేస్తున్నది. సెట్టింగ్స్‌లోకి వెళ్లి మనం మెసేజ్ పంపిన తర్వాత ఐదు సెకండ్ల నుంచి గంటలోపు.. ఎంత సమయంలో అదృశ్యం కావాలో ఆప్షన్‌ను ఎంచుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఇది ప్రయోగదశలోనే ఉన్నది. ఇప్పుడు గ్రూప్ మెసేజ్‌లకు మాత్రమే ఈ సదుపాయం ఉన్నది. పంపిన సందేశాలు ఆటోమెటిక్‌గా అదృశ్యమయ్యే ఆప్షన్ ఇప్పటికే జీమెయిల్, టెలిగ్రామ్ చాట్ వంటి యాప్‌లలో అందుబాటులో ఉన్నది.

# గృహ నిర్మాణ అడ్వాన్స్‌పై వడ్డీ తగ్గింపు

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు తీపికబురు



**న్యూఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు సర్కారు శుభవార్త చెప్పింది. ఇండ్ల నిర్మాణం కోసం ఇచ్చే అడ్వాన్స్‌పై వడ్డీని తగ్గించింది. ప్రస్తుతం 8.5 శాతం వడ్డీ విధిస్తుండగా.. దాన్ని 7.9 శాతానికి తగ్గించింది. ఈ తగ్గింపు అక్టోబర్ 1 నుంచే వర్తిస్తుందని, ఏడాది పాటు అమల్లో ఉంటుందని కేంద్రం గురువారం తెలిపింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఐదేండ్ల సర్వీస్‌ను పూర్తి చేసుకున్న తాత్కాలిక ఉద్యోగులు అడ్వాన్స్‌ను పొందడానికి అర్హులని పేర్కొంది. అడ్వాన్స్‌ను మంజూరు చేసే అధికారం సంబంధిత మంత్రిత్వశాఖలకు, డిపార్టుమెంటులకు ఉన్నదని తెలిపింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సొంతింటి కలను నెరవేర్చడానికి అడ్వాన్స్‌పై వడ్డీ రేటును తగ్గించనున్నామని గత నెలలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించడం తెలిసిందే.

# అత్యంత గట్టి వెండి తయారీ!

నానో స్కేల్ విధానంతో రూపొందించిన అమెరికా శాస్త్రవేత్తలు



**వాషింగ్టన్:** ప్రపంచంలో మునుపెన్నడూ లేనంత అత్యంత గట్టిదైన, బలమైన వెండిని శాస్త్రవేత్తలు రూపొందించారు. ప్రస్తుతం ఉన్న వెండితో పోలిస్తే, ఈ వెండి దాదాపు 42 శాతం మరింత గట్టిదనంతో ఉన్నదని వాళ్లు పేర్కొన్నారు. 'విద్యుత్తు వాహక ధర్మాన్ని కోల్పోకుండానే, అత్యంత గట్టిదైన వెండిని మేము తయారు చేశాం. నానో స్కేల్ విధానంతో దీన్ని రూపొందించాం' అని అమెరికాలోని వెర్మోంట్ విశ్వవిద్యాలయానికి చెందిన ఫ్రెడరిక్ సంసోజ్ తెలిపారు. 'లోహాలకు గట్టిదనాన్ని ఆపాదిస్తే విద్యుత్ వాహక ధర్మం సన్నగిల్లుతుంది. అయితే, లోహంలోని అణువుల పరిమాణాన్ని తగ్గిస్తే విద్యుత్ వాహకంపై ప్రభావం పడదు. 'హాల్-పెచ్ సంబంధం' సూత్రాన్ని ఉపయోగించి ఈ బలమైన వెండిని తయారు చేశాం' అని ఫ్రెడరిక్ తెలిపారు.




## ఎస్సీ/ఎస్టీ చట్టం నిబంధనలను సడలించం

సుప్రీంకోర్టు స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 3:** 'ఎస్సీ/ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్టం, 1989'లోని నిబంధనలను సడలించబోమని సుప్రీంకోర్టు గురువారం స్పష్టం చేసింది. అయితే ప్రాథమికంగా ఎటువంటి కేసు నమోదు చేయలేమని కోర్టులు భావించిన పక్షంలో ముందస్తు బెయిల్ మంజూరు చేయవచ్చని రాజ్యాంగ ధర్మాసనం ఇదివరకే స్పష్టం చేసిన విషయాన్ని న్యాయస్థానం గుర్తు చేసింది. ఎస్సీ/ఎస్టీ చట్టం, 1989కు 2018లో చేసిన సడలింపులను సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై విచారణ జరిపిన ధర్మాసనం తీర్పును రిజర్వులో ఉంచింది. 2018లో కోర్టు వెలువరించిన తీర్పులో ఎస్సీ/ఎస్టీ చట్టంలోని అరెస్టు నిబంధనలను సడలించిన సంగతి తెలిసిందే. గురువారం విచారణ సందర్భంగా అరుణ్ మిశ్రా మాట్లాడుతూ, గత ఏడాది తమ ఇద్దరు సభ్యుల ధర్మాసనం ఇచ్చిన ఆదేశాలను వెనుకకు తీసుకుంటున్నామని, అంతకు పూర్వం చట్టంలో ఉన్న స్థితిని పునరుద్ధరిస్తున్నామని చెప్పారు. 'మేము నిబంధనలను సడలించడం లేదు. మేము వాటిని కొట్టివేయడం లేదు.ఆ నిబంధనలు మునుపు ఉన్నట్టుగానే కొనసాగుతాయి' అని తెలిపారు. రెండు విషయాలను తాము త్వరలో స్పష్టం చేయదలిచామని ధర్మాసనం పేర్కొంది.. మొదటిది ఎస్సీ/ఎస్టీ చట్టం కింద నమోదైన కేసులలో ముందస్తు బెయిల్‌కు సంబంధించినది, రెండోది ఈ చట్టం కింద చర్య తీసుకోవడానికి ముందు పోలీసులు ప్రాథమిక విచారణ జరుపడానికి సంబంధించినది అని స్పష్టం చేసింది.

# భారత్-పాక్ అణుయుద్ధంతో విలయమే!

మానవజాతి ఎన్నడూ చూడని విధ్వంసం జరుగుతుంది

వారంరోజుల్లోనే 12.5 కోట్ల మంది హతమవుతారు

- ప్రపంచ మరణాల రేటు రెట్టింపు
- వాతావరణం అస్తవ్యస్తం
- అమెరికా పరిశోధకుల హెచ్చరిక
- 2025లో యుద్ధం జరుగొచ్చని అంచనా



**వాషింగ్టన్, అక్టోబర్ 3:**

భారత్-పాక్ మధ్య అణుయుద్ధమంటూ వస్తే మానవజాతి ఊహించని పెను విపత్తు ఖాయమని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఆర్టికల్ 370 రద్దును జీర్ణించుకోలేకపోతున్న పాకిస్థాన్.. అణుయుద్ధం తప్పదంటూ అంతర్జాతీయ వేదికల సాక్షిగా ప్రగల్భాలు పలుకుతున్న సంగతి తెలిసిందే. దాయాది దేశం ఎలాంటి చర్యలకు దిగినా తీవ్ర పరిణామాలు తప్పవని భారత్ దీటుగా బదులిస్తున్నది. రెండు అణ్వస్త్ర దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతుండటంపై అంతర్జాతీయంగా ఆందోళన వ్యక్తమవుతున్నది. అమెరికాలోని కొలరాడో బౌల్డర్ యూనివర్సిటీ, రట్జర్స్ యూనివర్సిటీకి చెందిన పరిశోధకుల బృందం అణుయుద్ధ పరిణామాలు, ప్రపంచంపై పడే ప్రభావంపై అధ్యయనం జరిపింది. భారత్-పాకిస్థాన్ మధ్య అణుయుద్ధం మొదలైతే వారం కన్నా తక్కువ రోజుల్లోనే ఐదు కోట్ల నుంచి 12.5 కోట్ల మంది ప్రజలు మరణించే అవకాశం ఉన్నదని ఈ అధ్యయన నివేదిక హెచ్చరించింది. ఆరేండ్లపాటు సాగిన రెండో ప్రపంచయుద్ధం కన్నా ఈ సంఖ్య చాలా ఎక్కువని తెలిపింది. అంతేగాకుండా ప్రపంచం మొత్తం వాతావరణ విపత్తును ఎదుర్కోక తప్పదని స్పష్టంచేసింది. యుద్ధం అనంతర పరిణామాల వల్ల కోట్ల మంది ప్రజలు దుర్మరణం చెందే ప్రమాదం ఉన్నట్టు వెల్లడించింది. ఈ పరిశోధన వ్యాసం సైన్స్ అడ్వాన్సెస్ జర్నల్‌లో ప్రచురితమైంది.

### కోట్లాది మంది ప్రాణాలకు ముప్పు

'భారత్-పాక్ మధ్య అణుయుద్ధం మొదలైతే మానవ జాతి గతంలో ఎన్నడూ చూడని వినాశనం ఖాయం' అని పరిశోధక బృంద సభ్యుడు, కొలరాడో బౌల్డర్ వర్సిటీ ప్రొఫెసర్ బ్రియాన్ టూన్ హెచ్చరిస్తున్నారు. ఈ యుద్ధంతో ప్రపంచవ్యాప్తంగా మరణాల సగటు రెట్టింపు అవుతుందన్నారు. ప్రస్తుతం భారత్, పాకిస్థాన్ వద్ద చెరో 150 అణ్వాయుధాలు ఉన్నాయన్నారు. 2025 నాటికి వీటి సంఖ్య 200 దాటుతుందని అంచనావేశారు. 'భారత్-పాక్ మధ్య కశ్మీర్ విషయంలో ఎడతెగని వైరం ఉన్నది. ఇరు దేశాలు ఆయుధ సామర్థ్యాన్ని శరవేగంగా పెంచుకుంటున్నాయి. రెండూ అధిక జనాభా కలిగిన దేశాలే. కాబట్టి కోట్లాది మంది ప్రజలకు ముప్పు పొంచి ఉన్నది' అని పేర్కొన్నారు. 'అణుయుద్ధం ప్రభావం బాంబులు పడిన ప్రాంతానికి మాత్రమే పరిమితం కాదు.. ప్రపంచం మొత్తం విస్తరిస్తుంది' అని రట్జర్స్ యూనివర్సిటీకి చెందిన అలెన్ రోబాక్ తెలిపారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా తొమ్మిది దేశాలు అణ్వాయుధాలను కలిగి ఉన్నాయని, అయితే భారత్, పాక్ మాత్రమే వీటి సంఖ్యను విపరీతంగా పెంచుకుంటున్నాయన్నారు. కశ్మీర్ విషయంలో రెండు దేశాల మధ్య ఇప్పటికే పలు యుద్ధాలు జరిగాయని, ప్రస్తుత పరిస్థితులను బట్టి 2025లో మరోసారి యుద్ధం జరిగే అవకాశాలు ఉన్నాయని అంచనావేశారు. అప్పటికి ఇరుదేశాల వద్ద కలిపి అణ్వాయుధాలు 400-500 వరకు ఉండొచ్చన్నారు.

### ప్రపంచానికి పెనుముప్పు



భారత్-పాక్ మధ్య అణుయుద్ధంతో రెండు దేశాల్లో విధ్వంసంతోపాటు ప్రపంచానికి పెనుముప్పు తప్పదని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. 2025 నాటికి తయారయ్యే ఒక్కో అణుబాంబు 15 కిలో టన్నుల నుంచి కొన్ని వందల కిలో టన్నుల వరకు పేలుడు తీవ్రతను కలిగి ఉంటాయని చెప్పారు. అమెరికా 1945లో జపాన్‌లోని హిరోషిమా నగరంపై విడిచిన బాంబు తీవ్రత 15 కిలోటన్నులు. ఒక అణుబాంబు పేలితే 1.6 కోట్ల నుంచి 3.6 కోట్ల టన్నుల మసి (నల్లని కర్బన అణువులు) వెలువడుతుందని తెలిపారు. ఇది వాతావరణంలోని పైపొరలోకి చేరి వారాల వ్యవధిలోనే ప్రపంచమంతటా విస్తరిస్తుందన్నారు. ఈ మసి సౌర రేడియేషన్‌ను పీల్చుకుంటుందని, దీంతో వాతావరణంలోని గాలి వేడెక్కుతుందన్నారు.

### అణుయుద్ధం ప్రభావాలు

- గాలిలో మసి, దుమ్ము వల్ల భూమిని చేరే సూర్యకిరణాల్లో 20-35% తగ్గుతుంది.
- సగటు వర్షపాతం 15-30% పడిపోతుంది.
- ఉపరితలం సగటు ఉష్ణోగ్రత 2-5 డిగ్రీలు పెరుగుతుంది.
- వృక్ష సంపద పెరుగుదల 15-30% తగ్గిపోతుంది. సముద్ర ఉత్పత్తుల్లో 5-15% తగ్గుదల కనిపిస్తుంది.
- ఈ వైపరీత్యాలు అదుపులోకి రావడానికి కనీసం పదేండ్లు పడుతుందని చెప్పారు.

# ఆగ్రహాన్ని జయించిన ప్రేమ

అన్నను చంపిన పోలీస్‌ను ఆలింగనం చేసుకున్న తమ్ముడు

అమెరికా కోర్టులో భావోద్వేగపూరిత ఘటన


గైగర్

నిందితురాలు గైగర్‌ను కోర్టుహాల్‌లో ఆలింగనం చేసుకుంటున్న బ్రాండిట్

**డల్లాస్:** తన అన్నను చంపిన హంతకురాలిని ఆప్యాయంగా కౌగిలించుకోవాలని ఓ సోదరుడు కోరుకున్నాడు. బాధిత కుటుంబం, దోషి మధ్య జరిగిన భావోద్వేగ సన్నివేశాన్ని చూసి న్యాయమూర్తి సైతం చలించిపోయారు. ఈ ఘటన అమెరికాలోని డల్లాస్‌లో జరిగింది. డల్లాస్ నగరంలో పోలీసు అధికారిగా విధులు నిర్వహిస్తున్న అంబర్ గైగర్ అనే మహిళ 2018లో తాను నివసిస్తున్న అపార్ట్‌మెంటులో ఉంటున్న బోతమ్ జీన్ అనే నల్ల జాతీయుడిని కాల్చి చంపారు. నేరం రుజువు కావడంతో బుధవారం అక్కడి ఓ స్థానిక కోర్టు ఆమెకు పదేండ్ల జైలు శిక్ష విధించింది. విచారణ అనంతరం బాధితుడి సోదరుడైన బ్రాండిట్ జీన్.. గైగర్ దగ్గరికి వచ్చి 'మిమ్మల్ని కౌగిలించుకోవాలని ఉన్నది' అంటూ ఆమె అనుమతి కోరడం అక్కడి వారందర్నీ ఆశ్చర్యపరిచింది. 'సోదరుడు చనిపోయాక, మా కుటుంబం చాలా వేదనకు గురైంది. ఐతే, మిమ్మల్ని ఒక మనిషిగా ప్రేమిస్తున్నా. మీకు చెడు జరుగాలని నేను కోరుకోవట్లేదు' అంటూ విషణ్ణ వదనంతో బ్రాండిట్ పేర్కొన్నాడు. తర్వాత గైగర్‌ను ఆలింగనం చేసుకున్నాడు. ఈ దృశ్యాన్ని చూసి చలించిపోయిన మహిళా న్యాయమూర్తి కెంప్ కన్నీటి పర్యంతమయ్యారు. తాను కూడా గైగర్‌ను హత్తుకొని ఓ బైబిల్ పుస్తకాన్ని ఇచ్చారు. అయితే, బోతమ్ జీన్‌ను దొంగగా భావించి పొరపాటున కాల్చానని విచారణ సమయంలో గైగర్ పేర్కొన్నారు. గైగర్ అత్యుత్తమ పోలీసు సేవలు, ఆమెపై ఇదివరకు నేర చరిత్ర లేకపోవడం వల్ల కోర్టు ఆమెకు పదేండ్ల జైలు శిక్షను మాత్రమే విధించింది.

## పారిస్ పోలీసు కార్యాలయంలో ఉద్యోగి ఉన్మాదం

- సహచరులపై కత్తితో దాడి
- నలుగురు మృతి.. నిందితుడి కాల్చివేత

**పారిస్:** ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లోని పోలీసు ప్రధాన కార్యాలయం నిఘా విభాగం ఐటీ సెక్షన్ ఉద్యోగిగా పనిచేస్తున్న వ్యక్తి గురువారం మధ్యాహ్నం నలుగురు పోలీసు అధికారులపై కత్తితో దాడిచేశాడు. దీంతో తీవ్రంగా గాయపడిన ఆ నలుగురు మృత్యువాత పడ్డారు. వారిలో ముగ్గురు పోలీసులు, ఒకరు కార్యాలయ సహాయకులు. మృతుల్లో ఒకరు మహిళ. ఈ ఘటన జరిగిన వెంటనే పోలీసులు అప్రమత్తమై జరిపిన కాల్పుల్లో ఆ దుండగుడూ మరణించాడని అధికార వర్గాలు తెలిపాయి.దీంతో కార్యాలయం చుట్టూ భారీగా పోలీసులను మోహరించి, అక్కడి పర్యాటకులను పంపివేశారు. నగరంలోని పర్యాటక కేంద్రాలను మూసివేశారు. ప్రస్తుత దశలో ఈ ఘటనను ఉగ్రవాద దాడిగా పరిగణించలేమని పోలీసు వర్గాలు చెప్పాయి.

# 'కర్తార్‌పూర్' ఉత్సవానికి మన్మోహన్

- పాకిస్థాన్‌లోని గురుద్వారాకు వెళ్లనున్న మాజీ ప్రధాని
- భారత్‌లో జరిగే వేడుకల్లో పాల్గొననున్న రాష్ట్రపతి, ప్రధాని
- పంజాబ్ ముఖ్యమంత్రి అమరీందర్‌సింగ్ వెల్లడి


మన్మోహన్‌సింగ్


కర్తార్‌పూర్‌లోని గురుద్వారా

**న్యూఢిల్లీ, అక్టోబర్ 3:** పాకిస్థాన్‌లోని కర్తార్‌పూర్ సాహిబ్ గురుద్వారాకు వెళ్లనున్న తొలి అఖిల పక్ష జాతా (సిక్కుల ప్రతినిధి బృందం)లో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ కూడా ఉండనున్నారు. భారత్, పాకిస్థాన్ మధ్య ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కర్తార్‌పూర్ కారిడార్‌ను వచ్చే నెలలో ప్రారంభించేందుకు సన్నాహాలు మొదలయ్యాయి. గురునానక్ దేవ్ 550వ గురుపూరబ్ సందర్భంగా కారిడార్‌ను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కారిడార్ ప్రారంభం అనంతరం వచ్చే నెల 9న సిక్కుల తొలిగురువు గురునానక్ జన్మస్థలమైన పాక్‌లోని నంకానా సాహిబ్‌ను దర్శించేందుకు ప్రత్యేక అఖిలపక్ష జాతా వెళ్లనుంది. ఈ జాతాలో పాల్గొనేందుకు మన్మోహన్‌సింగ్ అంగీకరించారని పంజాబ్ సీఎం అమరీందర్ సింగ్ గురువారం ఢిల్లీలో వెల్లడించారు. ఇక భారత్‌లో జరిగే వేడుకల్లో పాల్గొనేందుకు రాష్ట్రపతి కోవింద్, ప్రధాని మోదీ తమ సమ్మతిని తెలియజేశారని చెప్పా రు. మన్మోహన్‌ను ఆయన ఇంటిలో కలిసిన అనంతరం అమరీందర్ మీడియాతో మాట్లాడుతూ, మాజీ ప్రధాని కర్తార్‌పూర్‌లోని గురుద్వారా సందర్శనకు మాత్రమే వెళతారని, పాకిస్థాన్‌లో పర్యటించే ఆలోచన ఏదీ ఆయనకు లేదని స్పష్టం చేశారు. 'నేను పాక్‌కు వెళ్లే ప్రశ్నే లేదు.. మన్మోహన్ కూడా ఆ దేశంలో పర్యటించరు' అని తేల్చి చెప్పారు. కర్తార్‌పూర్ కారిడార్ ప్రారంభోత్సవానికి భారత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌ను ఆహ్వానిస్తామని పాకిస్థాన్ ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ విషయంలో ఆ దేశం నుంచి ఎటువంటి అధికారిక ఆహ్వానం అందకపోయినప్పటికీ.. పాక్‌లో పర్యటించే ఆలోచన ఏదీ లేదని మన్మోహన్ కార్యాలయం అప్పుడే ఖండించింది. ఇదిలా ఉండగా, ఈ చారిత్రక వేడుకల్లో పాల్గొనాలంటూ తాము అందజేసిన ఆహ్వానాన్ని రాష్ట్రపతి, ప్రధాని కూడా స్వీకరించారని అమరీందర్ తెలిపారు. గురునానక్ దేవ్ 550వ గురుపూరబ్ ఉత్సవాల్లో పాల్గొనాలని తాను రాష్ట్రపతి, ప్రధానిని కోరినట్టు చెప్పారు. ప్రారంభ వేడుకలకు సంబంధించి పాకిస్థాన్‌తో కార్యక్రమం ఖరారైన తరువాత రాష్ట్రపతి, ప్రధాని సందర్శన సమయాలను నిర్ణయిస్తామని సీఎం చెప్పారు. వచ్చే నెల 12న సుల్తాన్‌పూర్ లోధీలో జరిగే ప్రధాన కార్యక్రమంలో అలాగే దేరాబాబా నానక్ వద్ద కర్తార్‌పూర్ కారిడార్ ప్రారంభోత్సవంలో పాల్గొనాలని సీఎం అమరీందర్ రాష్ట్రపతి, ప్రధాని మోదీలను కోరారని ఓ అధికారి వెల్లడించారు.

## 'లలితా జ్యుయలర్స్' కేసులో ఒకరి అరెస్టు

ఐదు కిలోల బంగారం స్వాధీనం

**చెన్నై:** తమిళనాడులోని తిరుచ్చి నగరంలో లలితా జ్యుయలర్స్ బంగారు ఆభరణాల చోరీ కేసు దర్యాప్తులో పోలీసులు పురోగతి సాధించారు. చోరీకి పాల్పడిన ఇద్దరిలో ఒకరిని పట్టుకున్నట్టు చెప్పున్నారు. నిందితులిద్దరి పేర్లు మణికందన్, సురేష్ అని, వారు తమిళనాడుకు చెందినవారేనని చెప్పారు. తిరువారూర్‌లోని ఓ బంగళాలో అనుమానితుల కదలికలపై సమాచారం అందుకున్న చెన్నై పోలీసులు గురువారం సాయంత్రం అక్కడికి వెళ్లి సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మణికందన్ అనే దొంగ పట్టుబడ్డాడు. అతని వద్ద ఐదు కిలోల బంగారం లభించిందని పోలీసులు చెప్పారు. ఆ బంగారం పైనున్న బార్‌కోడ్‌ను పరిశీలించగా అది లలితా జ్యుయలర్స్‌కు చెందినదేనని తేలిందన్నారు. మరో దొంగ కోసం గాలింపు జరుపుతున్నామన్నారు. ఇదిలా ఉండగా, తిరుచ్చికి పక్కనే ఉన్న పుదుకొట్టై పట్టణంలో ఆరుగురు అనుమానితులను పట్టుకున్నట్టు తిరుచ్చి పోలీస్ కమిషనర్ ఏ అమల్‌రాజ్ గురువారం చెప్పారు.

# ఢిల్లీలోకి నలుగురు జైషే ఉగ్రవాదులు!

- హెచ్చరించిన కేంద్ర నిఘావర్గాలు
- అప్రమత్తమైన పోలీసులు.. భద్రత కట్టుదిట్టం
- దేశవ్యాప్తంగా అన్ని విమానాశ్రయాల్లో హై అలర్ట్


ఢిల్లీలో ఓ కారును క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్న పోలీసులు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 3:** పండుగ నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీలో పాక్ ప్రేరేపిత జైషే మహ్మద్‌కు చెందిన నలుగురు ఉగ్రవాదులు వరుస దాడులకు పాల్పడే అవకాశముందన్న కేంద్ర నిఘావర్గాలు అందించిన సమాచారంతో ఢిల్లీ పోలీసులు అప్రమత్తమయ్యారు. బుధవారం ఇంటలిజెన్స్ జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో ఢిల్లీ నగరంలోని పలు ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. జమ్ముకశ్మీర్‌కు స్వయంప్రతిపత్తినిచ్చే ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ కేంద్రం నిర్ణయం తీసుకున్న క్రమంలో దేశంలో ఆత్మాహుతి దాడులు చేసేందుకు జైషే మహ్మద్ ఉగ్రవాదులు వేర్వేరు ప్రాంతాలకు వచ్చారని కేంద్ర నిఘా విభాగానికి సమాచారం అందింది. ఇందులో భాగంగానే ఢిల్లీకి ముగ్గురు నుంచి నలుగురు ఉగ్రవాదులు వచ్చారని, వారు ఏ క్షణమైనా దాడులకు పాల్పడొచ్చని నిఘావర్గాలు చెబుతున్నాయి. దీంతో నగరంలో దుర్గ పూజ జరిగే ప్రాంతాలు, రామ్‌లీలా మైదానంలో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఢిల్లీ పోలీసులకు చెందిన స్పెషల్ సెల్ నగరంలో తనిఖీలు చేపట్టింది. మరోవైపు, దేశవ్యాప్తంగా ఉన్న అన్ని జాతీయ, అంతర్జాతీయ విమానాశ్రయాల్లో అధికారులు హై అలర్ట్ ప్రకటించారు. జైషే మహ్మద్‌కు చెందిన ఉగ్రవాదులు భారత సేనలపై ఆత్మాహుతి దాడులకు పాల్పొడొచ్చన్న నిఘా వర్గాల హెచ్చరికల నేపథ్యంలో శ్రీనగర్, పంజాబ్, అమృత్‌సర్, పఠాన్ కోట్‌లోని భారత వాయుసేన స్థావరాల్లో ఇప్పటికే అలర్ట్ కొనసాగుతున్నది. భద్రతా కారణాల రీత్యా శ్రీనగర్, జమ్ము, అవంతీపూర్, పఠాన్‌కోట్, హిండన్ వాయుసేన స్థావరాల్లో అధికారులు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. దక్షిణ భారతదేశంలో కూడా ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉన్నట్టు తమకు సమాచారం అందిందని సైన్యం పేర్కొంది. సర్ క్రీక్ నదిలో కొన్ని అనుమానాస్పద పడవలను గుర్తించామని వాళ్లు పేర్కొన్నారు.

## పాక్‌కు జవసత్వాలు కల్పించడమెలా!

- వ్యాపార వర్గాలతో భేటీ అయిన ఆర్మీ చీఫ్
- ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడే మార్గాలు చెప్పాలని కోరిన బాజ్వా

**న్యూఢిల్లీ, అక్టోబర్ 3:** ఆర్థిక రంగానికి ఊతమిచ్చే మార్గాలు తెలుపాల్సిందిగా పాక్ సైన్యాధిపతి ఖమర్ జావేద్ బాజ్వా ఇటీవల కొందరు ఉన్నత వ్యాపార వర్గాలను కోరినట్టు తెలిసింది. ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కేందుకు ఏం చేయాలి, వ్యాపారులు పెట్టుబడులు పెట్టేందుకు ఏం చేయాలి అని బాజ్వా వారిని ప్రశ్నించినట్టు తెలిసింది. కొన్ని నిర్ణయాలను అప్పటికప్పుడు తీసుకున్నారని, కొందరు ప్రభుత్వ అధికారులకు అక్కడి నుంచే ఆదేశాలు వెళ్లాయని ఆ వర్గాలు వెల్లడించాయి. 1947లో పాకిస్థాన్ ఏర్పడిన తరువాత గత 72 ఏండ్లలో దాదాపు సగం కాలం సైన్యమే ఆ దేశాన్ని పాలించింది. దాదాపు ప్రతిసారి కుట్రపూరితంగానే అధికారాన్ని సైన్యం చేజిక్కించుకుంది. దాదాపు దశాబ్ద కాలం తరువాత 2020 ఆర్థిక బడ్జెట్‌లో రక్షణ రంగానికి కోత విధించారు. ఓవైపు ఆఫ్ఘనిస్థాన్‌లోని ఉగ్రవాదుల నుంచి, మరోవైపు భారత్ నుంచి సవాళ్లు ఎదురవుతున్న తరుణంలో రక్షణ బడ్జెట్‌ను తగ్గించడం పాకిస్థాన్ దీనస్థితిని తెలుపుతున్నది.

## ఓడీఎఫ్ విజయం కొనసాగుతుందా?

సీఎస్‌ఈ డైరెక్టర్ సునీత సందేహం



**న్యూఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 'స్వచ్ఛ భారత్' మిషన్ అమలుపై సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (సీఎస్‌ఈ) సంస్థ పలు ప్రశ్నలు సంధించింది. భారత్ బహిరంగ మలవిసర్జన రహిత(ఓడీఎఫ్) దేశంగా మారిపోయిందని ప్రధాని నరేంద్రమోదీ గురువారం ప్రకటించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎస్‌ఈ డైరెక్టర్ జనరల్ సునిత నారాయణ్ మాట్లాడుతూ.. దేశం ఓడీఎఫ్‌గా మారిందంటే అదో గొప్ప ముందడుగేనని కొనియాడారు. అయితే 10 కోట్ల మరుగుదొడ్ల నిర్వహణపై ఆమె సందేహం వ్యక్తంచేశారు. ప్రజలు వాటిని క్రమం తప్పకుండా వినియోగిస్తున్నారో లేదో ఎలా తెలుస్తుందని ప్రశ్నించారు. మరుగుదొడ్ల నుంచి వచ్చే లక్షలాది టన్నుల వ్యర్థాలను పరిసరాలు, పర్యావరణానికి హాని కలుగకుండా సమర్థవంతంగా పారేసే విధానాలపై సందేహం వ్యక్తం చేశారు. ఓడీఎఫ్ విజయం.. భవిష్యత్తులోనూ కొనసాగుతుందా? అని సునీత ప్రశ్నించారు. హర్యానా ప్రభుత్వం 2017లో ఓడీఎఫ్‌గా ప్రకటించుకున్నదని, అయితే ఇప్పటికీ అక్కడి ప్రజలు బహిరంగ మల విసర్జనకు వెళ్తున్నట్టు ఒక సర్వేలో తేలిందని సీఎస్‌ఈ ఓ ప్రకటనలో పేర్కొంది.

# నిజాం నిధికి 120మంది వారసులు!

- వారందరికీ తానే ప్రతినిధినన్న నజఫ్
- 307 కోట్లను అందరం కలిసి పంచుకుంటామని వెల్లడి


నజఫ్ అలీ ఖాన్

తన ఇద్దరు కొడుకులతో ఏడో నిజాం ఉస్మాన్ అలీఖాన్

**హైదరాబాద్, అక్టోబర్ 3:** దాదాపు ఏడు దశాబ్దాలపాటు న్యాయపోరాటం చేసి గెలుచుకున్న నిజాం నవాబు నిధులను ఆయన వారసులు 120 మంది పంచుకోనున్నారు. హైదరాబాద్ నిజాం నవాబుకు చెందిన..లండన్‌లోని నాట్‌వెస్ట్ బ్యాంక్‌లోగల 3.5 కోట్ల పౌండ్లు (సుమారు రూ.307 కోట్లు)ఆయన వారసులకే దక్కుతాయని లండన్ కోర్టు బుధవారం తీర్పు చెప్పిన సంగతి తెలిసిందే. 7వ నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్‌కు చెందిన ఆ నిధులు ఆయన వారసులుగా చెప్పుకుంటున్న యువరాజులు, భారతదేశానికి మాత్రమే పొందే హక్కు ఉన్నదని లండన్‌లోని రాయల్ కోర్ట్స్ ఆఫ్ జస్టిస్‌కు చెందిన జస్టిస్ మార్కస్ స్మిత్ తీర్పు చెప్పారు. ఈ నేపథ్యంలో ఆ సొమ్మును ఎవరెవరు పంచుకుంటారన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఆ నిధుల కోసం నిజాం మనుమలు ముకరం జా, ముఫఖ్కం జా భారత ప్రభుత్వంతో కలిసి న్యాయపోరాటం చేశారు. ఆ తరువాత నిజాం ఎస్టేట్‌గా ఏర్పడిన 120 మంది నిజాం వారసులు కూడా ఆ కేసులో ప్రతివాదులుగా చేరారు. వీరే కాకుండా నిజాం కుటుంబ సంక్షేమ సంస్థకు నేతృత్వం వహిస్తున్న నిజాం మరో మనుమడు నజఫ్ అలీఖాన్ కూడా కేసులో హక్కుదారుగా చేరారు. వీరందరినీ కలిపి ఇప్పుడు నిజాం ఎస్టేట్‌గా పరిగణిస్తున్నారు. బ్యాంక్‌లోని నిధుల విషయంలో నిజాం ఎస్టేట్ భారత ప్రభుత్వంతో ఒక రహస్య ఒప్పందం చేసుకున్నట్టు చెప్తున్నారు. ఆ ఒప్పందం ప్రకారం కేసులో హక్కుదారులుగా ఉన్న వారందరూ ఆ సొమ్మును పంచుకోవాలి. అయితే భారత ప్రభుత్వం కూడా తన వాటాను కోరుతున్నదా లేదా అన్నది వెల్లడి కావాల్సి ఉంది. ఈ కేసులో భారత ప్రభుత్వం డబ్బు కోసం కన్నా ప్రతిష్ఠ కోసమే పోరాడినట్టు హైదరాబాద్ చరిత్రకారులు పేర్కొంటున్నారు. పాకిస్థాన్‌కు భంగపాటు కలిగించాలన్న పట్టుదలతోనే హరీశ్ సాల్వే వంటి ప్రముఖ న్యాయవాదులను కేంద్ర ప్రభుత్వం రంగంలోకి దించినట్టు చెప్తున్నారు. ఇదిలాఉండగా, కోర్టు తీర్పు పేదరికంలో మగ్గుతున్న పలువురు నిజాం వారసులకు బంపర్ లాటరీలా తగిలిందని అంటున్నారు. నిజాం వారసులలో రెండు మూడు కుటుంబాలు తప్ప.. దాదాపు అందరికీ రెండు పూటలు గడవడం కూడా కష్టంగా ఉన్నట్టు తెలుస్తున్నది. నిజాం వారసులు 120 మంది తనను తమ ప్రతినిధిగా ఎన్నుకున్నారని నజఫ్ అలీఖాన్ గురువారం హైదరాబాద్‌లో చెప్పారు. ముకరంజా, ముఫఖ్కం జాతోపాటు కుటుంబ సభ్యులందరూ కలిసి డబ్బు పంపిణీపై చర్చించుకుంటామని తెలిపారు. లండన్ కోర్టు ఇచ్చిన తీర్పుపై అప్పీలు చేసుకొనేందుకు పాకిస్థాన్‌కు నాలుగు వారాల గడువు ఉన్నదని పేర్కొన్నారు.

## కాంగ్రెస్‌లో కుమ్ములాటలు

**న్యూఢిల్లీ/ ముంబై:** మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా టిక్కెట్ల పంపిణీపై కాంగ్రెస్‌లో కుమ్ములాటలు బజారుకెక్కాయి. హర్యానా ఎన్నికల్లో టిక్కెట్ల కేటాయింపులో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ ఢిల్లీలోని సోనియా నివాసం ముందు హర్యానా పీసీసీ మాజీ అధ్యక్షుడు అశోక్ తన్వర్ అనుచరులు బుధవారం ధర్నా చేశారు. తాను ప్రతిపాదించిన అభ్యర్థులకు టిక్కెట్లు కేటాయించే అవకాశాలు లేకపోవడంతో తన్వర్ పార్టీలో అన్ని పదవులకు రాజీనామా చేస్తున్నట్లు గురువారం ప్రకటించారు. ఈ మేరకు సోనియాకు లేఖ రాస్తూ.. పార్టీ ప్రయోజనాలకు భిన్నంగా భూపీందర్ సింగ్ హుడా వ్యవహరించారని కానీ, ఆయనకు ప్రాధాన్యం ఇవ్వడంతో హర్యానాలో కాంగ్రెస్ 'హుడా కాంగ్రెస్'గా రూపాంతరం చెందిందని ఆరోపణలకు దిగారు. మరోవైపు తాను ప్రతిపాదించిన ఏకైక అభ్యర్థి పేరు తిరస్కరణకు గురైనందున ప్రచారానికి దూరంగా ఉంటున్నట్లు ముంబై కాంగ్రెస్ నేత సంజయ్ నిరుపమ్ చెప్పారు.

## నవలఖ కేసు నుంచి తప్పకున్న మరో జడ్జి

**న్యూఢిల్లీ:** కోరేగావ్ భీమా హింస కేసులో తనపై దాఖలైన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేసేందుకు నిరాకరించిన బొంబాయి హైకోర్టు నిర్ణయాన్ని సవాలు చేస్తూ పౌరహక్కుల కార్యకర్త గౌతం నవలఖ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ నుంచి మరో సుప్రీంకోర్టు జడ్జి తప్పుకున్నారు. దీంతో ఈ కేసు విచారణ నుంచి తప్పుకున్న జడ్జిల సంఖ్య ఐదుకు చేరింది. న్యాయమూర్తులు అరుణ్ మిశ్రా, వినీత్‌శరణ్, రవీంద్ర భట్‌ల బెంచ్ ముందు గురువారం ఈ కేసు విచారణకు వచ్చింది. ఈ క్రమంలో జస్టిస్ భట్ తాను కూడా ఈ కేసు విచారణ నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించారు.అయితే శుక్రవారం లోగానే ఈ కేసుపై విచారణ జరుగుతుందని ధర్మాసనం స్పష్టం చేసింది.

## నదిలో పడిన బస్సు.. ఏడుగురు మృతి

**భోపాల్, అక్టోబర్ 3:** ప్రైవేటు ట్రావెల్స్‌కు చెందిన ఓ బస్సు వంతెనపై నుంచి నదిలోకి పడిపోయిన ఘటన మధ్యప్రదేశ్‌లో గురువారం వేకువజామున జరిగింది. ఈ దుర్ఘటనలో ఏడుగురు ప్రయాణికులు మృతి చెందగా 30 మందికిపైగా గాయపడ్డారు. ఇండోర్ నుంచి ఛత్రపూర్‌కు వెళ్తుండగా అతి వేగం వల్ల రైసెన్ జిల్లాలోని వంతెన వద్ద బస్సుపై డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడు. దీంతో బస్సు వంతెన గోడను ఢీకొని కిందనున్న రిచ్చాన్ నదిలో పడిందని ఎస్పీ మౌనికా శుక్లా తెలిపారు. మృతుల కుటుంబాలకు సీఎం కమల్‌నాథ్ రూ. 4 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.

## పీటర్, ఇంద్రాణిలకు విడాకులు మంజూరు!

**ముంబై:** ఐఎన్ఎక్స్ మీడియా మాజీ ఎగ్జిక్యూటివ్ పీటర్ ముఖర్జీయా, ఇంద్రాణి ముఖర్జీయా దంపతులకు ముంబైలోని కుటుంబ న్యాయస్థానం గురువారం విడాకులు మంజూరుచేసింది. వారిద్దరూ ఇంద్రాణి కూతురు షీనా బోరా హత్య కేసులో విచారణను ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. గతేడాది సెప్టెంబర్‌లో బాంద్రాలోని కుటుంబ న్యాయస్థానంలో పీటర్, ఇంద్రాణి పరస్పర సమ్మతితో విడాకులు కావాలని పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌పై సంతృప్తి వ్యక్తం చేసిన మేజిస్ట్రేట్ విడాకులు మంజూరు చేశారని ఇంద్రాణి తరపు న్యాయవాది ఎడిత్ దేవ్ తెలిపారు. 2002లో పీటర్, ఇంద్రాణి వివాహం చేసుకున్నారు. అప్పటికే వారికి ఇతరులతో పెండ్లిండ్లు అయ్యి, పిల్లలున్నారు.

# ఊరూరా ఉత్సాహం



30 రోజుల పల్లె ప్రణాళిక కార్యాచరణలో భాగంగా సంగారెడ్డి జిల్లా పోచారం గ్రామాభివృద్ధి కోసం రూ. 25 వేల చెక్కును సర్పంచ్ స్వాతికి అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పట్లోళ్ల మంజుశ్రీరెడ్డి

## ప్రగతి ప్రదాతలు

- సీఎం కేసీఆర్ పిలుపుతో కదలిక
- పల్లె ప్రణాళికలో భారీగా విరాళాలు
- అక్టోబర్ ఒకటి దాకా రూ.25 కోట్లకుపైగా నగదు
- 12.6 ఎకరాల భూమి అందజేత
- 14 ట్రాక్టర్లు, 10 ట్రాలీలు వితరణ

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** సీఎం కేసీఆర్ ఇచ్చిన పిలుపుతో పల్లెల్లో ప్రగతి వెలుగులు విరజిమ్ముతున్నాయి. దాతల చేయూతతో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయి. గ్రామస్థుల మౌలిక అవసరాలు తీరుతున్నాయి. 'గ్రామాల అభివృద్ధికి కదిలిరండి. మన పల్లెలను మనమే అభివృద్ధి చేసుకుందాం. పుట్టిన ఊరికి ఎంతో కొంత సాయపడేందుకు మంచి అవకాశంగా భావించండి' అంటూ సీఎం కేసీఆర్ గతనెల 6న 30 రోజుల పల్లెప్రణాళిక కార్యాచరణ కార్యక్రమాన్ని ప్రారంభించి పిలుపునిచ్చారు. దీనికి దాతలు పెద్దఎత్తున స్పందిస్తున్నారు. సొంతూరు అభివృద్ధికి తమవంతు సాయమందిస్తున్నారు. ఒక్కో గ్రామంలో రూ.5 వేలు మొదలుకొని.. రూ.2 కోట్ల వరకు విరాళాలు ప్రకటించారు. రాష్ట్రంలో గతనెల 6వ తేదీ నుంచి ఈ నెల 1వ తేదీ వరకు గ్రామాల అభివృద్ధి కోసం 11,032 మంది దాతలు స్పందించారని పంచాయతీరాజ్‌శాఖ ప్రాథమికంగా గుర్తించింది. రూ.25 కోట్లకుపైగా నగదు విరాళాలు వచ్చాయని భావిస్తున్నది. ఇప్పటివరకు కేవలం మూడు జిల్లాలపరిధిలో 12.6 ఎకరాల భూమిని దానం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంత భూమి విరాళంగా వచ్చిందనేది తెలియాల్సి ఉన్నది. డంపింగ్ యార్డులు, వైకుంఠధామాల కోసం దాతలు భూములను విరాళంగా అందజేస్తున్నారు. 14 పంచాయతీల పరిధిలో పరిశుభ్రత కోసం 14 ట్రాక్టర్లను విరాళంగా ప్రకటించారు. మరో 10 ట్రాలీలు పంచాయతీలకు విరాళంగా వచ్చాయి. దాతలు 6,300 డస్ట్‌బిన్‌లను కూడా అందజేశారు. హరితహారం మొక్కల సంరక్షణకూ దాతలు ముందుకొచ్చారు. 45 వేల ట్రీ గార్డులను అందించారు.

### గ్రామాభివృద్ధిని కాంక్షించి కలిశారు

అభివృద్ధే ధ్యేయంగా గ్రామాల్లో కమిటీలు ఏర్పాటయ్యాయి. ఫలితంగా 30 రోజుల ప్రణాళికలో పల్లెలు పరిశుభ్రంగా తయారయ్యాయి. ప్రగతి ప్రణాళిక అమలు సందర్భంగా సీఎం కేసీఆర్ గ్రామాలకు సందేశం పంపించారు. అంతకుముందు ఉన్నతాధికారులు, కొంతమంది సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులతో సమావేశమై.. పల్లెల అభివృద్ధి కోసం గ్రామాల నుంచి ఉన్నతస్థాయికి ఎదిగిన వారి నుంచి విరాళాలు సేకరించాలని సూచించారు. ఫలితంగా గ్రామాల్లో పంచాయతీ పాలకవర్గాలతోపాటు గ్రామాభివృద్ధిని కాంక్షించే వారంతా కలిసి విరాళాలు సేకరించుకున్నారు. గతనెల 6న వరంగల్ అర్బన్ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామంలో మంత్రి దయాకర్‌రావు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా.. అదే గ్రామానికి చెందిన కావేరి సీడ్స్ అధినేత భాస్కర్‌రావు రూ.2 కోట్ల విరాళాన్ని ప్రకటించారు. గ్రామాభివృద్ధి కోసం చాలా గ్రామాల్లో విరాళాలు పెద్ద ఎత్తున వచ్చాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు, వ్యాపారులతోపాటు ప్రజాప్రతినిధులు విరాళాలు అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా పల్లె ప్రగతి ప్రణాళికలో భాగంగా పరిసరాల పరిశుభ్రతను పాటించని 90 వేలమందికి అధికారులు నోటీసులు జారీచేశారు. దీంతో అన్నివర్గాలవారు పరిశుభ్రతపై దృష్టిసారించారు.

- రాష్ట్రంలో జోరుగా శ్రమదానాలు
- అభివృద్ధి కోసం దాతల స్వచ్ఛంద సాయం
- తుది అంకానికి 30 రోజుల ప్రణాళిక పనులు
- పాల్గొన్న మంత్రులు, అధికారులు

**రాష్ట్రంలో '30 రోజుల పల్లె ప్రణాళిక కార్యాచరణ' కార్యక్రమం పనులు చివరి అంకానికి చేరుకుంటున్నాయి. గ్రామాల్లో శ్రమదానం, పారిశుద్ధ్య పనులు ఊపందుకున్నాయి. ఆయా జిల్లాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు గ్రామాల్లో ఉంటూ ప్రణాళిక పనుల్లో భాగస్వాములవుతున్నారు. ప్రజల్లో మరింత అవగాహన కల్పిస్తూ చైతన్యపరుస్తున్నారు. ఈ కార్యక్రమాలు నిత్యం కొనసాగించేలా స్ఫూర్తి నింపుతున్నారు. గురువారం 28వ రోజు 'ప్రణాళిక' పనులు జోరుగా సాగాయి.**



గురువారం మహబూబ్‌నగర్ జిల్లా పోల్కంపల్లిలో ప్రణాళిక పనులను పరిశీలించేందుకు వస్తున్న మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులకు బతుకమ్మలతో స్వాగతం పలుకుతున్న గ్రామస్థులు

**నమస్తే తెలంగాణ నెట్‌వర్క్**

30 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తుదిదశకు చేరుకున్నది. ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజల భాగస్వామ్యంతో ముమ్మరంగా పారిశుద్ధ్యపనుల్లో పాల్గొంటున్నారు. గురువారం జిల్లావ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేటు శిథిల భవనాల కూల్చివేత, పాడుబడ్డ బావుల పూడ్చివేత, వ్యర్థాల తొలగింపు, ఇంకుడు గుంతల నిర్మాణం తదితర కార్యక్రమాలను చేపట్టారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో పలుగ్రామాల్లో కలెక్టర్ అనితారామచంద్రన్ 30 రోజుల ప్రణాళిక పనులను పరిశీలించారు. రెడ్డినాయక్ తండా, మీటి తండా, కొత్త తండా, పాత తండాలలో ఆమె పర్యటించి, పనుల పురోగతిని పరిశీలించారు. జిల్లావ్యాప్తంగా 30 రోజుల కార్యాచరణ ప్రణాళిక జోరుగా సాగుతున్నది. గ్రామస్థులు శ్రమదానం చేస్తూ ఊర్లను చక్కదిద్దుకుంటున్నారు.

### చెత్తబుట్టల పంపిణీ

జోగుళాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండలం పుల్లూరు, కలుగొట్ల గ్రామాల్లో కలెక్టర్ శశాంక 30 రోజుల ప్రత్యేకకార్యచరణలో పాల్గొన్నారు. అధికారులు, గ్రామస్థులతో కలిసి శ్రమదానం చేశారు. రోడ్లను శుభ్ర పరిచారు. రోడ్లకు ఇరువైపులా పేరుకు పోయిన చెత్తచెదారాన్ని తొలగించారు. పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కొల్గూరులో మంత్రి హరీశ్‌రావు



సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం కొల్గూరులో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి రోడ్లను ఊడుస్తున్న ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు. టీఆర్‌ఎస్ నేత వంటేరు ప్రతాప్‌రెడ్డి తదితరులు

**గజ్వేల్‌రూరల్:** రాష్ట్రవ్యాప్తంగా సంపూర్ణ గ్రామస్వరాజ్యాన్ని సాధించడానికే సీఎం కేసీఆర్ 30 రోజుల కార్యాచరణ ప్రణాళికను ప్రారంభించారని ఆర్థికమంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. గురువారం తన దత్తత గ్రామం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం కొల్గూరులో ప్రణాళిక పనులను పరిశీలించారు. రచ్చబండ వద్ద గ్రామస్థులనుద్దేశించి మాట్లాడుతూ.. ఇతర గ్రామాలకు కొల్గూరు ఆదర్శంగా ఉండాలని చెప్పారు. గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన పల్లెల నిర్మాణానికి సీఎం కేసీఆర్ నూతన పంచాయతీరాజ్ చట్టాన్ని తీసుకొచ్చారన్నారు. గ్రామాలు, ఇండ్లు పరిశుభ్రంగా ఉంటే ఎలాంటి వ్యాధులు రావని, ప్లాస్టిక్ వాడకాన్ని, మద్యపానాన్ని నిషేధిస్తూ గ్రామాన్ని పూర్తి పరిశుభ్రంగా మార్చుకుంటామని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు రూ.54 లక్షలతో నిర్మించనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అభివృద్ధి పనుల పూర్తికి మరో రూ.1.20 కోట్లు మంజూరుచేశారు. గ్రామాన్ని పరిశుభ్రంగా మార్చిన ప్రత్యేకాధికారి బాలప్రసాద్, సర్పంచ్ మల్లంరాజు, ఎంపీటీసీ జ్యోతి స్వామి, పంచాయతీ కార్యదర్శి సంధ్య, వార్డు సభ్యులను మంత్రి సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో టూరిజం కార్పొరేషన్ చైర్మన్ భూపతిరెడ్డి, రాష్ట్ర నాయకులు వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎలక్షన్‌రెడ్డి, భూంరెడ్డి, గడా ప్రత్యేకాధికారి ముత్యంరెడ్డి, ఎంపీపీ అమరావతి, జెడ్పీటీసీ మల్లేశం, టీఆర్‌ఎస్వీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ అర్బన్ జిల్లా హసన్‌పర్తి మండలంలోని సిద్దాపూర్, బైరాన్‌పల్లి గ్రామాల్లో గురువారం కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ పర్యటించి ప్రణాళిక పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో స్వచ్ఛభారత్, హరితహారం కార్యక్రమాల విజయవంతానికి కృషి చేయాలని కోరారు. జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం నాగారం, మాణిక్యపురం గ్రామాల్లో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పర్యటించి ప్రగతిపనులను పరిశీలించారు. జనగామ మండలం శామీర్‌పేట గ్రామాన్ని జిల్లా కలెక్టర్ టీ వినయ్‌కృష్ణారెడ్డి ఆకస్మికంగా సందర్శించి ప్రగతిపనులను తనిఖీ చేశారు. మండలంలోని వడ్లకొండలో అధికారులు గ్రామస్థులకు తడిపొడి చెత్త బుట్టల పంపిణీ చేపట్టారు.

### మొక్కలు నాటి..

మెదక్ జిల్లా పల్లె ప్రణాళిక పనులు ఊపందుకున్నాయి. వెల్దుర్తి మండలం బండమీదిపల్లిలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మొక్కలు నాటి ,శ్రమదానం చేశారు. పెద్ద శంకరంపేట మండలం శివ్వాయిపల్లిలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మహిళలకు చెత్తబుట్టలను పంపిణీచేశారు. మనోహరాబాద్ మండలం కుచారం గ్రామంలో డీపీవో హనూక్ పనులను పరిశీలించారు. గురువారం జిల్లాలోని 469 గ్రామ పంచాయతీలలో పల్లె ప్రగతి పనులు సాగాయి.

### ఉత్సాహంగా శ్రమదానం

ఖమ్మం జిల్లాలో 30 రోజుల ప్రణాళిక పనుల్లో శ్రమదానం కార్యక్రమం ఉత్సాహంగా సాగుతున్నది. కార్యక్రమం చివరి అంకానికి చేరడంతో గ్రామాలు పరిశుభ్రంగా కనిపిస్తున్నాయి. గురువారం ఎమ్మెల్యేలు జిల్లా అధికారులు ఆయా గ్రామాల్లో పర్యటించి పనులను పరిశీలించారు. వైరా నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాములునాయక్, సత్తుపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య స్థానికులతో కలిసి శ్రమదానంలో పాల్గొన్నారు. తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామంలో అసిస్టెంట్ కలెక్టర్ హనుమంతు కొడింబా, ముదిగొండ మండలంలో ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి శ్రీరామ్ ప్రణాళిక పనులు పరిశీలించారు. అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ.. ప్రజల భాగస్వామ్యంతో సత్ఫలితాలను సాధిస్తున్నారు. కలెక్టర్ ఆర్వీకర్ణన్ నిత్యం జిల్లాలోని అన్నిశాఖల అధికారులను సమన్వయం చేస్తున్నారు.

### కాల్వలు తీసిన విప్ గువ్వల

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం పల్కపల్లి, బల్మూరు మండలం పోలిశెట్టిపల్లి గ్రామాల్లో ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు అధికారులతో కలిసి మురుగు కాల్వలను, రోడ్లను శుభ్రంచేశారు. బిజినేపల్లి మండలంలోని పాలెంలో ప్రణాళిక పనులను డీపీవో సురేశ్‌మోహన్ తనిఖీచేశారు. చారకొండ ఐకేపీ కార్యాలయ ఆవరణలో జెడ్పీ వైస్‌చైర్మన్ బాలాజీసింగ్ శ్రమదానం చేశారు.



రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లిలో దాతల సహకారంతో ఏర్పాటుచేసిన ట్రీగార్డు



నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం పల్కపల్లిలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పిచ్చిమొక్కలు తొలగిస్తున్న విప్ గువ్వల బాలరాజు



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం వీఎస్‌ఆర్‌నగర్‌లో శ్రమదానం చేస్తున్న మహిళలు




జోగుళాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండలం పుల్లూరులో మహిళలకు చెత్తబుట్టలు పంపిణీ చేస్తున్న కలెక్టర్ శశాంక

### వైకుంఠధామం కోసం విరాళం

- మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం షట్‌పల్లిలో వైకుంఠధామం కోసం టీఆర్‌ఎస్ నేత శశిధర్‌రెడ్డి గురువారం 20 గుంటల భూమిని విరాళంగా అందజేశారు.
- ఖమ్మం జిల్లా తల్లాడ మండలం కుర్నవల్లిలో శ్మశానవాటికకు గ్రామానికి చెందిన సోదరులు అయిలూరి సత్యనారాయణరెడ్డి, అయిలూరి వెంకటేశ్వర్‌రెడ్డి 20 గుంటల భూమిని గ్రామపంచాయతీకి విరాళంగా అందజేశారు.
- సంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పట్లోళ్ల మంజుశ్రీరెడ్డి పుల్కల్ మండలం పోచారం గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి కోసం రూ.25 వేలు చెక్కును సర్పంచ్ స్వాతికి అందజేశారు.

### నిర్లక్ష్యానికి జరిమానా

మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం నర్సింగాపూర్‌లోని రాజేశ్వర్‌రావు పల్లెలో అపరిశుభ్రంగా ఉన్న రైస్ మిల్లు పరిసరాలను రెండ్రోజుల్లో శుభ్రం చేయాలని మిల్లు నిర్వాహకులకు అధికారులు నోటీసులిచ్చారు. కాసిపేట పీహెచ్‌సీ పరిసరాల అపరిశుభ్రంగా ఉన్నందున వైద్యాధికారి బాలాజీకి ముత్యంపల్లి పంచాయతీ పాలకవర్గం నోటీసులు ఇచ్చింది. కాసిపేట మండలం లంబాడితండా(డీ)లో రోడ్డును ఆక్రమించి కట్టిన గోడను కూల్చేయాలని అధికారులు నోటీసులు అతికించారు.

- కన్నెపల్లి మండలం సాలిగాంలో ప్రణాళిక పనులు సరిగా చేయక పోవడంపై ప్రత్యేకాధికారి రాంచందర్, పంచాయతీ కార్యదర్శి రమేశ్‌బాబుకు డీపీవో వీరబుచ్చయ్య మెమోలు జారీచేశారు.



సంగారెడ్డి కలెక్టర్ హనుమంతరావుకు రూ. 25 వేల విరాళం అందజేస్తున్న చిన్నారులు సుదీక్ష, సాత్విక

## 'మన ఊరు'కు చిన్నారుల చేయూత

- కిడ్డీబ్యాంకులో దాచిన రూ.25 వేల విరాళం

**సంగారెడ్డి టౌన్:** సొంత గ్రామానికి ఏదైనా సాయం చేయాలని కోరుతూ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ హనుమంతరావు చేపట్టిన 'మన ఊరు' మంచి స్పందన లభిస్తున్నది. సంగారెడ్డి జిల్లా పరిషత్ ఉద్యోగి వేణుగోపాల్ దంపతులకు ఇద్దరు కుమార్తెలు సుదీక్ష, సాత్విక ఉన్నారు. వీరు తల్లిదండ్రులు ఇచ్చిన డబ్బును కిడ్డీ బ్యాంకులో పొదుపుచేశారు. దాచుకున్న రూ. 25 వేలను సంగారెడ్డి మండలంలోని సొంతూరు కల్పగూర్ అభివృద్ధి కోసం తమవంతుగా గురువారం కలెక్టర్ హనుమంతరావుకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ చిన్నారులను అభినందించారు.

## గ్రామాభివృద్ధికి కలిసిరండి

- శ్రమదానం చేసే మహిళలకు రుణాల అందజేతలో ప్రాధాన్యం
- పాలమూరులో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**మహబూబ్‌నగర్ ప్రధాన ప్రతినిధి/నమస్తే తెలంగాణ:** దేశ విదేశాల్లో స్థిరపడ్డవారు సొంతూరిని అభివృద్ధి చేసుకొనేందుకు కలిసిరావాలని పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపునిచ్చారు. గ్రామాల్లో 30 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా కొనసాగుతున్న శ్రమదానంలో పాల్గొనే మహిళలకు స్త్రీనిధి, ఐకేపీ ద్వారా రూ.50 వేల నుంచి రూ.3 లక్షల వరకు రుణాలు అందించడంలో అత్యధిక ప్రాధాన్యం ఇస్తామని ప్రకటించారు. 30 రోజుల ప్రణాళికలో భాగంగా మహబూబ్‌నగర్, వనపర్తి జిల్లాల్లో సాగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ముందుగా మూసాపేట మండలం పోల్కంపల్లి, హన్వాడ మండలకేంద్రంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డితో కలిసి ఆయన పర్యటించారు. మెదక్ జిల్లా మల్కాపూర్‌లా ఉండాలని సీఎం కేసీఆర్ సంకల్పించారన్నారు. దేశంలో ఎక్కడా గ్రామాల అభివృద్ధి కోసం 30 రోజులపాటు ఓ కార్యాచరణ ప్రణాళిక చేపట్టిన దాఖలాలు లేవని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు.



గురువారం వనపర్తి జిల్లా చిట్యాలలో దాతలు అందజేసిన ట్రాక్టర్‌ను నడుపుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి. చిత్రంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

### ఎకరా 19 గుంటల భూమి విరాళం

పోల్కంపల్లిలో ప్రభుత్వ అవసరాల కోసం ఎకరా 19 గుంటల భూమిని గ్రామ పంచాయతీకి విరాళంగా ఇచ్చిన సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి, అనిత దంపతులను మంత్రి సన్మానించారు. పోల్కంపల్లికి అల్లుడైన మంత్రి శ్రీనివాస్‌గౌడ్ రూ.5 లక్షలు ఇవ్వగా, మందడి రవీందర్‌రెడ్డి రూ.50 వేలు విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంగీత, నాటకరంగ అకాడమీ చైర్మన్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఊరి కోసం ఒక రోజు కేటాయించండి

- హైదరాబాద్‌లో ఉంటున్న వారికి ఎర్రబెల్లి పిలుపు

**వనపర్తి ప్రతినిధి/నమస్తే తెలంగాణ:** వనపర్తి జిల్లాపరిధిలోని చిట్యాల, పెద్దగూడెం గ్రామాల్లో జరుగుతున్న ప్రణాళిక పనులను మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, నిరంజన్‌రెడ్డి పరిశీలించారు. హైదరాబాద్‌లో ఉన్నవారంతా ఊరు కోసం ఒకరోజు కేటాయించాలని మంత్రి ఎర్రబెల్లి పిలుపునిచ్చారు. చిట్యాల గ్రామ వీధుల్లో పర్యటించిన మంత్రి కిరాణకొట్టు ముందు చెత్త వేయడాన్ని గమనించి రూ.1000, డబ్బా వ్యాపారి ముందు చెత్త కనబడటంతో రూ.500 జరిమానా వేయాలని డీపీవో రాజేశ్వరిని ఆదేశించారు. కార్యక్రమంలో వనపర్తి జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, గద్వాల జెడ్పీచైర్‌పర్సన్ సరిత, ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

### చొప్పదండిలో 'నేను.. నా నగరం'



కరీంనగర్ జిల్లా చొప్పదండిలో గురువారం 'నేను.. నా నగరం' కార్యక్రమం నిర్వహించారు. బీఎస్‌ఎన్‌ఎల్ టవర్ వీధి, సంతోష్‌నగర్ వివేకానంద సర్కిల్‌ను ఆనుకొని ఉన్న కాలనీల్లో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పర్యటించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజేంద్రప్రసాద్, మాజీ ఎంపీపీ గుర్రం భూంరెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య పాల్గొన్నారు. - చొప్పదండి, నమస్తే తెలంగాణ



ప్రభుత్వ యంత్రాంగం కశ్మీర్‌లో సాధారణ పరిస్థితిని నెలకొల్పేందుకు అన్నిరకాల ముందుజాగ్రత్త చర్యలు చేపడుతున్నది. భద్రతా బలగాలు ఉగ్రవాదులకు గుణపాఠం చెప్పటానికి సిద్ధమవుతున్నాయి. నిర్బంధంలో ఉన్న కశ్మీర్ నేతలను పరిస్థితులకు అనుగుణంగా ఒకరి తర్వాత ఒకరిని విడుదల చేస్తాం.

**ఫరూఖ్ ఖాన్, జమ్ముకశ్మీర్ గవర్నర్ సలహాదారు**

జమ్ముకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు వంటి కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు కశ్మీర్ అభివృద్ధి కోసం తీసుకున్నవే. కశ్మీర్ దేశంలోనే అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తయారవుతుంది. దీంతో కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని తుదముట్టించవచ్చు.

**అమిత్ షా, కేంద్ర హోం మంత్రి**



**చరిత్రలో నేడు**



**1675**

'పాకెట్ వాచ్'ను కనుగొన్న డచ్ గణిత శాస్త్రవేత్త క్రిస్టియాన్ హ్యూజెన్స్.

**1854**



మొదటిసారి రాజకీయ బహిరంగసభలో ప్రసంగించిన అబ్రహం లింకన్.



**1959**

చంద్రుని ఉపరితలం ఫొటోలను మొదటిసారి పంపిన రష్యా వ్యోమనౌక లూనా-3.

బీహార్‌లో వరద బీభత్సం అన్నిరంగాల్లో ప్రభుత్వ వైఫల్యాన్ని చాటుతున్నది. పాట్నాతో సహా పలు జిల్లాల్లోని పట్టణాలు, పల్లెలు మునిగిపోయాయి. డిప్యూటీ సీఎం ఇల్లు కూడా వరదలో చిక్కుకోవటంతో సహాయక బృందాలు కాపాడాయి. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది వరద బాధితులకు పడవలు, హెలీకాప్టర్ల సహాయంతో ఆహారాన్ని అందిస్తున్నారు. వరద కాలువలు, డ్రైనేజీ వ్యవస్థలను తగురీతిలో నిర్వహించకపోవటమే వరదలకు కారణమన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనకు, వరద నివారణ చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి.

**ది హిందూ**

ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం విషయంలో గతంలో ద్విసభ్య బెంచి ఇచ్చిన తీర్పును తాజాగా సుప్రీంకోర్టు రద్దుచేసింది. అట్రాసిటీ చట్టం కింద కేసు పెట్టడానికి ముందు ప్రాథమిక దర్యాప్తు చేపట్టాలన్న దాన్ని కూడా సుప్రీం కోర్టు తప్పుబట్టింది. ఉద్యోగిని అరెస్టు చేయాలంటే, సంబంధిత ఉన్నతాధికారి అనుమతి తీసుకోవాలన్న గత సుప్రీం నిర్ణయాన్ని కూడా కోర్టు తిరస్కరించింది. బాధితుడు ఫిర్యాదు చేసినప్పుడు ఎఫ్ఐఆర్ నమోదు చేయటం పౌరుని ప్రాథమిక హక్కు అని, దాన్ని తిరస్కరించటం రాజ్యాంగ వ్యతిరేకమని తాజా తీర్పులో సుప్రీం వ్యాఖ్యానించటం గమనార్హం.

**ది టైమ్స్ ఆఫ్ ఇండియా**



# ఏడు పదుల చైనా

మావో నాయకత్వంలో 1949లో అవతరించిన జన చైనా ఏడు పదులు నిండి ఈ నెల ఒకటవ తేదీన సంబురాలు జరుపుకున్నది. అనేక దేశాలలో మాదిరిగానే చైనాలో కూడా సమసమాజం కోసం కన్న కలలు భగ్నం కావడం విషాదకరం. అయితే అంతర్జాతీయ యవనికపై చైనా ఒక సామ్యవాద దేశంగా కాకున్నా, ఒక ఆసియా దేశంగా గర్వపడవలసిన స్థాయికి చేరుకున్నదనేది అంగీకరించవలసిందే. చైనా అంటే ప్రధానంగా చెప్పుకోవలసింది ఆర్థికాభివృద్ధి. ప్రపంచంలో అమెరికా తరువాత రెండవ స్థానంలో నిలిచింది. వాణిజ్యరంగంలో అమెరికాతో ఢీ అంటే ఢీ అంటూ సవాలు చేస్తున్నది. అమెరికా మూడవ ప్రపంచదేశాలపై ఒత్తిడి తెచ్చి ప్రపంచీకరణ సూత్రాలను నెలకొల్పింది. ఇప్పుడు ప్రపంచీకరణ పోకడలకు చైనా మార్గం చూపుతుంటే అమెరికా రక్షిత విధానాలను ఆశ్రయిస్తున్నది. లాటిన్ అమెరికా, ఆఫ్రికా మొదలుకొని ఇండో పసిఫిక్ వరకు వాణిజ్య సామ్రాజ్యాన్ని విస్తరించుకుంటున్నది. సైనికంగా కూడా చైనా బలమైన శక్తిగా ఎదిగి నాటో కూటమిని ఎదిరిస్తున్నది. చైనాను కట్టడి చేయడానికి అమెరికా కూటములు కట్టవలసి వస్తున్నది. బహుళ ధ్రువ ప్రపంచంలో చైనా ప్రాధాన్యం మరింత పెరుగుతుంది. శాస్త్ర సాంకేతికరంగాల్లో శిఖరాగ్రానికి చేరుకోవడానికి చైనా నాయకత్వం పట్టుదలతో వ్యవహరిస్తున్నది. అంతరిక్షం, వ్యవసాయం, జన్యుశాస్త్రం, కృత్రిమ మేధ, కమ్యూనికేషన్లు ఇట్లా ఏ భవిష్యత్తులో కీలకంగా మారే అన్ని రంగాల్లోనూ చైనా అత్యద్భుతమైన రీతిలో ప్రయోగాలు సాగిస్తున్నది.

> **చైనా అభివృద్ధి చెందుతున్నదీ అంటే మనలను మనం కించపరుచుకున్నట్టు భావించకూడదు. మనం చైనా కన్నా అనేకరంగాల్లో వెనుకబడి ఉండవచ్చు. కానీ అనేకవిధాలుగా ముందున్నామనేది గర్వించదగిన విషయం. ఈ రెండు దేశాలు పరస్పరం నేర్చుకోవలసినవి ఎన్నో ఉన్నాయి. భారత్ 1947లో స్వాతంత్ర్యం పొంది నెహ్రూ నాయకత్వంలో నవభారతంగా రూపుదిద్దుకోవ డం ప్రారంభించింది. 1949లో చైనాలో కమ్యూనిస్టు ప్రయోగం ఎంతోకాలం నిలువకుండా, స్వేచ్ఛా మార్కెట్ వైపు మలుపుతిరిగింది. మన దేశంలో సామ్యవాదాన్ని, ప్రజాస్వామ్యాన్ని మేళవించిన సరికొత్త ప్రయోగం విజయవంతమైంది.**

దేశమంటే ఆర్థిక, సాంకేతికాభివృద్ధి, సైనిక బలం మాత్రమే కాదు. సామాజిక వికాసం అంతకన్నా ప్రధానం. చైనా విజయాల వెనుక నీలినీడలను కూడా గమనించవలసి ఉన్నది. చైనా పెట్టుబడిదారీ వ్యవస్థవైపు మొగ్గిన తరువాత ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయి. అసమానతలు ఉన్న సమాజంలో ఏక పార్టీ వ్యవస్థ మరింత అణిచివేతకు దారితీస్తుంది. ప్రజలకు స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు లేవు. నిరంకుశ వ్యవస్థలో సమ్మెలకు తావులేకుండా, శ్రమశక్తిని చౌకగా లభిస్తుంది కనుక విదేశీ కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నాయి. పెట్టుబడులను ఆకర్షించడం, ఎగుమతులను పెంచుకోవడమనే విధానం ద్వారా చైనా ఆర్థికాభివృద్ధి సాధించింది. ఇది సామాజికాభివృద్ధికి దోహదపడదు. అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభాలకు కంపించిపోతుంది. మైనారిటీల అణిచివేత కూడా తీవ్ర స్థాయిలో ఉన్నది. నిరంతరం ప్రజల ఆలోచనలను తమకు అనుగుణంగా మలుచుకునే ప్రక్రియ సాగుతూ ఉంటుంది. జిన్‌జియాంగ్, టిబెట్ ప్రజలపై తీవ్రమైన అణిచివేత సాగుతున్నది. హాంకాంగ్‌లో అణిచివేత విధానాలకు అక్కడి ప్రజలు ఆందోళన బాటపట్టారు. ప్రజాస్వామ్యం లేకుండా ఎంత అభివృద్ధి సాధించి ఏమీ లాభం! భారత్, చైనా ఇరుగుపొరుగు దేశాలు. ఈ రెండు ఆసియా సమాజాల మధ్య అనేక సారూప్యాలున్నాయి. 21వ శతాబ్దం ఈ రెండు దేశాలదే అనే మాట వినబడుతున్నది. ఈ నేపథ్యంలో రెండింటినీ పోల్చి చూడటం పరిపాటి.

చైనా అభివృద్ధి చెందుతున్నదీ అంటే మనలను మనం కించపరుచుకున్నట్టు భావించకూడదు. మనం చైనా కన్నా అనేకరంగాల్లో వెనుకబడి ఉండవచ్చు. కానీ అనేకవిధాలుగా ముందున్నామనేది గర్వించదగిన విషయం. ఈ రెండు దేశాలు పరస్పరం నేర్చుకోవలసినవి ఎన్నో ఉన్నాయి. భారత్ 1947లో స్వాతంత్ర్యం పొంది నెహ్రూ నాయకత్వంలో నవభారతంగా రూపుదిద్దుకోవడం ప్రారంభించింది. 1949లో చైనాలో కమ్యూనిస్టు ప్రయోగం ఎంతోకాలం నిలువకుండా, స్వేచ్ఛా మార్కెట్ వైపు మలుపుతిరిగింది. మన దేశంలో సామ్యవాదాన్ని, ప్రజాస్వామ్యాన్ని మేళవించిన సరికొత్త ప్రయోగం విజయవంతమైంది. పాశ్చాత్య దేశాలు ఈర్ష్యపడే రీతిలో ప్రజాస్వామ్య వ్యవస్థలను పొందించుకున్నం. అనేక సామాజిక, ఆర్థిక జాడ్యాలపై పోరాటం సాగించాం. శాస్త్రసాంకేతిక రంగాలలో కూడా ఎంతో అభివృద్ధి సాధించాం. ప్రజాస్వామ్య సమాజాన్ని నెలకొల్పుకోవడం ఎట్లా అనేది చైనా మన నుంచి నేర్చుకోవలసిందే. ఇదేరీతిలో మనం కూడా చైనా అభివృద్ధి విధానాలను కొన్నింటిని నేర్చుకోవాలె. మన దేశంలోని రెండు రాష్ట్రాల పెట్టులేని పాకిస్థాన్ చుట్టూ మన ఆలోచనలు తిరుగుతుంటాయి. కానీ చైనా అమెరికాను దృష్టిలో పెట్టుకొని నిర్మాణాత్మక అభివృద్ధిని సాధిస్తున్నది. చైనా మనకన్నా మూడింతల పెద్ద దేశం. కానీ మంచి నీటి లభ్యత మన దేశంలో నాలుగింతలు ఎక్కువ. అయినా చైనా మంచినీటి సమస్యను అధిగమించింది. సౌరశక్తి, విద్యుత్ వాహనాలు, మౌలిక వసతులు మొదలైన అనేకరంగాలలో దూసుకుపోతున్నది. మన దేశానికి మాత్రం ముందుచూపుతో నడిపించే దార్శనికత కలిగిన రాజకీయ నాయకత్వం లేదు. అంతర్జాతీయరంగంలో చైనా ప్రబలశక్తిగా ఎదిగింది. మన దేశం కూడా అమెరికా ఉపగ్రహంగా మారకుండా స్వతంత్ర విదేశాంగ విధానాన్ని కాపాడుకోవాలె. ఫైవ్ ట్రిలియన్ ఎకానమీ సాధించడమే గొప్ప కాదు. ప్రజాస్వామ్యం, లౌకికత్వం వంటి విలువలను కాపాడుకుంటూనే, స్వావలంబన కోల్పోకుండా అభివృద్ధి చెందాలె. భారత్, చైనా ఆసియా సౌహార్దతతో పరస్పరం సహకరించుకుంటూ ఇతర వర్ధమాన దేశాలకు చేయూతనివ్వాలె.

విశ్లేషణ



**బి.ఎస్.రాములు**

# రాష్ట్రాలను అడ్డుకుంటున్న కేంద్రం

కొత్త పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగంలో కొన్ని సవరణలు చేసుకోవాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల హక్కులు, అధికారాలు, సంబంధాలకు సంబంధించిన ఆర్టికల్స్‌లలో ఎన్నిచేర్చినా, కేంద్రం ఒక్క వేటుతో అన్నింటిని తన హస్తగతం చేసుకోగలుగుతున్నది. అందువల్ల రాజ్యాంగంలోని ఇతర ఆర్టికల్స్ ద్వారా ఆయా రాష్ట్రాలకు స్వయం సంపూర్ణ అధికారం సాధించడానికి ఇతర మార్గాలు అన్వేషించడం అవసరం.

కేంద్రానికి, రాష్ట్రాలకు గల మధ్య సంబంధాల్లో, దక్షిణాది రాష్ట్రాలు కొన్ని దశాబ్దాలుగా కేంద్రం చేతిలో నలిగిపోతున్నాయి. దక్షిణాది రాష్ట్రాల ప్రజల రక్తమాంసాల నుంచి వసూలుచేసిన ఆదాయం ఇక్కడి ప్రజలకు ఉపయోగించకుండా, అభివృద్ధిలో వెనక్కినెడుతున్నారు. కేంద్రానికి, రాష్ట్రాలకు మధ్య రాజకీయపార్టీల మధ్యగల స్పర్ధ, గెలుపోటముల సమస్య ఇమిడి ఉంటుంది. రాజ్యాంగ నిర్మాతలు జాతీయోద్యమ స్ఫూర్తితో వారు చీలిపోయిన దేశాన్ని ఒక్కటిచేయడం గురించి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. 70 ఏండ్లు గడిచిన తర్వాత ఆయా రాష్ట్రాలకు, కేంద్రానికి అనేక కొత్త అనుభవాలు, గుణపాఠాలు కలిగాయి. ఒక రాష్ట్రంలోని ప్రభుత్వం తాము తిరిగి ఎన్నిక కావాలని కొన్ని మంచి పనులు చేస్తే తాము గెలుస్తామనుకోవచ్చు. కేంద్రంలో ఉండే పార్టీలు అలా జరిగితే తాము విస్తరించడం, ఎదుగడం సాధ్యం కాదని భావించి రాష్ట్రాల శాసనాలను, పథకాలను అడ్డుకోవచ్చు. నిర్వీర్యం చేయవచ్చు. ఉదాహరణకు తెలంగాణ బీసీ కమిషన్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించి పంపిన బీసీ–ఈ గ్రూపు రిజర్వేషన్లను కేంద్రం వ్యతిరేకించడం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జనాభా నిష్పత్తులు మారాయి. అందువల్ల విద్య, ఉద్యోగ, అభివృద్ధి, సంక్షేమరంగాల్లో, సామాజికవర్గాల దామాషా ప్రకారం అన్నింటిని సరిచూసుకోవాల్సిన అవసరం ఉన్నది. సంస్కరించుకోవాల్సిన అవసరం ఉన్నది. ఈ రీత్యా ఆలోచించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎస్సీలకు 16 ఎస్టీలకు 10, ముస్లిం మైనారిటీలకు 12 శాతం రిజర్వేషన్లు ఉండాలని, బీసీలకు జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లు పెంచాలని, తమిళనాడులో అమలవుతున్న 69 శాతం రిజర్వేషన్లను ఆదర్శంగా తీసుకున్నారు. మొత్తం రిజర్వేషన్లు 75–80 శాతం చేయాల్సి రావచ్చునని పలుసార్లు ప్రకటించారు. పెంచుకున్న రిజర్వేషన్లను కేంద్రం ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వం పంపించింది కూడా. కానీ కేంద్రం వాటిని పెండింగ్‌లో పెట్టింది. ఒక దశలో వీలుకాదని నిరాకరించింది. ఈ దశలో ఆయా రాష్ట్రాలు ఏం చేయాలి. ఫెడరలిజంలో భాగంగా తమ హక్కులను, అధికారాలను సాధించుకోవాలని కోరుకోవడం సహజం. 50 శాతం మించిన రిజర్వేషన్ల గురించి న్యాయస్థానాలు, అలవికాని, ఆచరణలో సాధ్యం కాని మార్గదర్శకాలు పేర్కొన్నాయి. జనాభా ప్రాతిపదికన తీసుకుందామంటే జనాభా లెక్కలను కేంద్రం తప్ప, రాష్ట్రాలు తీయడానికి వీల్లేదని, తీస్తే వాటికి ప్రామాణికత, గుర్తింపు లేదని పేర్కొన్నది. ఈ దశలో ఇతర మార్గాలను అన్వేషించాలి.

కొత్త పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగంలో కొన్ని సవరణలు చేసుకోవాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల హక్కులు, అధికారాలు, సంబంధాలకు సంబంధించిన ఆర్టికల్స్‌లలో ఎన్నిచేర్చినా, కేంద్రం ఒక్క వేటుతో అన్నింటిని తన హస్తగతం చేసుకోగలుగుతున్నది. అందువల్ల రాజ్యాంగంలోని ఇతర ఆర్టికల్స్ ద్వారా ఆయా రాష్ట్రాలకు స్వయం సంపూర్ణ అధికారం సాధించడానికి ఇతర మార్గాలు అన్వేషించడం అవసరం. రాజ్యాంగంలోని ఆర్టికల్ 2 అనేది కొత్త రాష్ట్రాలను కలుపడం. పార్లమెంట్ శాసనాల ద్వారా కొత్త రాష్ట్రాలను, దేశంలో చేర్చుకోవచ్చు. కొత్త రాష్ట్రాలను ఏర్పాటుచేయవచ్చు. ఆర్టికల్ 2 ఏ ద్వారా భారతదేశంలో సిక్కింను ఒక రాష్ట్రంగా చేర్చుకోవడం జరిగింది. ఆర్టికల్ 3లో కొత్త రాష్ట్రాల ఏర్పాటు. రాష్ట్రాల సరిహద్దుల సవరణ చేసే అధికారం పార్లమెంటుది. ఆ అధికారాలు ఇలా ఉంటాయి. ఎ) ఒక రాష్ట్రం నుంచి కొంత ప్రాంతాన్ని విడగొట్టి కొత్త రాష్ట్రంగా ఏర్పాటు చేయడం. రెండు, లేక అంతకన్నా ఎక్కువ రాష్ట్రాలను కలిపి ఒక రాష్ట్రంగా ఏర్పాటు చేయడం. కొన్ని రాష్ట్రాల, ప్రాంతాలను కలిపి రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం. ఒక ప్రాంతాన్ని ఒక రాష్ట్రంతో కలిపి కొత్త రాష్ట్రం ఏర్పాటు చేయడం. బి) ఆర్టికల్ 3లో ఒక రాష్ట్ర భూభాగాన్ని, సరిహద్దులను విస్తరించవచ్చు. సి) ఒక రాష్ట్ర సరిహద్దులను, భూభాగాన్ని తగ్గించవచ్చు. డి) రాష్ట్ర సరిహద్దులను మార్చవచ్చు. ఇ) రాష్ట్రం పేరును మార్చవచ్చు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 4లో రాజ్యాంగంలోని ఆర్టికల్ 2, 3 ప్రకారం చేసిన శాసనాలు మార్పుచేర్పులు రాజ్యాంగ సవరణలుగా లెక్కించబడవు.

దేశం అన్నా, రాష్ట్రం అన్నా, ప్రాంతం అన్నా ఏర్పాటు ఆయా భూభాగాల్లో నివసిస్తున్న ప్రజలను ఒక రాష్ట్రంగా, ఒక పరిపాలన కిందికి తీసుకురావడం, ఒక రాష్ట్రాన్ని విడగొట్టి కొత్త రాష్ట్రం ఏర్పాటుచేయడం. జనాభా నిష్పత్తి మారుతుంది. ప్రజలకు రాష్ట్రస్థాయిలో పరిపాలనా వ్యవస్థను ఏర్పాటుచేయడం, కొత్త రాష్ట్రం ఏర్పాటు చేయడమంటేనే, ఆ రాష్ట్ర ప్రజలను, ఇంతకుముందున్న రాష్ట్రాల పరిపాలన నుంచి వేరుచేసి కొత్త రాష్ట్ర పరిధిలోని ప్రజలకు తమకుతాము పరిపాలించుకునే సౌకర్యం కలుగడం.

> రాష్ట్రాల ఏర్పాటు అనేది ఆయా రాష్ట్ర ప్రజల గురించిన ఏర్పాటు. రాష్ట్ర ప్రజలు ఆయా సామాజికవర్గాలుగా, కులాలు, మతాలు, తెగలు, గ్రామీణ, పట్టణ ప్రాంతాల వారీగా, అభివృద్ధి అందుకున్న వారీగా, అభివృద్ధి అందుకోలేకపోతున్నవారీగా కొనసాగుతున్నారు. కాబట్టి వీరందరు కలిసిన సమూహమే రాష్ట్ర ప్రజలు. పలు సామాజికవర్గాల అభివృద్ధి, స్వేచ్ఛ, సమానత్వం, సమానావకాశాలు అందుకునే ప్రత్యేక అభివృద్ధి, సంక్షేమం, ఆత్మగౌరవంతో, తమ జనాభా దామాషా మేరకు, సమస్థ రంగాల్లో ప్రాతినిధ్యం పొందడం ద్వారానే అది మొత్తం ప్రజల అభివృద్ధి, సంక్షేమం అవుతుంది. అందువల్ల ఒక రాష్ట్రం ఏర్పాటు అనేది తొలిమెట్టు మాత్రమే.

కొత్త రాష్ట్రాలను ఏర్పర్చినప్పుడు ఆ రాష్ట్ర సరిహద్దుల్లో జనాభా నిష్పత్తి, సామాజికవర్గాల నిష్పత్తి, భాషలు, సంస్కృతులు, అభివృద్ధి విధానాలు, వనరుల వినియోగం, కొత్త శాసనసభ, శాసనమండలి, ముఖ్యమంత్రి, మంత్రివర్గం, సెక్రటేరియేట్ మొదలైనవాటితో పాటు కేంద్ర, రాష్ట్ర సంబంధాలు కొత్తగా రూపొందుతాయి. ఇలా 565 సంస్థానాలు, బ్రిటిష్ పాలిత ప్రాంతాలు, ఫ్రెంచి పాలిత ప్రాంతాలు, డచ్ పాలిత ప్రాంతాలు కలిపి 14 రాష్ట్రాలుగా 1956 నవంబర్ 1న ఏర్పాటు చేయడం జరిగింది. శతాబ్దాలుగా ప్రత్యేక అస్తిత్వంతో, పరిపాలనావ్యవస్థలతో ఏర్పడుతూ వచ్చిన వందలాది ప్రాంతాలను 14 రాష్ట్రాల్లోకి కుదించి ఏర్పాటుచేయడంతో అనేక కొత్త చిక్కులు, కొత్త సమస్యలు ఉత్పన్నమయ్యాయి. 14 రాష్ట్రాలుగా కుదించడంలో కొన్ని ప్రాతిపదికలు తీసుకున్నప్పటికీ ఇతర అనేక అంశాలైతే అవి అలా 14 రాష్ట్రాలుగా కలుపడం అశాస్త్రీయం. అంతర్గత వలసాధిపత్యానికి, అంతర్గత ఆక్రమణలకు రాజబాట వేసింది. దీన్నుంచి తల విదిలించి ఉద్యమాలు చేయడం ద్వారా మరో 15 రాష్ట్రాలు ఏర్పాటుచేయబడ్డాయి. అలా ప్రస్తుతం 29 రాష్ట్రాలు దేశంలో కొనసాగుతున్నాయి. 9 కేంద్రపాలిత ప్రాంతాలు వీటికి అదనం.

అయినప్పటికీ ఆయా రాష్ట్రాల్లోని ప్రజలకు పూర్తి న్యాయం జరుగలేదు. తమకు న్యాయం జరుగడంలేదని, సాధికారికతలో భాగస్వామ్యం కాలేకపోతున్నామని, ఇతరులు ఆధిపత్యం చెలాయిస్తున్నారని, దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో కొత్త రాష్ట్రాలు ఏర్పాటు కోసం ఉద్యమిస్తున్నారు.

రాష్ట్రాల ఏర్పాటు అనేది ఆయా రాష్ట్ర ప్రజల గురించిన ఏర్పాటు. రాష్ట్ర ప్రజలు ఆయా సామాజికవర్గాలుగా, కులాలు, మతాలు, తెగలు, గ్రామీణ, పట్టణ ప్రాంతాల వారీగా, అభివృద్ధి అందుకున్న వారీగా, అభివృద్ధి అందుకోలేకపోతున్నవారీగా కొనసాగుతున్నారు. కాబట్టి వీరందరు కలిసిన సమూహమే రాష్ట్ర ప్రజలు. పలు సామాజికవర్గాల అభివృద్ధి, స్వేచ్ఛ, సమానత్వం, సమానావకాశాలు అందుకునే ప్రత్యేక అభివృద్ధి, సంక్షేమం, ఆత్మగౌరవంతో, తమ జనాభా దామాషా మేరకు, సమస్థ రంగాల్లో ప్రాతినిధ్యం పొందడం ద్వారానే అది మొత్తం ప్రజల అభివృద్ధి, సంక్షేమం అవుతుంది. అందువల్ల ఒక రాష్ట్రం ఏర్పాటు అనేది తొలిమెట్టు మాత్రమే. దేశమంటే మట్టి కాదు, దేశమంటే అందులో నివసించే ప్రజలు. రాష్ట్రమంటే అందులో నివసించే ప్రజలు. అందువల్ల ఆయా రాష్ట్రాల్లోని, ఆయా సామాజిక వర్గాల కోసం, వారి అభివృద్ధి సంక్షేమం కోసం చేసే శాసనాలు, సౌకర్యాలు, శాసనాలకు కూడా నైతికంగా ఆర్టికల్ 2, 3కు సంబంధించినవే. ఆర్టికల్ 2, 3లలో అంతర్లీనంగా ఉన్నప్పుడే సామాజిక న్యాయం, సమానావకాశాలు అందువల్లే ఆర్టికల్ 14, 15, 16 తదితర ఆర్టికల్స్‌లో వీరి అభివృద్ధి సంక్షేమం కోసం చేసే శాసనాలకు లోబడి ప్రాథమిక హక్కులుంటాయని క్లాజులు చేర్చడం జరిగింది. వీటిని మరింత బలోపేతం చేయడానికి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల కోసం, విద్య, ఉద్యోగ తదితర రంగాల్లో జనాభా దామాషా మేరకు అభివృద్ధి, సంక్షేమం, ప్రాతినిధ్యం, సాధికారికత కోసం చేసే శాసనాలు ఆర్టికల్ 2, 3లో భాగంగా కొన్ని క్లాజులు చేర్చి, వాటికి అనుబంధంగా షెడ్యూళ్లలో చేర్చాలి. అప్పుడే రాష్ట్రం అంటే రాష్ట్రంలో నివసించే ప్రజలు అని స్పష్టంగా చెప్పినట్టవుతుంది. ఆయా సామాజికవర్గాల కోసం చేసే శాసనాలు, రాజ్యాంగ సవరణలుగా పరిగణించనప్పుడే ఆయా సామాజిక వర్గాలను రాజ్యాంగ పరిధిలో చేర్చినట్లవుతుంది. అవి రాజ్యాంగ సవరణ కిందికి వస్తే, వారు అంతదాకా రాజ్యాంగం వెలుపలివారుగా, వెలివేతకు గురైనవారుగా అంగీకరించినట్టవుతుంది. ఈ విషయాన్ని లోతుగా పరిశీలించాలి. గతంలో చేసిన రాజ్యాంగ సమీక్షలో ఈ అంశా న్ని గుర్తించినట్టు కనపడదు. మళ్ళీ రాజ్యాంగ సమీక్ష చేయాలంటున్న సందర్భంగా, ఈ విషయాలను గుర్తించాల్సిన అవసరం ఉన్నది.

**(వ్యాసకర్త: రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్)**

# తెలంగాణ ప్రజల అస్తిత్వం 'బతుకమ్మ'

సంస్కృతి



**సకినాల భవాని**

తెలంగాణ ప్రజల అస్తిత్వానికి ప్రతీక మన బతుకమ్మ పండుగ. అందుకే తెలంగాణ ఉద్యమకాలంలో ప్రజల చేతిలో ఆయుధంగా మారింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత రాష్ట్ర పండుగ అయింది. కుల మతాలకు అతీతంగా జరుపుకునే బతుకమ్మ పండుగ ప్రపంచ వ్యాప్తంగా విస్తరించింది. బతుకమ్మ పండుగలో పూలు, పాటలు ప్రముఖ పాత్ర పోషిస్తాయి. మహిళలు బతుకమ్మ పాటల్లో తమ కష్టసుఖాలు, ఆప్యాయతానురాగాలు, స్నేహబంధుత్వాలు, చరిత్ర, పురాణాలు మేళవిస్తారు.

ఈ పండుగ ఎలా మొదలైందని చెప్పడానికి అనేక కథలు ప్రచారంలో ఉన్నాయి. ముఖ్యంగా తెలంగాణ గ్రామీణ ప్రాంతంలో భూస్వామ్య పెత్తందారీ వ్యవస్థ కింద మహిళలు నలిగిపోయి ఆత్మహత్యలు చేసుకునేవారిని చూసి తోటి మహిళలు విచారించేవారు. వారి ప్రతీకగా పూలను పేర్చి బతుకు అమ్మ అంటూ దీవిస్తూ పాటలు పాడేవారు. అందుకే బతుకు+అమ్మ బతుకమ్మ అయింది. కొన్ని వేల ఏండ్ల చరిత్ర కలిగిన బతుకమ్మ పండుగ భూస్వామ్య విధానం కంటే చాలాకాలం ముందు నుంచే తెలంగాణ శ్రమజీవుల జీవితాల్లో భాగమైంది. తెలంగాణ ప్రాంత ప్రజల బతుకుదెరువు ప్రధానంగా చెరువులు. తెలంగాణ ప్రజానీకం అత్యధికంగా చెరువుల పక్కన జీవించారు. తమకు బతుకునిచ్చిన చెరువులకు కృతజ్ఞతలు చెప్పుకుంటూ తెలంగాణ ప్రజలు చెరువుల పండుగ చేసుకునేవారు. క్రమంగా అది బతుకమ్మగా మారిందని మరికొందరి మేధావుల అభిప్రాయం. బతుకమ్మ పండుగలో సంస్కృతి, శాస్త్రీయత నిండుగా కనిపిస్తాయి. బతుకమ్మలో ఉపయోగించే తీరొక్కపూలు (తంగేడు, గునుగు, రుద్రాక్ష, గుమ్మడి, మందార, బంతి, గులాబీ) దివ్య ఔషధాలే! ఇవి మానవ ఆరోగ్యానికి ఆయుర్వేద వైద్యంలో ఎంతగానో ఉపయోగపడినాయి. పూల బతుకమ్మను చెరువుల్లో నిమజ్జనం చేయడం వల్ల పూలకు, ఆకులకు ఉన్న రసాయనాలతో బాక్టీరియా నశిస్తుంది. నీటిశుద్ధి జరుగుతుంది. బతుకమ్మ పండుగలో ప్రత్యేకత ఏమంటే దేశంలో ఎక్కడైనా పూలతో దేవుళ్లను పూజిస్తారు. తెలంగాణ బతుకమ్మలో పూలనే దేవతగా కొలుస్తారు. ఈ విలక్షణమైన సంస్కృతి కేవలం తెలంగాణలోనే కనిపిస్తుంది.

బతుకమ్మ పండుగలో భక్తితో పాటు అనేక సామాజిక అంశాలు ఇమిడి ఉన్నాయి. మహిళా రక్షణ, అభివృద్ధి, సాధికారత, సహనం, కుటుంబ బాంధవ్యాలు, సామాజిక ఏకత్వం, పర్యావరణ పరిరక్షణ ముఖ్యంగా మహిళల ఔన్నత్యం ఇమిడి ఉన్నది. ప్రపంచవ్యాప్తంగా ప్రతీ దేశంలో ఎన్నెన్నో పండుగలున్నాయి. కానీ బతుకు విలువ తెలియజెప్పే పండుగ మాత్రం మన బతుకమ్మ ఒక్కటే! విస్తృతంగా మహిళలు జరుపుకునే ఉత్సవం కూడా బతుకమ్మ పండుగే అని చెప్పాలి.

ఉమ్మడి రాష్ట్ర పాలనలో తెలంగాణ పండుగలు నిర్లక్ష్యం చేయబడినాయి. మహిళలకు రక్షణ కరువైంది. మహిళా అభివృద్ధి నిర్లక్ష్యం చేయబడింది. ప్రత్యేకించి కాయకష్టం చేసుకొని బతికే పేదవారు తీవ్రమైన ఆర్థిక, సామాజిక అభద్రతను ఎదుర్కొన్నారు. మహిళలపై దాడులు, లైంగికదాడులు, హత్యలు, వరకట్న వేధింపులు రోజురోజుకు పెరిగాయి. వైద్యరంగంలో వచ్చిన సాంకేతికతను ఉపయోగించుకొని గర్భంలోనే ఆడబిడ్డను అంతం చేయడం పరిపాటిగా మారింది. పెళ్లీడుకు వచ్చిన ఆడపిల్ల ఇంటికి భారంగా మారింది. చదువు విషయంలో దళిత, గిరిజన, మైనార్టీ మహిళల్లో సగం మంది కూడా చదువుకున్నవారు లేరు. బాలింత మరణాలు పెరిగాయి. గర్భిణీ మహిళల్లో రక్తహీనత ఎక్కువ. సరైన ప్రభుత్వ వైద్య సహాయం, ప్రోత్సాహకాల్లేవు. ఒకవిధంగా చెప్పాలంటే ఆడపిల్లలను పుట్టనిచ్చేది లేదు. పుడితే బతుకనిచ్చేది లేదనే చందంగా మహిళల బతుకులు మారాయి. మహిళల ఎదుగుదల, గౌరవం, సాధికారత వారి జీవితాల్లో మచ్చుకైనా లేకుండాపోయింది.

> మనల్ని మనం గౌరవించుకుంటే ఇతరులు మనల్ని గౌరవిస్తారని బలంగా నమ్మే మన ముఖ్యమంత్రి కేసీఆర్ బతుకమ్మను తెలంగాణ రాష్ట్ర పండుగగా ప్రకటించారు. రాష్ట్రం యావత్తు గర్వించేలా బతుకమ్మకు చారిత్రక గౌరవ కిరీటాన్ని తొడిగారు. తెలంగాణ సాంస్కృతిక సింహాసనంపై అధిష్ఠించారు. బతుకమ్మ పండుగలోని అంతర్లీనంగా ఉన్న సామాజిక అంశాలన్నింటిపై కృషి సలుపుతున్నారు.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడినాక ప్రజా సంక్షేమమే పరమావధిగా తెలంగాణ తొలి ప్రభుత్వం నూతన ఒరవడిని సృష్టించింది. బడ్జెట్‌లో సింహభాగం సంక్షేమానికి కేటాయించింది. ప్రభుత్వం ప్రకటించే ప్రతి సంక్షేమ పథకానికి మహిళలనే కేంద్రంగా తీసుకున్నది. మూడెకరాల భూమి ఇచ్చినా, డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇచ్చినా, ఇండ్ల పట్టాలు, పింఛన్లు ఇచ్చినా ప్రభుత్వం మహిళలకే ప్రాధాన్యం ఇచ్చింది. ఈ చర్య మహిళా సాధికారతను, గౌరవాన్ని పెంపొందిస్తుంది. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, కేసీఆర్ కిట్, అమ్మఒడి పథకాలు మహిళల భద్రత కోసం ప్రవేశపెట్టినవే. ఈ పథకాలన్నీ మహిళల అభ్యున్నతికి తోడ్పడినాయి. 'నెస్టవే' సంస్థ నిర్వహించిన సర్వేలో దేశంలో హైదరాబాద్ అన్నింటికంటే సురక్షితమైన నగరమని ఎక్కువమంది మహిళలు అభిప్రాయపడ్డారు.

దేశంలో ఎక్కడా లేనివిధంగా మార్కెట్ కమిటీల్లో కూడా రాష్ట్ర ప్రభుత్వం 33 శాతం రిజర్వేషన్ కల్పించింది. రైతు సంక్షేమ కోసం ఏర్పాటు చేస్తున్న రైతు సమన్వయ సమితిలో 1/3 వంతు మహిళలను ఎంపిక చేసింది. మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లు కావాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపింది. ఈ బిల్లు కోసం కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నది. తద్వారా మహిళల రాజకీయ ఉన్నతికి అవకాశం ఏర్పడుతుంది.

రక్షిత మంచినీటి సమస్య పరిష్కారానికి, మంచినీరు కోసం మహిళలు పడే తండ్లాట పోగొట్టడానికి మిషన్ భగీరథ పథకాన్ని ప్రారంభించింది. చెరువులకు చెట్లకు బతుకమ్మ పండుగకు తెలంగాణ సమాజానికి అవినాభావ సంబంధం ఉంది. మిషన్ కాకతీయ, హరితహారం కార్యక్రమం చెట్ల పెంపకం ద్వారా చెరువులు కళకళలాడుతాయి. తెలంగాణ హరితహారంగా మారుతుంది. దీంతో ప్రతీ కుటుంబం సుఖసంతోషాలతో జీవిస్తుంది. బతుకమ్మ పండుగను తరతరాలకు అందిపుచ్చుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది.

ఎక్కడ స్త్రీలు పూజించబడుతారో అక్కడ దేవతలు సంచరిస్తారని భారతీయుల నమ్మకం. నేడు తెలంగాణలో అదే జరుగుతుంది. సమాజంలో సగభాగం మహిళలు. బంగారు తెలంగాణ నిర్మాణంలో మహిళల అభివృద్ధి కీలకం. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ సమాజానికి ఒక తండ్రి వలె, ఆడబిడ్డలకు పెద్దన్నగా వ్యవహరిస్తూ మహిళా సంక్షేమం కోసం పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలుపరుస్తున్నారు. మహిళా భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. మనల్ని మనం గౌరవించుకుంటే ఇతరులు మనల్ని గౌరవిస్తారని బలంగా నమ్మే మన ముఖ్యమంత్రి కేసీఆర్ బతుకమ్మను తెలంగాణ రాష్ట్ర పండుగగా ప్రకటించారు. రాష్ట్రం యావత్తు గర్వించేలా బతుకమ్మకు చారిత్రక గౌరవ కిరీటాన్ని తొడిగారు. తెలంగాణ సాంస్కృతిక సింహాసనంపై అధిష్ఠించారు. బతుకమ్మ పండుగలోని అంతర్లీనంగా ఉన్న సామాజిక అంశాలన్నింటిపై కృషి సలుపుతున్నారు. అందుకే తెలంగాణ మహిళా లోకం కేసీఆర్ వెంట ఉన్నది.

**(రచయిత్రి: ములుగు మండల జడ్పీటీసీ సభ్యురాలు)**

జనగళం

## ప్లాస్టిక్ విలాపం

**అన్నింటిలో నేనే.. అన్నింటికీ నేనే**
అడుగడుగునా వాడేది నన్నే
అవసరానికి మించి అభివృద్ధి చేసిందీ నన్నే
అంతటా నేనని ఆడిపోసుకునేది నన్నే

మనిషి అద్భుత సృష్టికి నమూనాను నేనే
ప్రతి సృష్టికి వాడేది నన్నే
మానవ మనుగడలో మమేకమైంది నేనే
ప్రకృతికి పగవాడినైపోతున్నది నేనే

దాచుకోవటానికి నేనే
దాపు కోసం నేనే
ఎండ నుండి కాపాడటానికి నేనే
వాన నుంచి రక్షణకు నేనే
గ్రాము బరువైన లేని నేను
కిలోల బరువును మోస్తున్నాను
నన్ను మీకు నచ్చినట్లుగా
రంగురంగుల రంగవల్లిగా
అతిపలుచగా సాగదీస్తారు
అంతటా అక్కరకు రావాలంటారు

నా సాగే గుణాన్ని సాకుగా చేసుకొని
నచ్చినట్లుగా నన్ను మలుచుకొని
ఒక్కసారి వాడి ఆవల పడేస్తున్నారు
ముప్పును కొని తెచ్చుకుంటున్నారు

మనిషికి ఎంతో ఉపయోగపడుతున్నా
మానవ తప్పిదాలతో అపవాదు మోస్తున్నా
నన్ను ధరిత్రికి శత్రువుగా మారుస్తున్నది మానవాళి!
మీకు చేస్తున్న సేవకు ఇదేనా మీ నివాళి!

నన్ను వాడి పడేయక చేరదీసి
నాలోని శక్తిని వేరు చేసి
మరలా వాడుకోవచ్చు కదా!
మీకు నా పట్ల ఉన్న ప్రేమ ఇదేనా!!
మీ నరజాతికి ఈ నీతి తగునా!!

– డాక్టర్ యన్.లింగయ్య

**ఉత్తరాలు, రచనలు పంపవలసిన చిరునామా: 8-2-603/1/7,8,9, కృష్ణాపురం, రోడ్‌నంబర్.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.** editpage@ntnews.com Fax-040-23291118

Printed and Published by **Damodar Rao Divakonda**, on behalf of Telangana Publications Pvt Ltd, Printed at Telangana Publications Pvt. Ltd, S.No.863/A, 863/C, Nustulapur, Opp: Grampanchayat Office, Timmapur Mandal, Dist: Karimnagar - 505 481, Published at Telangana Publications Pvt. Ltd, S.No.863/A, 863/C, Nustulapur, Opp: Grampanchayat Office, Timmapur Mandal, Dist: Karimnagar - 505 481, Telangana State. Editor: **Katta Shekar Reddy.** Ph: +91 878 2283899, Toll Free: 1800 425 3666. RNI No. TELTEL/2011/38229.

epaper.ntnews.com



రాష్ట్రస్థాయి బతుకమ్మ ఫొటోగ్రఫీ పోటీలు - 2019 వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత

# గురుకులాలపై హార్వర్డ్‌వర్సిటీ అధ్యయనం

త్వరలో రాష్ట్రానికి రానున్న ప్రొఫెసర్లు, విద్యార్థుల బృందం

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** తెలంగాణలో గురుకుల విద్యా వ్యవస్థను అధ్యయనం చేసేందుకు అమెరికాకు చెందిన ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీ బృందం త్వరలో రాష్ట్రానికి రానున్నది. 21వ శతాబ్దానికి కావాల్సిన నైపుణ్యాలను ఎలాంటి మార్పులతో అందిస్తున్నారనే విషయాలపై ఈ బృందం అధ్యయనం చేయనున్నది. ఈ అధ్యయనం కోసం తమ ప్రొఫెసర్లు, విద్యార్థుల బృందం వస్తున్నట్టు హార్వర్డ్‌వర్సిటీ ప్రొఫెసర్ ఫెర్నాండో రీమర్స్.. సాంఘిక, సంక్షేమ గురుకులాల కార్యదర్శికి మెయిల్ ద్వారా తెలియజేశారు. గురుకుల కార్యాలయాన్ని, పాఠశాలలను సందర్శించనున్న ఈ బృందం.. ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాలను, విద్యార్థులు నాయకులుగా ఎదుగుతున్న క్రమాన్ని అధ్యయనం చేయనున్నది. గురుకులాలపై అధ్యయనం చేసేందుకు హార్వర్డ్‌వర్సిటీ బృందం రావడం దేశచరిత్రలో ఇదే తొలిసారి. రాష్ట్ర చరిత్రలో ఇది ఎంతో అరుదైన విషయం. కేజీ నుంచి పీజీ మిషన్‌లో భాగంగా గురుకులాలను ఇంతటి గొప్పస్థాయికి తీసుకెళ్లేందుకు అవకాశం ఇచ్చిన సీఎం కేసీఆర్‌కు, సాంఘిక, సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ఈ సందర్భంగా గురుకులాల కార్యదర్శి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# బోటు వెలికితీతకు ఆటంకం

**తూర్పుగోదావరి:** ఏపీలోని తూర్పుగోదావరి జిల్లా దేవీపట్నం మండలం కచ్చులూరు వద్ద గోదావరిలో మునిగిన బోటు వెలికితీత పనులను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. గురువారం ఉదయం నదిలో నీటి ప్రవాహం పెరుగడంతో ఈ నిర్ణయం తీసుకొన్నట్టు వారు చెప్పారు. కాకినాడకు చెందిన ధర్మాడి సత్యం బృందం బోటు వెలికితీత పనులను చేపట్టిన విషయం తెలిసిందే. బోటు ప్రమాదం జరిగి 20 రోజులు గడుస్తున్నా గల్లంతైన 13 మంది మృతదేహాలు ఇంకా లభ్యం కాకపోవడంతో బంధువులు కన్నీటి పర్యంతమవుతున్నారు. గోదావరి నదిలో బోటు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు ఏపీ ప్రభుత్వం పరిహారం అందజేసింది. గురువారం సాయంత్రం మంత్రి అవంతి శ్రీనివాస్ విశాఖపట్నం జిల్లాకు చెందిన తొమ్మిది కుటుంబాలకు రూ.10లక్షల చొప్పున పరిహారం చెక్కులు అందించారు.

# సంస్కృతికి అద్దంపట్టే బతుకమ్మ

బతుకమ్మ ఫొటోగ్రఫీ పోటీలు - 2019 వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** తెలంగాణ సంస్కృతి, ఆచారాలు, సంప్రదాయాలకు అద్దంపట్టే పండుగ బతుకమ్మ అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత అన్నారు. గురువారం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఫొటో జర్నలిస్టుల సంఘం గ్రేటర్ హైదరాబాద్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి బతుకమ్మ ఫొటోగ్రఫీ పోటీలు – 2019 వాల్‌పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. రంగురంగుల తీరొక్క పూలతో, బొడ్డెమ్మలను మురిపించే ముచ్చటైన సంబురం ఉద్దేశాలను అర్థంచేసుకుని, ఫొటో జర్నలిస్టులు ఎంతో ఓర్పు, ప్రతిభ, సృజనాత్మకతతో ప్రకృతి సహజమైన దృశ్యాలను తీసి, రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను చిత్రాల రూపంలో ప్రపంచానికి తెలియజేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆనంద్ ధర్మాన, వీరగోని రజనీకాంత్‌గౌడ్, కోశాధికారి శివకుమార్ మాట్లాడుతూ.. బతుకమ్మ ఉత్తమ ఛాయాచిత్రాల పోటీల్లో పాల్గొనే ఫొటో జర్నలిస్టులు తొమ్మిదిరోజుల పాటు జరిగే బతుకమ్మ ఉత్సవాల్లో తాము తీసిన రెండు మంచి ఫొటోలతోపాటు రూ.200 ప్రవేశరుసుము చెల్లించి పోటీల్లో పాల్గొనాలని కోరారు. పోటీల్లో ఎంపికైన ఉత్తమ ఫొటోలకు మొదటి బహుమతిగా రూ.15 వేలు, రెండో బహుమతిగా రూ.11 వేలు, మూడో బహుమతిగా రూ.9 వేలు అందజేస్తామన్నారు. మరో ఏడు ఉత్తమఫొటోలకు రూ.ఐదువేల చొప్పున ప్రోత్సాహక బహుమతులు ఇవ్వనున్నట్టు తెలిపారు. ఫొటో జర్నలిస్టులు 300 డీపీఐ రెజల్యూషన్ కలిగిన ఫొటో ఎంట్రీలను 'tspjahu2019@ hmail.com కు మెయిల్‌చేసి, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు హిమాయత్‌నగర్‌శాఖ అకౌంట్ నంబర్ 50100302428489లో ప్రవేశరుసుము జమచేయాలని కోరారు.

# విద్యారంగంలో తెలంగాణ లీడర్

- ఉన్నత విద్యావిధానం అద్భుతం
- వర్సిటీ వీసీలు, రిజిస్ట్రార్ల సమావేశంలో గవర్నర్ తమిళిసై

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** విద్యారంగంలో తెలంగాణ రాష్ట్రం లీడర్‌గా ఉంటుందని గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో అమలవుతున్న ఉన్నత విద్యావిధానం, దాని అభివృద్ధికోసం చేపట్టిన కార్యక్రమాలను గవర్నర్ ప్రశంసించారు. నేర్చుకోవడం అన్నది నిరంతర ప్రక్రియ అని.. విద్యార్థులు తరగతులకు వచ్చేవిధంగా ఉపాధ్యాయులు బోధనానైపుణ్యాలు అలవరచుకోవాలని సూచించారు. గురువారం బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన యూనివర్సిటీల వైస్‌చాన్స్‌లర్లు, రిజిస్ట్రార్ల సమావేశంలో గవర్నర్ పాల్గొన్నారు. వర్సిటీలవారీగా సాధించిన పురోగతి గురించి తెలుసుకొన్నారు. వైస్‌చాన్స్‌లర్లు, రిజిస్ట్రార్లు తమ యూనివర్సిటీకి సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ యూనివర్సిటీలు సమాజ అవసరాలకోసం పనిచేయాలన్నారు. గ్రామాలను దత్తత తీసుకొని వాటి అభివృద్ధికోసం పాటుపడాలని సూచించారు. పరిశోధనలపై మరింత దృష్టిసారించాలని చెప్పారు. ఎన్నో ఏండ్ల పోరాటం తర్వాత ఏర్పాటైన రాష్ట్రంలో ఉన్నత విద్యారంగం పురోగమిస్తుండటం అభినందనీయమని కొనియాడారు.

**నియామకాలు చేపట్టండి**

వర్సిటీల్లో ఖాళీగా ఉన్న నియామకాలను భర్తీ చేయాలని గవర్నర్ వీసీలను ఆదేశించారు. విద్యార్థుల హాజరుశాతాన్ని పెంచడానికి కృషి చేయాలని పేర్కొన్నారు. బయోమెట్రిక్ అటెండెన్స్ విధానాన్ని అమలుచేయాలన్నారు. బాలికల విద్యాభివృద్ధికి పాటుపడాలని, సాంకేతిక.. వృత్తిపరమైన కోర్సుల్లో మహిళలకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. ఎన్నారైలకు విద్యావకాశాలు కల్పించడంద్వారా వనరులు సమకూర్చుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. వర్సిటీల్లో బోధన, అభివృద్ధిలో పూర్వ విద్యార్థులను భాగస్వాములను చేయాలన్నారు. విద్యార్థులు మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఒత్తిడి తగ్గించడానికి గైడెన్స్, కౌన్సెలింగ్‌తోపాటు శిక్షణ ఇవ్వాలని చెప్పారు. వర్సిటీల్లో డిజిటల్ లైబ్రరీలను ప్రోత్సహించాలని.. విద్యార్థులందరికీ హెల్త్ ప్రొఫైల్ తయారుచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి బీ జనార్దన్‌రెడ్డి, ఉన్నత విద్యామండలి చైర్మన్ తుమ్మల పాపిరెడ్డి, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రితోపాటు 15 యూనివర్సిటీల వీసీలు, రిజిస్ట్రార్లు పాల్గొన్నారు.



హైదరాబాద్‌లో యూనివర్సిటీల వీసీలు, రిజిస్ట్రార్ల సమావేశంలో మాట్లాడుతున్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, చిత్రంలో విద్యాశాఖ కార్యదర్శి జనార్దన్‌రెడ్డి, ఉన్నతవిద్యామండలి చైర్మన్

**త్వరలో వర్సిటీలకు పాలకమండళ్లు!**

**రాష్ట్రంలోని** వర్సిటీలలో పాలకమండళ్లను ఏర్పాటుచేయడంపై ప్రభుత్వం కసరత్తు మొదలుపెట్టింది. త్వరలో పాలకమండళ్లను ఏర్పాటుచేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఉన్నత విద్యా మండలి చైర్మన్ తుమ్మల పాపిరెడ్డి తెలిపారు. ఈసీల ఏర్పాటుతో వర్సిటీల అభివృద్ధి, పరిశోధనలు, విద్యా సంబంధ అంశాలపై దృష్టిసారిస్తూ, నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు.

# ప్రతి పంటగింజనూ కొంటాం

- మంత్రి గంగుల కమలాకర్
- పౌరసరఫరాలశాఖ బాధ్యతల స్వీకరణ

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రైతులు పండించిన ప్రతిధాన్యం గింజను కనీస మద్దతుధరకు కొంటామని పౌరసరఫరాలు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. సీఎం కేసీఆర్ దూరదృష్టితో చేపట్టిన రైతు సంక్షేమచర్యలు.. ముఖ్యంగా సాగునీటి ప్రాజెక్టులు, 24 గంటల కరంట్, రైతుబంధు వంటి పథకాలతో బీడు భూములు సైతం సాగులోకి వచ్చాయని చెప్పారు. దీనివల్ల రాష్ట్రంలో సాగు విస్తీర్ణం పెరిగి వానకాలం సీజన్‌లో రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి రానున్నదని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ధాన్యాన్ని కొనుగోలేచేసేలా పకడ్బందీ చర్యలు తీసుకొన్నామని చెప్పారు. ఆయన గురువారం బీసీ కమిషన్ కార్యాలయంలో పౌరసరఫరాలు, బీసీ సంక్షేమశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఆర్థిక మంత్రి హరీశ్‌రావు, బీసీ కమిషన్ చైర్మన్ బీఎస్ రాములు, సభ్యులు కృష్ణమోహన్‌రావు, ఆంజనేయగౌడ్, జూలూరు గౌరీశంకర్, బీసీ కమిషన్ చైర్మన్ అనితారాజేంద్ర, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, పౌరసరఫరాలశాఖ అధికారులు మంత్రికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల మాట్లాడుతూ పౌరసరఫరాలశాఖ ఈ ఏడాది 55 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలును లక్ష్యంగా పెట్టుకొన్నదన్నారు. గడచిన ఐదేండ్లలో పౌరసరఫరాల శాఖలో అమలవుతున్న సాంకేతిక పరిజ్ఞానం వల్ల అక్రమాలకు అడ్డుకట్ట పడిందని, ప్రజా పంపిణీ ద్వారా ఒక్క బియ్యపు గింజ కూడా నల్లబజారుకు తరలిపోకుండా తగిన చర్యలు తీసుకొంటామని చెప్పారు. సీఎం కేసీఆర్ వెనుకబడిన వర్గాలకు అత్యంత ప్రాధాన్యాన్నిస్తున్నారని చెప్పారు.



పౌరసరఫరాలశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన గంగులను అభినందిస్తున్న ఆర్థికమంత్రి హరీశ్‌రావు

**నిరాధార ఆరోపణలతో దోషులుగా నిర్ధారించలేం!**

వరకట్న వేధింపుల కేసులో హైకోర్టు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** వరకట్న వేధింపుల కేసుల్లో నిరాధార ఆరోపణలను పరిగణనలోకి తీసుకుని నిందితులను దోషులుగా నిర్ధారించలేమని హైకోర్టు స్పష్టంచేసింది. ఓ వరకట్న వేధింపుల కేసులో రంగారెడ్డి జిల్లా పదో అదనపు జిల్లా సెషన్స్ జడ్జి కోర్టు నిందితులను నిర్దోషులుగా పేర్కొంటూ ఇచ్చిన తీర్పును హైకోర్టు సమర్థించింది. బాధిత మహిళ భర్త, కుటుంబసభ్యుల వేధింపుల వల్లే ఆత్మహత్య చేసుకుందనడానికి సరైన ఆధారాలు ఉండాలని పేర్కొన్నది. ట్రయల్‌కోర్టు తీర్పుపై పిటిషనర్లు దాఖలుచేసిన క్రిమినల్ అప్పీల్ పిటిషన్‌ను చీఫ్‌జస్టిస్ రాఘవేంద్రసింగ్ చౌహాన్, జస్టిస్ వినోద్‌కుమార్ నేతృత్వంలోని ధర్మాసనం కొట్టివేసింది.

# పశుసంవర్ధకశాఖకు ప్రాధాన్యం

- కులవృత్తులను అభివృద్ధిచేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దే
- కార్యాలయం ప్రారంభోత్సవంలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ఉమ్మడి రాష్ట్రంలో నిరాదరణకు గురైన పశుసంవర్ధక, మత్స్య, పాడిపరిశ్రమరంగాలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎంతో ప్రాధాన్యం కలిగినశాఖగా గుర్తింపు పొందిందని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. గురువారం మాసాబ్‌ట్యాంక్‌లోని పశుసంవర్ధకశాఖ డైరెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో పశుసంవర్ధక, మత్స్య, పాడిపరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల కార్యాలయాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించి మాట్లాడారు. గొర్రెలు, పాడి పశువుల పెంపకం, మత్స్యకార వృత్తిపై ఆధారపడి సుమారు 70 లక్షల మంది జీవిస్తున్నారని తెలిపారు. వీరి సంక్షేమం, అభివృద్ధి గురించి గత ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో కులవృత్తిదారుల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు సీఎం కేసీఆర్ అనేక కార్యక్రమాలను అమలుచేస్తున్నారని వివరించారు. అనేక రాష్ట్రాల్లో సినిమా టికెట్ల ధరలు పెరిగాయని, రాష్ట్రంలో పెంచలేదని చెప్పారు. త్వరలో ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో టికెట్లు విక్రయిస్తామని స్పష్టంచేశారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్, మిషన్ భగీరథ, రైతుబంధు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ సంపూర్ణ అభివృద్ధికి త్వరలోనే మాస్టర్ ప్లాన్ సిద్ధమవుతున్నదని చెప్పారు. మంత్రి తలసానికి పశుసంవర్ధకశాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, డైరెక్టర్ లక్ష్మారెడ్డి, టీఎస్‌ఎల్‌డీఏ సీఈవో మంజువాణి, విజయ డెయిరీ ఎండీ శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలిపారు.



మాసాబ్‌ట్యాంక్‌లో పశుసంవర్ధకశాఖ నూతన కార్యాలయాన్ని ప్రారంభించి విధులు నిర్వర్తిస్తున్న మంత్రి తలసాని



నేరేడుచర్లలో రోడ్‌షోకు హాజరైన ప్రజలు. (ఇన్‌సెట్) పాలకవీడులో రోడ్‌షోలో ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యేలు నన్నపునేని నరేందర్, భాస్కరరావు



హుజూర్‌నగర్ మండలం వేపలసింగారం, సీతారామపురం నుంచి టీఆర్‌ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పతున్న ఉప ఎన్నికల ఇన్‌చార్జి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

# మరిన్ని నిధులతో మరింత అభివృద్ధి

- టీఆర్‌ఎస్‌ను గెలిపిస్తే హుజూర్‌నగర్ రూపురేఖలు మారుస్తాం: పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- బరిలో 28 మంది అభ్యర్థులు

**హుజూర్‌నగర్, నమస్తే తెలంగాణ:** కాంగ్రెస్ హయాంలో హుజూర్‌నగర్ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేకపోయిందని, టీఆర్‌ఎస్‌ను గెలిపిస్తే ఈ నియోజకవర్గ రూపురేఖలను పూర్తిగా మార్చివేస్తామని ఆ పార్టీ ఉపఎన్నికల ఇంచార్జి పల్లా రాజేశ్వర్‌రెడ్డి చెప్పారు. శుక్రవారం హుజూర్‌నగర్ మున్సిపాలిటీలో జరిగే టీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కే తారకరామారావు పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గురువారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లోని టీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. టీఆర్‌ఎస్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి మండలాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుంటే ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. ఇన్నాళ్లు నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేకపోయిందని ప్రజలు ఆవేదన చెందుతున్నారని, ఇప్పటివరకు కాంగ్రెస్‌కు ఓటు వేసి అన్యాయానికి గురయ్యామని, మళ్లీ అలాంటి తప్పు చేయబోమని చెప్తున్నారని వివరించారు. ఉత్తమ్ ఇనేండ్లు ఎమ్మెల్యేగా చేయలేని అభివృద్ధి పనులను సైదిరెడ్డి చేసిచూపాడని తెలిపారు. సైదిరెడ్డికి ఏ పదవి లేనప్పుడే హుజూర్‌నగర్ మున్సిపాలిటీకి రూ.25కోట్లు, నేరేడుచర్ల మున్సిపాలిటీకి రూ.10కోట్లు, గ్రామాల అభివృద్ధికి రూ.48 కోట్ల మినరల్ ఫండ్‌ను తెచ్చారని గుర్తుచేశారు. శానంపూడి సైదిరెడ్డి గెలిస్తే నియోజకవర్గం ఇంకా ఎక్కువ నిధులతో మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఓడిపోతామనే భయంతోనే ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారని ఎద్దేవాచేశారు. ఉత్తమ్ అధికారంలో ఉన్నప్పుడు నియోజకవర్గంలో అధికారులను, ప్రజలను ఎంత భయపెట్టి పబ్బం గడుపుకొన్నాడో అందరికీ తెలుసునని చెప్పారు. మీడియా సమావేశంలో ఎమ్మెల్యేలు నోముల నర్సింహయ్య, చిరుమర్తి లింగయ్య, టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**టీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక**

హుజూర్‌నగర్ మండలం వేపలసింగారం, సీతారామపురానికి చెందిన సుమారు 260 మంది ఎఫ్‌సీఐ హమాలీలు టీఆర్‌ఎస్ ఉపఎన్నికల ఇంచార్జి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో గురువారం టీఆర్‌ఎస్‌లోచేరారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఖాదీ బోర్డ్ చైర్మన్ ఎండీ యూసుఫ్ జహీద్ తదితరులు పాల్గొన్నారు.

**రూ.18,39,000 నగదు పట్టివేత**

**నూతనకల్:** హుజూర్‌నగర్ ఉపఎన్నిక నేపథ్యంలో గురువారం సూర్యాపేట జిల్లా నూతనకల్‌లోని చెక్‌పోస్టు వద్ద తనిఖీల్లో కారులో రూ.3.19లక్షలు పట్టుకున్నారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూర్‌కు చెందిన నగల వ్యాపారి సత్యనారాయణ వద్ద ఎలాంటి పత్రాలు లేకపోవడంతో నగదును సీజ్‌చేసి జిల్లా ట్రెజరీ కార్యాలయానికి తరలించారు. సూర్యాపేట మండలం టేకుమట్ల చెక్‌పోస్టులో మాదాపూర్ నుంచి విజయవాడకు వెళ్తున్న సోమారపు మల్లేశ్ వద్ద రూ.4.50లక్షలు, దేవగుప్త సత్యనారాయణ వద్ద రూ.లక్ష, రాజు వద్ద రూ.70 వేలు, మధుబాబు వద్ద నుంచి రూ.50 వేలు స్వాధీనం చేసుకున్నారు. వీరు నగదుకు సంబంధించి ఆధారాలు చూపలేదు. విజయవాడకు చెందిన తమ్మినేని రాజశేఖర్ రూ.8.5 లక్షలతో హైదరాబాద్ వెళ్తుండగా కోదాడ మండలం రామాపురం వద్ద నగదును స్వాధీనం చేసుకున్నారు.

**బరిలో 28 మంది అభ్యర్థులు**

**హుజూర్‌నగర్ రూరల్:** హుజూర్‌నగర్ ఉప ఎన్నిక నామినేషన్ల ఉప సంహరణ గురువారం ముగిసింది. మొత్తం 28 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్టు ఎన్నికల అధికారి చంద్రయ్య తెలిపారు. మొత్తం 76 మంది నామినేషన్లు వేయగా 45 మంది నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. మిగిలిన 31 మందిలో ముగ్గురు ఇండిపెండెంట్లు విత్‌డ్రా చేసుకోవడంతో 28 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్టు అధికారులు ప్రకటించారు. పోటీలో శానంపూడి సైదిరెడ్డి (టీఆర్‌ఎస్), నలమాద పద్మావతిరెడ్డి (కాంగ్రెస్), చావా కిరణ్మయి (టీడీపీ), కోట రామారావు (బీజేపీ)తోపాటు రైతు బిడ్డ పార్టీ, బహుజన్ ముక్తి పార్టీ, ఇండియా ప్రజాబంధుపార్టీ, దళిత బహుజన్ పార్టీ, జన్‌జన్(యునైటెడ్) పార్టీ, తెలంగాణ సకల జనుల పార్టీ, తెలంగాణ రిపబ్లిక్ పార్టీ, రిపబ్లిక్ సేవా పార్టీ, శ్రమజీవి పార్టీ అభ్యర్థులు, 15 మంది ఇండిపెండెంట్లు ఉన్నారు. సీపీఎం అభ్యర్థి నామినేషన్ స్క్రూటినీలోనే తిరస్కరణకు గురైంది.

# కాళేశ్వరం వ్యతిరేకుల కొత్తపాట

కార్బన్‌డయాక్సైడ్ పెరుగుతుందంటూ రౌండ్‌టేబుల్ భేటీలో గగ్గోలు

ఒకవైపు గోదావరికి వరద వస్తుంటే.. నీటిని ఎందుకు ఎత్తిపోయడం లేదని వింతవాదన

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** తెలంగాణ సమాజం ఒకవైపు కాళేశ్వర విజయాన్ని ఆస్వాదిస్తుంటే.. జీర్ణించుకోలేని అభివృద్ధి వ్యతిరేకులు కొత్త కుతంత్రాలు పన్నుతున్నారు. నిన్నటిదాకా కరంట్ ఖర్చులు భారమంటూ మొత్తుకున్నవాళ్లు.. వాటిని ప్రజలు నమ్మకపోయేసరికి పర్యావరణంపేరిట గగ్గోలు పెడుతున్నారు. ఎన్నికోట్లు ఖర్చయినా రైతాంగానికి సాగునీరు అందించేందుకు విద్యుత్‌భారాన్ని మోస్తామని సీఎం కేసీఆర్ భరోసానిస్తుంటే.. ఆ కరంట్ వినియోగం వల్ల కార్బన్‌డయాక్సైడ్ పెరుగుతుందంటూ విషప్రచారాన్ని ఎత్తుకున్నారు. గురువారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో అఖిలపక్షం పేరిట నిర్వహించిన రౌండ్‌టేబుల్‌లో కాళేశ్వరం విజయాన్ని గుర్తించ నిరాకరించే వైఖరి ప్రస్ఫుటంగా కనిపించిందని పలువురు చెప్తున్నారు. పర్యావరణవేత్త సాగర్ కాళేశ్వరంపై ఇచ్చిన ప్రజెంటేషన్ హాస్యాస్పదంగా సాగిందంటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఇప్పటికే ప్రారంభం కాగా.. సంపూర్ణ ఫలితాల కోసం తెలంగాణ రైతాంగం ఎదురుచూస్తున్న సమయంలో వ్యతిరేకశక్తులు కొత్త ఎత్తులు వేయడం గమనార్హం.

**అవగాహన లేకుండా ఆరోపణలు**

కాళేశ్వరం పథకంలో అనేకచోట్ల పంపుహౌస్‌లు ఏర్పాటుచేశారు. గోదావరిలో వరదప్రవాహానికి అనుగుణంగా వీటిలో మోటర్లను నడపటం ఈ ప్రాజెక్టు ప్రత్యేకత. ఎల్లంపల్లికి వరద ఉన్నపుడు లింక్-1 పంపుల ద్వారా లిఫ్టుచేసే అవసరముండదు. ఎస్సారెస్పీకి మంచి వరదలు వచ్చినపుడు లింక్-1, 2 లిఫ్టులు అవసరం లేకుండానే శ్రీరాజరాజేశ్వర జలాశయం ద్వారా ప్రాజెక్టు ఆయకట్టుకు నీరందిస్తారు. ఇదే అంశాన్ని సీఎం కేసీఆర్ అనేకసార్లు వివరించినా.. కొందరు ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారు. సీఎం కేసీఆర్ ప్రాజెక్టును ప్రారంభించిన తర్వాత కొన్నిరోజులపాటు మూడు ప్రధాన బరాజ్‌ల నుంచి ఎల్లంపల్లికి నీటిని లిఫ్టుచేశారు. అయితే ఎల్లంపల్లికి వరద వస్తుండటంతో లింక్-1 లిఫ్టులను వినియోగించడంలేదు. లింక్-2లో భాగంగా ఎల్లంపల్లి నుంచి జలాల్ని బాహుబలి మోటర్ల ద్వారా శ్రీరాజరాజేశ్వర జలాశయంలో ఎత్తిపోసి.. అక్కడి నుంచి ఎల్‌ఎండీకి తరలించారు. ప్రస్తుతం శ్రీరాజరాజేశ్వర జలాశయంలో సాంకేతిక పరిశీలన కొనసాగుతుండటంతో లింక్-2 లిఫ్టులను కూడా నిలిపివేశారు. ఇదే సమయంలో పునర్జీవ పథకం ద్వారా జలాల్ని శ్రీరాంసాగర్‌లోకి లిఫ్టు చేశారు. ఎగువనుంచి వరద వస్తుండటంతో తాత్కాలికంగా వాటిని ఆపారు. వాస్తవాలు ఇలా ఉంటే.. లక్ష్మీ బరాజ్ (మేడిగడ్డ) నుంచి నీటిని ఎగువకు ఎందుకు ఎత్తిపోయడం లేదంటూ వితండవాదాన్ని లేవనెత్తడాన్ని ఇంజినీర్లు ఎద్దేవాచేస్తున్నారు.

# ఐఎంఎస్ డైరెక్టర్ దేవికారాణి సస్పెన్షన్

జేడీ పద్మ సహా ఐదుగురిపై ప్రభుత్వం వేటు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** మందుల కొనుగోళ్లలో అక్రమాలకు పాల్పడిన అవినీతి అధికారులపై ప్రభుత్వం కొరడా ఝుళిపించింది. ఐఎంఎస్ (ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్) స్కాంలో ప్రధాన నిందితురాలిగా భావిస్తున్న ఐఎంఎస్ డైరెక్టర్ డాక్టర్ దేవికారాణి సహా ఐదుగురిపై సస్పెన్షన్ వేటు వేసింది. మరోవైపు ఇప్పటికే వెలుగులోకి వచ్చిన కీలక అంశాలకు సంబంధించి ఏసీబీ అధికారులు లోతైన దర్యాప్తు మొదలుపెట్టారు. వందల కోట్ల కుంభకోణంగా భావిస్తున్న ఈ వ్యవహారాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకొన్నది. ఈ కేసులో ఇప్పటికే అరెస్టయిన ఐఎంఎస్ డైరెక్టర్ దేవికారాణి, ఐఎంఎస్ వరంగల్ ఏరియా జాయింట్ డైరెక్టర్ కే పద్మ, ఐఎంఎస్‌లో ఆర్ ఎఫ్‌డీడీ సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ వీ హర్షవర్ధన్, ఈఎస్‌ఐ శంషాబాద్ గ్రేడ్-2 ఫార్మాసిస్టు ఎం రాధిక, ఐఎంఎస్ డైరెక్టరేట్‌లో అసిస్టెంట్ డైరెక్టర్ (స్టోర్) కే వసంత ఇందిరను సస్పెండ్‌చేస్తూ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శశాంక్‌గోయల్ గురువారం ఉత్తర్వులు జారీచేశారు. తదుపరి ఉత్తర్వులు జారీఅయ్యే వరకు వీరి సస్పెన్షన్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. దేవికారాణి స్థానంలో ఐఎంఎస్ డైరెక్టర్‌గా కార్మికశాఖ కమిషనర్ అహ్మద్ నదీమ్‌కు పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

**లోతుగా దర్యాప్తు**

ఈ స్కాంలో రోజుకో కొత్త కోణం వెలుగుచూస్తుండటంతో ఏసీబీ అధికారులు మరింత లోతుగా దర్యాప్తు మొదలుపెట్టారు. దేవికారాణి, ఓమ్ని మెడీ ఎండీ శ్రీహరిబాబు, ఆ సంస్థ ఉద్యోగి నాగరాజు ఇండ్లు సహా వివిధ ప్రాంతాల్లో రెండు రోజులపాటు జరిపిన సోదాల్లో పలు కీలక పత్రాలు, ఒరిజినల్ పర్చేజ్ ఆర్డర్లు, ఇండెంట్లు దొరికిన విషయం తెలిసిందే. వీటిని ఆధారంగా చేసుకుని ఏయే డిస్పెన్సరీల పేరిట ఇండెంట్లు ఉన్నాయన్నది ఆరా తీస్తున్నారు. దాదాపు 70 వరకు డిస్పెన్సరీల్లో స్టాక్ రిజిస్టర్లు సేకరిస్తున్నట్టు సమాచారం.


తెలంగాణ ప్రభుత్వం
జిల్లా పంచాయతీరాజ్ ఇంజినీర్ కార్యాలయం PIU నల్గొండ
టెండరు ప్రకటన

సంక్షిప్త T.N.No.D3/01/2019-20, తేది: 30.09.2019

పనుల సంఖ్య (8) పనుల పేరు: దిగువ సంతకందారు పరిధిలో నల్గొండ టౌన్‌లో గాంధీనగర్ వద్ద యాదవ సంఘం బిల్డింగ్ B/W నిర్మాణం, ప్రహరీగోడ నిర్మాణం, SC కమ్యూనిటీ హాళ్ళ నిర్మాణం మరియు ఇతర బిల్డింగ్ పనులు. పనులు పూర్తిచేయు కాలం: 9 నెలలు, మొత్తం ECV: రూ. 64.80 లక్షలు, దరఖాస్తు స్వీకరణకు ఆఖరి తేది: 09.10.2019న సా. 5.00 గం॥వరకు, టెండరు షెడ్యూళ్ళ జారీ: 11.10.2019న సా. 5.00 గం॥ వరకు, టెండర్ల స్వీకరణ తేది: 14.10.2019న మ. 3.00 గం॥వరకు, టెండర్లు తెరుచుట: 14.10.2019న మ. 3.30 గం॥ గమనిక: సేల్స్ ట్యాక్స్ చలానా HOA: (0040-00-102-00-05-000-000-N-V-N)

సం/- జిల్లా PR ఇంజినీర్ PIU, నల్గొండ

DIPR RO. No. spl 12/10/T-DP/CL/Advt/1/2019-20, Dt: 03/10/2019

తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ లిమిటెడ్, హైదరాబాద్

Rc.No. 602/2018/M3, అమ్మకం ప్రకటన తేది: 30-09-2019

కరీంనగర్ సర్కిల్ యొక్క 2017 BL సీజన్ టర్మినేటెడ్ బీడీ ఆకుల యూనిట్ల యొక్క క్యూర్డ్ బీడీ ఆకుల 2వ పునః అమ్మకం కోసం టెండర్లు కోరుతూ ప్రకటన.

దిగువ షెడ్యూలు ప్రకారం కరీంనగర్ సర్కిల్‌లో 2017 బీడీ ఆకుల సీజన్ యొక్క (3) టర్మినేటెడ్ బీడీ ఆకుల యూనిట్ల కొనుగోలు కోసం సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి.

టెండరు ఫారాల అమ్మకం: 01-10-2019న ఉ॥ 11.00 గం. నుండి జిల్లా అటవీ అధికారి కార్యాలయం, వరంగల్ పట్టణం (లేదా) జిల్లా అటవీ అధికారి, రాజన్న సిరిసిల్ల & కరీంనగర్. టెండర్ల దాఖలుకు ఆఖరి తేది: 10-10-2019న మ॥ 1.00 గం. చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ కార్యాలయం/కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, వరంగల్ సర్కిల్, వరంగల్ సుబేదారి, వరంగల్ పట్టణం. టెండర్లు తెరచుట, ఖరారు చేయుట: 10-10-2019న మ॥ 3.00 గం.కు చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ కార్యాలయం/కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, వరంగల్ సర్కిల్, వరంగల్ సుబేదారి, వరంగల్ పట్టణం.

సం/- **చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ (FAC) కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, కరీంనగర్ సర్కిల్, కరీంనగర్,**

DIPR RO.No. Spl. 04/10/T-PP/CL/ADVT/1/2019-20, Dt: 03-10-2019 **VC&MD, TSFDC లిమిటెడ్, హైదరాబాద్ తరపున**

అనుబంధం-I

తెలంగాణ ప్రభుత్వం
ఆర్థిక శాఖ

**30 సంవత్సరాల తెలంగాణ ప్రభుత్వ స్టాక్ (సెక్యూరిటీలు) వేలము 2049**

| | |
|---|---|
| మొత్తం | : రూ. 2000.00 కోట్లు |
| జారీ ధర | : ప్రతి రూ. 10,000.00లకు రూ. 10,000.00 |
| కరెన్సీ | : 30 సంవత్సరాలు |
| రుణ దరఖాస్తు స్వీకరణ కాలము | :మొత్తం చేకూరిన వెంటనే ప్రకటన లేకుండా 07-10-2019 వ్యాపార వేళల అనంతరం వెంటనే ముగియగలదు. |

పై రుణము కొరకు తెలంగాణ ప్రభుత్వము చందాలు అభ్యర్థిస్తున్నది. పూర్తి వివరములను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ మరియు ముంబయి నుండి ప్రభుత్వ వ్యాపార వేళలలో పొందవచ్చును.

కె. రామకృష్ణారావు
ముఖ్య ఆర్థిక కార్యదర్శి
ఆర్థిక శాఖ

DIPR R.O. No. 1317/T-DP/CL/Advt/1/2019-20, Dt: 03-10-2019


# రోజుకు రెండులక్షల టన్నుల బొగ్గు

- వర్షాలతో కలిగిన ఉత్పత్తి నష్టాన్ని పూడ్చాలి
- జీఎంలను ఆదేశించిన సింగరేణి సీఎండీ శ్రీధర్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** సెప్టెంబర్‌లో కురిసిన భారీవర్షాలతో జరిగిన బొగ్గు ఉత్పత్తి నష్టాన్ని పూడ్చుకునేందుకు అక్టోబర్ నెలలో ప్రతిరోజు రెండులక్షల టన్నులు ఉత్పత్తిచేయాలని, అంతే మొత్తంలో రవాణాకు చర్యలు తీసుకోవాలని సింగరేణిలోని అన్ని ఏరియాల జీఎంలను సీఎండీ ఎన్ శ్రీధర్ ఆదేశించారు. హైదరాబాద్ సింగరేణిభవన్‌లో ఆయన గురువారం డైరెక్టర్లు, జీఎంలతో సమీక్ష నిర్వహించారు. సెప్టెంబర్‌లో తగ్గిన 8 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని, 9 లక్షల టన్నుల రవాణాను ఈ నెల లక్ష్యాలతోపాటు సాధించాలని ఆదేశించారు. లక్ష్యాలు సాధించేందుకు కిష్టారం ఓసీ (సత్తుపల్లి), కేటీకే ఓసీ 3 (భూపాలపల్లి), జీడీకే 5 ఓసీ (రామగుండం) కొత్త గనుల పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఓవర్ బర్డెన్ వెలికితీయడంలో వెనుకపడకూడదని హెచ్చరించారు.

# మందుబాబులకు భారీగా జరిమానా

డ్రంకన్‌డ్రైవ్ కేసుల్లో రూ.10,500 చొప్పున విధించిన కోర్టు

**హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ:** మందుబాబుల కిక్కుదించేలా హైదరాబాద్ మూడో మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ట్రాఫిక్ మొబైల్‌కోర్టు మొదటిసారిగా భారీగా జరిమానాలు విధించింది. మద్యంతాగి వాహనం నడుపడాన్ని సీరియస్‌గా పరిగణించిన న్యాయస్థానం.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త చలాన్ల ప్రకారం జరిమానాలు ఖరారుచేసింది. హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు డ్రంకన్‌డ్రైవ్‌పై నిర్వహించిన స్పెషల్‌డ్రైవ్‌లో పట్టుబడిన తొమ్మిదిమందికి ఒక్కొక్కరికి రూ.10,500 చొప్పున న్యాయస్థానం గురువారం జరిమానావేసింది.



కోర్టు విధించిన జరిమానా



# అరుణపైనే ఆశలు

నేటి నుంచి ప్రపంచ ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్ చాంపియన్‌షిప్

**స్టట్‌గార్ట్(జర్మనీ):** ప్రపంచ ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ అమ్మాయి బుద్దా అరుణా రెడ్డిపై భారీ అంచనాలు ఉన్నాయి. 2018 జిమ్నాస్టిక్స్ ప్రపంచకప్‌లో కాంస్యం సాధించిన ఆమె ఈ టోర్నీలోనూ సత్తా చాటాలని పట్టుదలగా ఉంది. శుక్రవారం ఇక్కడ ప్రారంభమయ్యే చాంపియన్‌షిప్‌లో పతకంతో పాటు ఒలింపిక్స్ బెర్తును ఖాయం చేసుకోవాలని భారత జిమ్నాస్ట్‌లు లక్ష్యంగా పెట్టుకున్నారు. మహిళలు, పురుషుల విభాగంలో మొత్తంగా ఆరుగురు భారత్ తరపున పోటీలో ఉన్నారు. మోకాలి గాయంతో బాధపడుతున్న భారత స్టార్ జిమ్నాస్ట్ దీపా కర్మాకర్ దూరం కావడం పెద్ద ఎదురుదెబ్బగా మారింది. కర్మాకర్ గైర్హాజరీలో మహిళల విభాగంలో బుద్దా అరుణా రెడ్డి, ప్రణతీ నాయక్, ప్రణతీ దాస్‌లు పోటీలో ఉన్నారు. పురుషుల విభాగంలో 2010 ఆసియా గేమ్స్ కాంస్య పతక విజేత ఆశిష్ కుమార్, యోగేశ్వర్ సింగ్, ఆదిత్య సింగ్ రాణా చాంపియన్‌షిప్‌లో బరిలోకి దిగనున్నారు. చాంపియన్‌షిప్ వ్యక్తిగత విభాగంలో పురుషుల్లో టాప్-12లో నిలిచిన వారు, మహిళల విభాగంలో టాప్-20 నిలిచిన జిమ్నాస్ట్‌లు 2020 టోక్యో ఒలింపిక్స్‌కు అర్హత సాధిస్తారు. టీమ్ విభాగంలో టాప్-9లో నిలిచిన జట్లు విశ్వక్రీడల్లో చోటు దక్కించుకుంటాయి.

## నిరాశపరిచిన తేజిందర్

**దోహా:** ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో భారత అథ్లెట్ల నిరాశజనక ప్రదర్శన కొనసాగుతున్నది. పతక ఆశలతో బరిలోకి దిగిన షాట్‌పుటర్ తేజిందర్‌పాల్ సింగ్ తూర్ ఆకట్టుకోలేకపోయాడు. గురువారం జరిగిన పురుషుల షాట్‌పుట్ ఈవెంటులో బరిలోకి దిగిన తేజిందర్ తన తొలి ప్రయత్నంలో 20.43 మీటర్ల దూరం విసిరి పోటీలో ఉన్నట్లు కనిపించాడు. కానీ రెండో ప్రయత్నంలో తప్పిదానికి పాల్పడ్డ తూర్..మూడోసారి 19.55 మీటర్లకు పరిమితమై ఫైనల్‌కు అర్హత సాధించడంలో విఫలమయ్యాడు. ఇదే విభాగంలో ర్యాన్ క్రౌసర్ (21.67మీ), జాకో గిల్(21.12మీ), ఫిలిప్(20.76మీ), జో కోవాక్స్ (20.92మీ) తదుపరి రౌండ్‌లోకి ప్రవేశించారు. మరోవైపు మహిళల 200మీటర్ల పరుగు పోటీలో బ్రిటన్ స్ప్రింటర్ దినా యాషెర్ స్మిత్ స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది.






# మయాంక్ మారుతం..

డబుల్ సెంచరీతో కదంతొక్కిన అగర్వాల్

భారత్ తొలి ఇన్నింగ్స్ 502/7 డిక్లేర్డ్

దక్షిణాఫ్రికా 39/3



మయాంక్ (215)

**విశాఖపట్నం:** ఓపెనర్లు వీరవిహారం చేయడంతో దక్షిణాఫ్రికాతో జరుగుతున్న తొలి టెస్టులో భారత్ భారీ స్కోరు చేసింది. సొంతగడ్డపై తమకు అలవాటైన రీతిలో తొలుత బ్యాట్స్‌మెన్ చితక్కొడితే.. ఆ తర్వాత బాధ్యతను స్పిన్నర్లు భుజానవేసుకొని మ్యాచ్‌పై పట్టు సాధించారు. స్వదేశంలో ఆడిన తొలి టెస్టులోనే మయాంక్ అగర్వాల్ (371 బంతుల్లో 215; 23 ఫోర్లు, 6 సిక్సర్లు) డబుల్ సెంచరీతో మెరువగా.. ఓపెనర్ అవతారమెత్తిన రోహిత్ శర్మ (244 బంతుల్లో 176; 23 ఫోర్లు, 6 సిక్సర్లు) కొద్దిలో ఆ చాన్స్ మిస్సయ్యాడు. మిగిలిన వాళ్లు పెద్దగా ఆకట్టుకోలేకపోయినా.. టీమ్ఇండియా 136 ఓవర్లలో 502/7 వద్ద తొలి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. సఫారీ బౌలర్లలో కేశవ్ మహరాజ్‌కు 3 వికెట్లు దక్కాయి. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన దక్షిణాఫ్రికా గురువారం ఆటముగిసే సమయానికే 3 వికెట్లకు 39 రన్స్ చేసింది. అశ్విన్ (2/9), జడేజా (1/21) స్పిన్ ధాటికి ప్రొటీస్ బ్యాట్స్‌మెన్ క్రీజులో నిలువలేకపోయారు. మొదటి రోజు వర్షం కారణంగా ఒక సెషన్ ఆట తుడిచిపెట్టుకుపోవడంతో రెండో రోజు మ్యాచ్‌ను అరగంట పొడిగించారు. ప్రస్తుతం చేతిలో 7 వికెట్లున్న దక్షిణాఫ్రికా మొదటి ఇన్నింగ్స్‌లో ఇంకా 463 పరుగులు వెనుకబడి ఉంది. ఎల్గర్ (27), బవుమా (2) క్రీజులో ఉన్నారు.

**మాంక్స్ మాయ..**

దేశవాళీల్లో టన్నుల కొద్ది పరుగులు చేసి జాతీయ జట్టుకు ఎంపికైన మయాంక్ అగర్వాల్‌కు అరంగేట్రం చేసిన సుమారు ఏడాది తర్వాత సొంతగడ్డపై టెస్టు ఆడే చాన్స్ దక్కింది. దాన్ని రెండుచేతులా ఒడిసిపట్టుకున్న మాంక్స్ స్వదేశంలో ఆడిన తొలి టెస్టులోనే డబుల్ సెంచరీ కొట్టి భళా అనిపించాడు. నాలుగు టెస్టుల అనుభవంతో వైజాగ్‌లో అడుగుపెట్టిన ఈ కర్ణాటక బ్యాట్స్‌మన్ తొలి రోజు రోహిత్ శర్మకు సహాయకపాత్రకే పరిమితం కాగా.. రెండో రోజు మాత్రం విధ్వంసం సృష్టించాడు. మెల్‌బోర్న్ క్రికెట్ స్టేడియంలో ఆసీస్‌పై అరంగేట్ర టెస్టులోనే చక్కటి ఇన్నింగ్స్‌తో కట్టిపడేసిన అగర్వాల్.. స్వదేశంలో ఆడిన మొదటి టెస్టులో అదరగొట్టాడు. మంచి బంతులకు మర్యాదనిస్తూ.. చెత్త బంతులను నిర్దాక్షిణ్యంగా వేటాడిన తీరు అమోఘం. పేసర్ల బంతులకు కాస్త గౌరవమిచ్చిన మయాంక్.. స్పిన్నర్లపై కనికరం లేకుండా విరుచుకుపడ్డాడు. పొడిబారిన పిచ్‌పై బంతిని తిప్పడానికి ప్రత్యర్థి స్పిన్నర్లు ఇబ్బందులు పడుతుంటే.. మన వాడు బౌండ్రీలతో పండుగ చేసుకున్నాడు. ఈ క్రమంలో 204 బంతుల్లో శతకం పూర్తి చేసుకున్న మయాంక్.. మరో 154 బంతుల్లో డబుల్ సెంచరీ మార్క్ దాటాడు.

**4** తొలి సెంచరీనే డబుల్ సెంచరీగా మలిచిన నాలుగో భారత బ్యాట్స్‌మన్ మయాంక్.

**317** టెస్టు క్రికెట్‌లో దక్షిణాఫ్రికాపై భారత్‌కు ఏ వికెట్‌కైనా ఇదే అత్యధిక పరుగుల భాగస్వామ్యం.

### స్కోరు బోర్డు

**భారత్ తొలి ఇన్నింగ్స్:** మయాంక్ (సి) పీట్ (బి) ఎల్గర్ 215, రోహిత్ (స్టంప్డ్) డికాక్ (బి) కేశవ్ 176, పుజారా (బి) ఫిలాండర్ 6, కోహ్లీ (సి అండ్ బి) ముత్తుస్వామి 20, రహానే (సి) బవుమా (బి) కేశవ్ 15, జడేజా (నాటౌట్) 30, విహారి (సి) ఎల్గర్ (బి) కేశవ్ 10, సాహా (సి) ముత్తుస్వామి (బి) పీట్ 21, అశ్విన్ (నాటౌట్) 1, **ఎక్స్‌ట్రాలు:** 8 **మొత్తం:** 502/7 డిక్లేర్డ్. **వికెట్ల పతనం:** 1-317, 2-324, 3-377, 4-431, 5-436, 6-457, 7-494, **బౌలింగ్:** ఫిలాండర్ 22-4-68-1, రబాడ 24-7-66-0, కేశవ్ మహరాజ్ 55-6-189-3, పీట్ 19-1-107-1, ముత్తుస్వామి 15-1-63-1, ఎల్గర్ 1-0-4-1.

**దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్:** ఎల్గర్ (నాటౌట్) 27, మార్క్‌రమ్ (బి) అశ్విన్ 5, డిబ్రుయన్ (సి) సాహా (బి) అశ్విన్ 4, పీట్ (బి) జడేజా 0, బవుమా (నాటౌట్) 2, **ఎక్స్‌ట్రాలు:** 1, **మొత్తం:** 39/3. **వికెట్ల పతనం:** 1-14, 2-31, 3-34, **బౌలింగ్:** ఇషాంత్ 2-0-8-0, షమీ 2-2-0-0, అశ్విన్ 8-4-9-2, జడేజా 8-1-21-1.

## అజేయ భారత్

**న్యూఢిల్లీ:** భారత పురుషుల హాకీ జట్టు జైత్రయాత్ర కొనసాగుతున్నది. బెల్జియం పర్యటనలో ఓటమి ఎరుగకుండా దుమ్మురేపుతున్న భారత్.. గురువారం ఆంట్వెర్ప్‌లో జరిగిన ఫైనల్లో 5-1తో ప్రపంచ చాంపియన్ బెల్జియంను చిత్తుచేసింది. సిమ్రన్‌జీత్ సింగ్ (7వ ని.లో), లలిత్ ఉపాధ్యాయ్ (35వ ని.లో), వివేక్ సాగర్ (36వ ని.లో), హర్మన్‌ప్రీత్ సింగ్ (42వ ని.లో), రమణ్‌దీప్ (43వ ని.లో) ఒక్కో గోల్ చేసి విజయంలో తమవంతు పాత్ర పోషించారు. బెల్జియం తరపున హెండ్రిక్ (39వ ని.లో) ఏకైక గోల్ చేశాడు.

## టైటాన్స్‌కు మరో ఓటమి

**పంచకుల (హర్యానా):** ప్రొ కబడ్డీ లీగ్‌లో తెలుగు టైటాన్స్ రాత మారడం లేదు. ఒకటీ అరా విజయాలు తప్ప నిలకడగా రాణించలేకపోతున్న టైటాన్స్ మరో ఓటమి మూటగట్టుకుంది. గురువారం జరిగిన మ్యాచ్‌లో తెలుగు జట్టు 50-53తో పుణెరి పల్టాన్ చేతిలో పరాజయం పాలైంది. రాకేశ్ గౌడ (17 పాయింట్లు), ఫర్హద్ (10 పాయింట్లు) సూపర్-10లతో ఆకట్టుకోగా.. సిద్ధార్థ్ దేశాయ్ (3 పాయింట్లు) పెద్దగా విఫలమయ్యాడు. ప్రత్యర్థి జట్టులో మన్‌జీత్ (12 పాయింట్లు), సుశాంత్ (11 పాయింట్లు) రాణించారు.

## ఫైనల్లో దేదీప్య



దేదీప్య

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ ఆట ప్రతినిధి:** ఫెనెస్టా జాతీయ మహిళల టెన్నిస్ టోర్నీలో రాష్ట్ర యువ ప్లేయర్ సాయి దేదీప్య సత్తా చాటింది. గురువారం జరిగిన మహిళల డబుల్స్‌లో దేదీప్య, సారా యాదవ్ జోడీ 6-3, 3-6, 10-6 తేడాతో అనూష కొండవీటి(ఆంధ్రప్రదేశ్), దక్షత (మహారాష్ట్ర) ద్వయంపై విజయం సాధించి ఫైనల్లో ప్రవేశించింది.

## భారత్ మూడో విజయం

**సూరత్:** సొంతగడ్డపై భారత స్పిన్నర్ల హవా కొనసాగుతున్నది. దీప్తి శర్మ (2/19), రాధా యాదవ్ (3/23) ధాటికి దక్షిణాఫ్రికా మహిళల జట్టు 98 పరుగులకే పరిమితమైతే.. సునాయస లక్ష్య ఛేదనలో హర్మన్‌ప్రీత్ కౌర్ (34; 4 ఫోర్లు) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకోవడంతో భారత్ 5 వికెట్ల తేడాతో జయభేరి మోగించింది. గురువారం ఇక్కడ జరిగిన ఐదో టీ20లో తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 8 వికెట్లకు 98 పరుగులు చేసింది. అనంతరం లక్ష్యఛేదనలో భారత్ 17.1 ఓవర్లలో 5 వికెట్లకు 99 పరుగులు చేసి నెగ్గింది. ఇరు జట్ల మధ్య చివరి టీ20 శుక్రవారం ఇక్కడే జరుగనుంది.

# వాణిజ్య

# హెచ్‌డీఐఎల్ ప్రమోటర్లు అరెస్టు

### పీఎంసీ బ్యాంక్ కేసులో అదుపులోకి తీసుకున్న ముంబై ఆర్థిక నేరాల విభాగం పోలీసులు

### రూ.3,500 కోట్ల ఆస్తులు జప్తు • రూ.6,500 కోట్లు ఎగనామం



రాకేశ్ కుమార్ వాధవాన్



సరంగ్ వాధవాన్




**న్యూఢిల్లీ, అక్టోబర్ 3:** పంజాబ్ అండ్ మహారాష్ట్ర సహకార బ్యాంక్ (పీఎంసీ) కేసులో అరెస్టులు మొదలైయ్యాయి. బ్యాంక్ సంక్షోభానికి మూల కారణంగా భావిస్తున్న నిర్మాణ రంగ సంస్థ హెచ్‌డీఐఎల్ ప్రమోటర్లను ముంబై ఆర్థిక నేరాల విభాగం (ఈవోడబ్ల్యూ) పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రాకేశ్ కుమార్ వాధవాన్, ఆయన కుమారుడు, మేనేజింగ్ డైరెక్టర్ సరంగ్ వాధవాన్‌లను అరెస్టు చేసిన పోలీసులు.. రూ.3,500 కోట్ల విలువైన ఆస్తులనూ జప్తు చేశారు. వాధవాన్‌లతోపాటు 17మందిపై పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. సోమవారం బ్యాంక్ మాజీ మేనేజ్‌మెంట్, హెచ్‌డీఐఎల్ డైరెక్టర్లపై ముంబై పోలీసులు కేసు నమోదు చేయగా, ఓ ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) కూడా నియమించిన సంగతీ విదితమే. పీఎంసీ బ్యాంక్ నుంచి హెచ్‌డీఐఎల్ గ్రూప్, దాని అనుబంధ సంస్థలు మొత్తం 44 రుణాలు తీసుకున్నాయి. గత నెల 19 నాటికి వీటి విలువ రూ.6,500 కోట్లుగా ఉన్నది. బ్యాంక్ మొత్తం రుణాల్లో (రూ.8,880 కోట్లు) ఇది దాదాపు 73 శాతానికి సమానం. అయితే హెచ్‌డీఐఎల్ రుణాలు మొండి బకాయిలు (నిరర్థక ఆస్తులు లేదా ఎన్‌పీఏ)గా మారుతున్నా.. పీఎంసీ బ్యాంక్ పెద్దలు కొత్త రుణాలను ఇస్తూ పోయారని, దీనివల్ల బ్యాంక్‌కు గడిచిన 11 ఏండ్లలో రూ.4,355 కోట్ల నష్టం వాటిల్లిందని పోలీసుల ఎఫ్ఐఆర్ ఆధారంగా తెలుస్తున్నది. కాగా, తీసుకున్న రుణాలకు రెట్టింపు స్థాయిలో పూచీకత్తు పెట్టామని హెచ్‌డీఐఎల్ అంటున్నది. ఈ వ్యవహారంలో సస్పెండైన బ్యాంక్ ఎండీ జాయ్ థామస్ సైతం దీన్ని ధ్రువీకరిస్తున్నారు. అందుకే తాము ఆర్బీఐకి మొండి బకాయిలుగా హెచ్‌డీఐఎల్ రుణాలను చూపలేదనీ అంటున్నారు. పైగా హెచ్‌డీఐఎల్‌తో దశాబ్దాల తరబడి బ్యాంక్‌కు అనుబంధం ఉన్నదని, పరపతి దెబ్బతినకుండా జాగ్రత్త పడ్డామే తప్ప, బ్యాంక్‌కు నష్టం చేకూర్చలేదని వాదిస్తున్నారు. అంతేగాక బోర్డు సభ్యులకు తెలియకుండా హెచ్‌డీఐఎల్‌కు రుణాలిచ్చామని అంగీకరిస్తూ ఆర్బీఐకి ఓ లేఖ కూడా థామస్ రాసినట్లు తెలుస్తున్నది. అయితే హెచ్‌డీఐఎల్ కోసం బ్యాంక్ 21 వేలకు పైగా నకిలీ ఖాతాలను సృష్టించిందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) విచారణలో తేలింది. నిబంధనల ఉల్లంఘన, నియంత్రణ లోపాల కారణంగా బ్యాంక్‌పై ఆంక్షలు విధించినది తెలిసిందే. ఆరు నెలలపాటు ఖాతాదారులు రూ.10 వేలకు మించి నగదు ఉపసంహరణ చేసుకోవద్దని స్పష్టం చేసిన ఆర్బీఐ.. శాఖల విస్తరణ, కొత్త రుణాల మంజూరు, డిపాజిట్ల సేకరణ తదితర బ్యాంకింగ్ కార్యకలాపాలనూ నిషేధించింది. ప్రస్తుతం హెచ్‌డీఐఎల్.. కుర్లా, నాహుర్, ములండ్, పల్ఘర్‌లలో వివిధ ప్రాజెక్టులను నిర్వహిస్తున్నది. 86.22 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఓ రెసిడెన్షియల్ ప్రాజెక్టు నిర్మాణ దశలో ఉన్నది. గత ఆర్థిక సంవత్సరం (2018-19) వార్షిక నివేదిక ప్రకారం ఈ సంస్థకు దాదాపు 193 మిలియన్ చదరపు అడుగుల మేర భూములున్నట్లు సమాచారం. ఇందులో 90 శాతం ముంబై మెట్రోపాలిటన్ రీజియన్‌లోనే ఉన్నాయి.

### రూ.25 వేలు తీసుకోవచ్చు

పీఎంసీ బ్యాంక్ ఖాతాదారులకు గొప్ప ఊరట లభించింది. నగదు ఉపసంహరణ పరిమితిని రూ.25 వేలకు పెంచుతున్నట్లు ఆర్బీఐ గురువారం ప్రకటించింది. ఇంతకుముందు రూ.10 వేలుగానే ఉన్న విషయం తెలిసిందే. 'బ్యాంక్ ద్రవ్య పరిస్థితులను సమీక్షించాం. నగదు ఉపసంహరణలపై ఉన్న పరిమితులను కాస్త సడలించాలని నిర్ణయించాం. రూ.10 వేల నుంచి రూ.25 వేలకు పెంచాం' అని ఓ ప్రకటనలో ఆర్బీఐ తెలియజేసింది. దీంతో బ్యాంక్ కస్టమర్లలో 70 శాతం మందికి ఉపశమనం లభించినట్లైంది. ముఖ్యంగా పండుగకు ముందు ఖాతాదారులకు లాభించింది. గత నెల 23న పీఎంసీ బ్యాంక్‌పై ఆర్బీఐ ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. తొలుత రూ.వెయ్యికి మించి తీసుకోరాదన్న ఆర్బీఐ.. ఆ తర్వాత దాన్ని రూ.10 వేలకు పెంచింది. మహారాష్ట్ర, న్యూఢిల్లీ, కర్నాటక, గోవా, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్‌ల్లో ఈ బ్యాంక్‌కు 137 శాఖలున్నాయి.

## హ్యాప్పీ మొబైల్స్ పండుగ ధమాకా




**హైదరాబాద్, అక్టోబర్ 3:** మల్టీబ్రాండ్ మొబైల్ రిటైల్ సంస్థ హ్యాప్పీ.. పండుగ ధమాకా ఆఫర్‌ను ప్రకటించింది. ఈ నెల 29 వరకు అమలులో ఉండనున్న ఈ ధమాకా ఆఫర్ కింద రూ.5 కోట్ల విలువైన బహుమతులను అందచేస్తున్నట్లు కంపెనీ చైర్మన్, ఎండీ కృష్ణ పవన్ తెలిపారు. ఆన్‌లైన్లో లభించే మొబైళ్ల కంటే తక్కువ ధరకు తమ రిటైల్ అవుట్‌లెట్లలో లభించనున్నాయని, హెచ్‌డీఎఫ్‌సీ కార్డు ద్వారా కొనుగోళ్లపై 20 శాతం, ఐసీఐసీఐ కార్డుపై 5 శాతం క్యాష్‌బ్యాక్ లభించనున్నది. వీటితోపాటు రూ.399కే డ్యూయల్ కెమెరా ఫోన్, రూ.9,999 విలువగల మొబైల్‌పై రూ.8,549 విలువైన మైక్రోమ్యాక్స్ ఎల్ఈడీ టీవీ, రూ.13,990 ధర కలిగిన వివో వై95పై రూ.7,900 విలువ కలిగిన క్రాంప్టన్ కూలర్, రూ.9,999 ధర కలిగిన రెడ్మీ వై2 మొబైల్‌పై రూ.3,200 విలువ గల ఎవ్రీడే టేబుల్ ఫ్యాన్‌ను ఉచితంగా అందిస్తున్నది. అలాగే సామ్‌సంగ్ నోట్‌పై రూ.6 వేల క్యాష్‌బ్యాక్, ఒప్పో రెనో2పై 10 శాతం క్యాష్‌బ్యాక్, రూ.1,799 విలువైన ఫోన్‌పై అంతే విలువైన పెడెస్టల్ ఫ్యాన్, రూ.1,499 ఫోన్‌పై బజాజ్ ఫ్యాన్, సామ్‌సంగ్ ఏ6 ప్లస్‌పై 48 శాతం డిస్కౌంట్, ఐఫోన్ 11 ప్రోపై రూ.7 వేల క్యాష్‌బ్యాక్‌ను అందిస్తున్నది.

### రూ.39 వేల పైకి పసిడి

- రూ.348 పెరిగిన తులం ధర
- రూ.1,639 ఎగబాకిన వెండి

**న్యూఢిల్లీ, అక్టోబర్ 3:** పసిడి ధరలు భగ్గుమన్నాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన డిమాండ్‌కు తోడు రూపాయి కరెన్సీ విలువ పతనమవడంతో బంగారం ధర మళ్లీ రూ.39 వేల మార్క్‌ను దాటింది. ఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన తులం పసిడి ధర రూ.348 అధికమై రూ.39,115కి చేరుకున్నది. బంగారంతోపాటు వెండి మరింత పరుగులు పెట్టింది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి లభించిన కొనుగోళ్ళ మద్దతుతో కిలో వెండి ఏకంగా రూ.1,630 అధికమై రూ.47,580 పలికింది. గ్లోబల్ మార్కెట్లో అతి విలువైన లోహాల ధరలు అధికమవడం, డాలర్‌తో పోలిస్తే కరెన్సీ విలువ భారీగా పడిపోవడంతో ధరలు పెరుగడానికి ప్రధాన కారణమని బులియన్ వర్గాలు వెల్లడించారు.

## స్వల్పంగా తగ్గిన పెట్రో ధరలు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 3:** గత పదిహేను రోజులుగా సామాన్యుడి జేబుకు చిల్లు లు పెట్టిన పెట్రో ధరలు ఎట్టకేలకు తగ్గుముఖం పట్టాయి. ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధరను 10 పైస లు తగ్గించడంతో ధర రూ.74.51కి చేరుకున్నది. పెట్రోల్‌తోపాటు లీటర్ డీజిల్ ధరను 6 పైసలు కోత విధించడంతో రూ.67.43 వద్ద ముగిసింది. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు విధిస్తున్న వ్యాట్, ఇతర పన్నుల ఆధారంగా ధరలు మరింత తగ్గనున్నాయి. హైదరాబాద్‌లో లీటర్ పెట్రోల్ 11 పైసలు తగ్గి రూ.79.14 వద్ద నిలిచింది. అలాగే డీజిల్ ధర 7 పైసలు తగ్గి రూ.73.44 వద్దకు చేరింది.

## 'సహకారం'పై ఉన్నత కమిటీ భేటీ

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** సహకార వ్యవస్థను బలోపేతం చేయడంపై అధ్యయనం కోసం ఏర్పాటు చేసిన ఏడుగురు సభ్యుల ఉన్నత స్థాయి కమిటీ మొదటి సమావేశం గురువారం హైదరాబాద్‌లో జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర సహకార అత్యున్నత బ్యాంకు (టెస్కాబ్) అధ్యక్షుడు కొండూరు రవీందర్ రావు, కన్వీనర్ డాక్టర్ నేతి మురళీధర్ పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ సూచనలు, నియమ నిబంధనలు, తదుపరి కార్యాచరణపై చర్చించారు. కమిటీకి సలహాలు, సూచనలు ఇవ్వాలనుకునేవారు కమిటీ నియమ నిబంధనలకు లోబడి sccscommittee< \@>tscab.orgకి ఈ-మెయిల్ ద్వారా ఈ నెల 20లోగా అందజేయాలన్నారు. సందేహాల నివృత్తి కోసం 9848024746 నెంబర్‌ను సంప్రదించవచ్చన్నారు.

## కరుణించు తల్లీ..

**నమస్తేతెలంగాణ నెట్‌వర్క్:** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఐదోరోజైన గురువారం వరంగల్‌లోని శ్రీ భద్రకాళి అమ్మవారిని శ్రీలలితా మహా త్రిపురసుందరీ దేవిగా అలంకరించారు. అలంపూర్‌లోని జోగుళాంబ అమ్మవారిని, బాసర సరస్వతీ అమ్మవారిని, భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం ముక్తీశ్వర స్వామి దేవస్థానంలోని పార్వతి, మహా సరస్వతి అమ్మవార్లను స్కంధమాత రూపంలో అలంకరించారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ ఆవరణలోని శ్రీలక్ష్మీతాయారు అమ్మవారు శ్రీధాన్యలక్ష్మిగా దర్శనమిచ్చారు.



శ్రీలలితా మహా త్రిపురసుందరీ అలంకరణలో భద్రకాళి





స్కంధమాత అలంకరణలో జోగుళాంబదేవీ, బాసరలో సరస్వతీ అమ్మవారు



శ్రీధాన్యలక్ష్మిగా
భద్రాద్రి శ్రీలక్ష్మీతాయారు అమ్మవారు

నేడు పాలమూరులో

## మహాబతుకమ్మ వేడుకలు

**మహబూబ్‌నగర్, నమస్తేతెలంగాణ:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న బతుకమ్మ సంబురాల్లో భాగంగా శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్‌బండ్‌పై మహాబతుకమ్మ వేడుకలను నిర్వహించనున్నారు. దాదాపు 20 వేల మంది మహిళలు పాల్గొనేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. పట్టణంలోని రెండు వార్డులకో సర్కిల్‌ను ఏర్పాటు చేసి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో క్లాక్‌టవర్ నుంచి బతుకమ్మ శకటంతో వెయ్యిమంది కళాకారులచే ర్యాలీ నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారు. ఈ ర్యాలీ అశోక్ టాకీస్ చౌరస్తా నుంచి మినీ ట్యాంక్‌బండ్ వరకు చేరుకుని విద్యుత్ కాంతుల్లో కన్నుల పండువగా బతుకమ్మ వేడుకలను నిర్వహించనున్నారు.





గురువారం సిద్దిపేట జిల్లా లక్ష్మక్కపల్లిలో మాట్లాడుతున్న మంత్రి ఈటల రాజేందర్

## రాష్ట్రంలో ప్రపంచస్థాయి విద్యా ప్రమాణాలు

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఈటెల

**ములుగు:** రాష్ట్రంలో విద్యార్థులకు ప్రభుత్వం ప్రపంచ స్థాయి విద్యా ప్రమాణాలను అందిస్తున్నదని వైద్య ఆరోగ్య శాఖమంత్రి ఈటల రాజేందర్ అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా ములుగు మండలం లక్ష్మక్కపల్లిలోని ఆర్వీఎం దవాఖాన, వైద్య కళాశాలలో అత్యాధునిక ల్యాబోరేటరీని ఆయన ప్రారంభించారు. అనంతరం మంత్రి ఈటల మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రపంచ స్థాయి వైద్యం ప్రజలకు అందుతున్నదన్నారు. మెరుగైన వైద్య సేవలందించి నిమ్స్, గాంధీ తరహాలో పేరు ప్రఖ్యాతలు సాధించాలని ఆర్వీఎం నిర్వాహకులకు సూచించారు. బంగారు తెలంగాణ సాధించాలంటే అందుకు ఆరోగ్యవంతమైన తెలంగాణ అవసరమని, అందుకోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్వీఎం దవాఖాన, మెడికల్ కళాశాల చైర్మన్ డాక్టర్ యాకయ్య, డైరెక్టర్లు కాలి ప్రసాద్, రాజేందర్, నరేష్, గోపీకృష్ణ, ఇన్‌స్టిట్యూట్ సీఈవో శ్రీనివాస్‌రావు, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహ్మద్ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం అవంతీపురం గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో రాష్ట్రస్థాయి క్రీడాపోటీలను మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం గురుకులాలను ఏర్పాటు చేసి ఆంగ్ల మాధ్యమంలో బోధన అందిస్తున్నదని గుత్తా చెప్పారు. - మిర్యాలగూడ రూరల్

# ఐదు జిల్లాల్లో భారీ వర్షం

మరో ఆరు జిల్లాల్లో ఓ మోస్తరు..
అత్యధికంగా భూత్పూరులో 8.8 సెం.మీ. నమోదు

**నమస్తే తెలంగాణ నెట్‌వర్క్:** రాష్ట్రంలో గురువారం 11 జిల్లాల్లో వర్షం కురిసింది. ఐదు జిల్లాల్లో భారీగా.. మరో ఆరు జిల్లాల్లో ఓ మోస్తరు వాన పడింది. మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూరు మండలంలో అత్యధికంగా 8.8 సెం.మీ. వర్షపాతం నమోదైంది. పాలమూరు జిల్లాలో జడ్చర్ల, భూత్పూరు, దేవరకద్రలో భారీ వర్షం కురిసింది. జడ్చర్లలో మూడు సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. బాదేపల్లిలోని నల్లకుంట కట్ట తెగిపోవడంతో అభివృద్ధి చేస్తున్న పార్కులోకి వరద నీరు చేరింది. లోతట్టు ప్రాంతాల ఇండ్లల్లోకి వరద చేరింది. భూత్పూరు మండలంలోని శేరిపల్లి (హెచ్)లోని అనంతమ్మ చెరువు, అన్నాసాగర్‌లోని పాపకుంట, మోతుకు కుంట చెరువులు మత్తడి దుంకాయి. రావులపల్లి వాగు వంతెనపైనుంచి పారింది. అత్యధికంగా భూత్పూరు మండలంలో 8.8 సెం. మీ., దేవరకద్ర మండలంలో ఆరు సెం.మీ. వర్షపాతం నమోదైంది.

**వనపర్తి జిల్లాల్లో పొంగిన వాగులు**

వనపర్తి జిల్లాలోని పలు మండలాల్లో భారీ వర్షం కురిసింది. పిల్లివాగు, వాలాద్రివాగులు పారాయి. ఖిల్లాఘణపురం బ్రాంచ్ కెనాల్ ద్వారా కాల్వలకు నీరు రావడంతో రైతులు ఆనందపడ్డారు. పెబ్బేర్ మండలంలో వర్షానికి వీధులు జలమయమయ్యాయి. పాన్‌గల్‌లో ఓ మోస్తరు వాన పడింది. అత్యధికంగా ఘణపురంలో 6.38 సెం.మీ వర్షపాతం నమోదైంది. నాగర్‌కర్నూల్ జిల్లాలో భారీ వర్షం కురిసింది. జిల్లాలో చాలాచెరువు, కుంటలు నిండుకుండల్లా మారాయి. జిల్లాలో అత్యధికంగా కొల్లాపూర్ మండలంలో 7.22 సెం.మీ వర్షపాతం నమోదైంది. జోగుళాంబ గద్వాల జిల్లాలో ఓ మోస్తరు వాన పడింది. గద్వాల, ఉండవెల్లి, ఇటిక్యాల, మానవపాడు, అయిజ మండలాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షం కురిసింది. గద్వాల మండలంలో అత్యధికంగా 3.81 సెం.మీ వర్షపాతం నమోదైంది.



మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నేతాజీ చౌరస్తా రహదారిపై మోకాళ్లలోతుకు చేరుకున్న వరద

**సూర్యాపేటలో గంటపాటు వర్షం**

సూర్యాపేటలో గంటపాటు వర్షం కురిసింది. ఆత్మకూరు(ఎస్), చివ్వెంల, పెన్‌పహాడ్, కోదాడ, మునగాల, గరిడేపల్లి, నేరేడుచర్ల, పెన్‌పహాడ్ మండలాల్లో ఓ మోస్తరు, మిగతా మండలాల్లో ఈదురుగాలులతోపాటు చిరుజల్లులు పడ్డాయి. నల్లగొండ జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. జిల్లాకేంద్రంతోపాటు పెద్దవూర, తిప్పర్తి, చండూరు, మునుగోడు మండలాల్లో ఓ మోస్తరు వాన కురిసింది. కట్టంగూర్, కేతేపల్లి, శాలిగౌరారం మండలాల్లో చిరుజల్లులు పడ్డాయి. సూర్యాపేట జిల్లావ్యాప్తంగా పలుచోట్ల ఓ మోస్తరు వర్షం కురిసింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో భారీ వర్షం కురిసింది. భువనగిరి పట్టణ, మండలంలతోపాటు ఆత్మకూరు(ఎం), గుండాల మండల కేంద్రాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. మోటకొండూరు, యాదగిరిగుట్ట, రాజాపేట, వలిగొండ, బీబీనగర్, భూదాన్‌పోచంపల్లి తదితర మండలాల్లో చిరుజల్లులు పడ్డాయి.

**కూసుమంచిలో జోరువాన**

ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలో సాయంత్రం గంటపాటు వర్షం కురిసింది. గాలికి కూసుమంచి పోలీస్‌స్టేషన్ సమీపంలో స్తంభం కూలిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. కూసుమంచిలో ఒక సెం.మీ వర్షపాతం రికార్డయింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకేంద్రంతోపాటు కొత్తగూడెం, సుజాత నగర్, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, చంద్రుగొండ, పాల్వంచ తదితర మండలాల్లో మధ్యాహ్నం అరగంట సేపు వర్షం పడింది. కొత్తగూడెంలో 2 సెం.మీ. వర్షపాతం నమోదైంది. వరంగల్ అర్బన్ జిల్లాలో ఓ మోస్తరు వర్షం కురిసింది. వరంగల్ ట్రైసిటీతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా వర్షం పడింది. సిద్దిపేట జిల్లాలోని పలు చోట్ల చిరుజల్లులు పడ్డాయి.

### హైదరాబాద్‌లో భారీ వర్షం

**హైదరాబాద్ సిటీబ్యూరో నమస్తే తెలంగాణ:** దక్షిణ తమిళనాడు, వాయవ్య బెంగాల్‌లో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ద్రోణులకు తోడు క్యూములోనింబస్ మేఘాలు ఏర్పడటంతో గురువారం గ్రేటర్‌లోని పలుచోట్ల ఓ మోస్తరు నుంచి భారీ వర్షం, మరికొన్నిచోట్ల తేలికపాటి నుంచి చిరుజల్లులు కురిశాయి. హయత్‌నగర్, వనస్థలిపురం, సరూర్‌నగర్, కుత్బుల్లాపూర్, అల్వాల్, బాలానగర్, కూకట్‌పల్లి, సైదాబాద్, ముషీరాబాద్, షేక్‌పేట, హిమాయత్‌నగర్, సికింద్రాబాద్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఖైరతాబాద్, అమీర్‌పేట, పంజాగుట్ట, నాంపల్లి, అబిడ్స్ తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది.

**వచ్చే 24గంటల్లో వర్ష సూచన**

అధిక ఉష్ణోగ్రతలు, ద్రోణుల ప్రభావంతో వచ్చే 24 గంటల్లో గ్రేటర్ హైదరాబాద్‌లోని పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశాలున్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. గురువారం గ్రేటర్‌లోని హయత్‌నగర్‌లో అత్యధికంగా 4.4 సెం.మీ., సరూర్‌నగర్‌లో 2.6 సెం.మీ., కుత్బుల్లాపూర్‌లో 2.6 సెం.మీ., అల్వాల్‌లో 2.5 సెం.మీ., ఓల్డ్ బోయిన్‌పల్లిలో 2.2 సెం.మీ. వర్షపాతం నమోదైంది.



హైదరాబాద్‌లోని బేగంపేటలో కురుస్తున్న వర్షం



ఉప్పొంగిన వనపర్తి జిల్లాలోని వాలాద్రి వాగు

## బతుకమ్మకు విశ్వఖ్యాతి కవిత ఘనతే

■ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి



**నిజామాబాద్, నమస్తే తెలంగాణ ప్రతినిధి:** బతుకమ్మ పండుగ గొప్పతనాన్ని ఖండాంతరాలకు చాటిన ఘనత తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవితదేనని రాష్ట్ర శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. బతుకమ్మ సంబురాలు నిర్వహిస్తున్న తెలంగాణ జాగృతికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. గురువారం హైదరాబాద్‌లో ప్రత్యేక వీడియో సందేశాన్ని ఆయన విడుదలచేశారు. తెలంగాణ మలిదశ ఉద్యమ సమయంలో బతుకమ్మ పండుగను నిర్వహించి.. తెలంగాణ జాగృతి వేదికగా మహిళల్లో ఉద్యమకాంక్షను రగిలించారని తెలిపారు. నాటినుంచి నేటివరకు తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో దేశ విదేశాల్లో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకోవడం గొప్ప విషయమని పేర్కొన్నారు.

## ఏసీబీ వలలో తుర్కయాంజాల్ వీఆర్వో

■ మ్యుటేషన్ కోసం రూ.లక్ష డిమాండ్
■ రూ.50 వేలు తీసుకుంటుండగా పట్టివేత

**హయత్‌నగర్:** రైతు నుంచి లంచం తీసుకొంటూ రంగారెడ్డి జిల్లా తుర్కయాంజాల్ వీఆర్వో శంకర్ గురువారం ఏసీబీకి చిక్కాడు. గుర్రంగూడ గ్రామానికి చెందిన ముత్యంరెడ్డి తుర్కయాంజాల్ పరిధి సర్వే నంబర్లు 110,111,113,114,115 లలో 1.29 ఎకరాల భూమిని రెండు నెలల కింద కొనుగోలు చేసి మ్యుటేషన్ కోసం రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకొన్నారు. రికార్డుల్లో ఆస్తి మార్పిడి చేసేందుకు వీఆర్వో శంకర్ రూ.లక్ష డిమాండ్‌చేశాడు. చివరికి రూ.70వేలు అడిగాడు. విసిగిపోయిన బాధితుడు పది రోజుల కింద ఏసీబీని ఆశ్రయించారు. అధికారుల సూచనమేరకు వీఆర్వోకు రూ.70 వేలు ఇచ్చేందుకు ముత్యంరెడ్డి అంగీకరించారు. ముందుగా రూ.50 వేలు ఇస్తానని, మిగతావి తర్వాత ఇస్తానని తెలిపారు. గురువారం తుర్కయాంజాల్‌లోని రెవెన్యూ కార్యాలయంలో బాధితుడి నుంచి వీఆర్వో రూ.50 వేలు తీసుకొంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొన్నారు. నగదును స్వాధీనం చేసుకొని శంకర్‌ను అరెస్టుచేశారు. ఏసీబీ కోర్టులో హాజరు పరుస్తామని, అనంతరం చంచల్‌గూడ జైలుకు తరలిస్తామని ఏసీబీ డీఎస్పీ సూర్యనారాయణ తెలిపారు.



పట్టుబడిన వీఆర్‌ఓ శంకర్

## మోస్తరుగా ఇన్‌ఫ్లోలు

■ ఆల్మట్టి, నారాయణపుర, తుంగభద్ర, జూరాల, శ్రీశైలం నుంచి తగ్గిన వరద
■ సాగర్ క్రస్ట్‌గేట్ల మూసివేత
■ శ్రీరాంసాగర్‌కు స్వల్ప ఇన్‌ఫ్లో
■ భద్రాచలం వద్ద తగ్గిన గోదావరి

**హైదరాబాద్/జోగుళాంబ గద్వాల జిల్లా ప్రతినిధి/నాగర్‌కర్నూల్ ప్రతినిధి/నందికొండ/సూర్యాపేట రూరల్/మెండోరా/ మహదేవపూర్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ:** కృష్ణా ప్రాజెక్టులకు వరద ఓ మోస్తరుగా కొనసాగుతున్నది. ఎగువన ఆల్మట్టికి వరద తగ్గుముఖం పట్టడంతో దిగువన పులిచింతల వరకు ఇన్‌ఫ్లోలు బాగా తగ్గాయి. అటు ఉజ్జయిని, ఇటు తుంగభద్ర నుంచి కూడా క్రమంగా వరద తగ్గుతున్నది. ఈ క్రమంలో శ్రీశైలం జలాశయానికి ఇన్‌ఫ్లో 43 వేల క్యూసెక్కుల పైచిలుకుకు పడిపోయింది. సాగర్‌కు 80 వేలపైచిలుకు క్యూసెక్కుల వరద వస్తుండగా.. అవుట్‌ఫ్లో కూడా అంతేమేర కొనసాగుతున్నది. నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రస్ట్‌గేట్లను గురువారం సాయంత్రం ఎన్నెస్పీ అధికారులు పూర్తిగా మూసివేశారు. ఉదయం నుంచి రెండు క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేయగా.. శ్రీశైలం నుంచి వస్తున్న ఇన్‌ఫ్లో తగ్గడంతో సాగర్ గేట్లను మూసివేశారు. పులిచింతల వద్ద ఇన్‌ఫ్లో 50 వేల పైచిలుకుగా ఉన్నది.

**మూసీ నాలుగు గేట్ల నుంచి నీటివిడుదల**

సూర్యాపేట మండలంలోని మూసీకి పైనుంచి వరద ఎక్కువ కావడంతో గురువారం ప్రాజెక్టు నాలుగు గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు నీటి సామర్థ్యం 4.46 టీఎంసీలకు(645అడుగులు)గాను, ప్రస్తుతం 4.42 టీఎంసీలు(644.85 అడుగులు) ఉన్నది. ఇన్‌ఫ్లో 2,100 క్యూసెక్కులు వస్తుండగా.. మూడు వేల క్యూసెక్కులు అవుట్‌ఫ్లో కొనసాగుతున్నది.

**గోదావరి బేసిన్‌లో పెరిగిన వరద**

గోదావరి బేసిన్‌లో వరద పెరిగింది. పేరూరు దగ్గర 5.80లక్షల పైచిలుకు క్యూసెక్కుల వరద కొనసాగుతున్నది. నిజామాబాద్ జిల్లా మెండోరా మండలంలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌లోకి నాలుగువేల పైచిలుకు క్యూసెక్కులుగా ఇన్‌ఫ్లో స్థిరంగా కొనసాగుతున్నది. శ్రీరాజరాజేశ్వర జలాశయానికి వరద మళ్లీ పెరిగింది. లోయర్ మానేరుకు 3,888 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతుండగా.. 24.07 టీఎంసీల పూర్తిస్థాయి సామర్థ్యం ఉన్న ఎల్‌ఎండీ ప్రస్తుతం 19.42 టీఎంసీల నిల్వకు చేరుకున్నది. కడెంకు 754 క్యూసెక్కుల స్వల్ప వరద వస్తుండగా.. ఎల్లంపల్లికి 13 వేల క్యూసెక్కులకుపైగా వస్తున్న వరదను.. ఆ మేరకు దిగువకు వదులుతున్నారు. భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని లక్ష్మీ బరాజ్‌లో గురువారం 35 గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదిలారు. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 26 అడుగుల వద్ద నిలకడగా ఉండి ఆ తర్వాత పెరుగుతూ వస్తున్నది. తాలిపేరు ప్రాజెక్టుకు వరద పోటెత్తడంతో ఒక గేటు ద్వారా దిగువకు నీటిని విడుదలచేశారు. పాల్వంచ మండలంలోని కిన్నెరసాని రిజర్వాయర్‌కు వరద వస్తున్నది.

## తాసిల్దార్ ఆత్మహత్య

ఇంట్లో ఉరేసుకున్న నిజామాబాద్ రూరల్ తాసిల్దార్ జ్వాలగిరిరావు



జ్వాలాగిరిరావు

**నిజామాబాద్ క్రైం:** నిజామాబాద్ రూరల్ తాసిల్దార్ జ్వాలగిరిరావు (54) గురువారం ఉదయం ఆత్మహత్యకు పాల్పడ్డారు. నల్లగొండ జిల్లా రాయగిరి మండలానికి చెందిన జ్వాలగిరిరావు ఏడాది క్రితం నిజామాబాద్ రూరల్ తాసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. జిల్లా కేంద్రంలోని పాంగ్రా పరిధిలోని బ్యాంకు కాలనీలో ఇల్లు అద్దెకు తీసుకొని ఉంటున్నారు. బుధవారం రాత్రి 9 గంటల సమయంలో డ్రైవర్ ప్రవీణ్ తాసిల్దార్‌ను ఇంటి వద్ద దింపి వెళ్లాడు. గురువారం ఉదయం ఇంట్లో పనిచేసేందుకు వచ్చిన శ్రీధర్ అనే వ్యక్తి డోర్ కొట్టగా ఎంతకీ తెరువలేదు. కొద్దిసేపటికి తాసిల్దార్ వాహన డ్రైవర్ ప్రవీణ్ వచ్చి పిలిచినా లోపలినుంచి చడీ చప్పుడు లేకపోవడంతో ఆయన రెవెన్యూ అధికారులతోపాటు పోలీసులకు సమాచారం అందించాడు. వెంటనే నిజామాబాద్ ఏసీపీ శ్రీనివాస్ కుమార్, నాలుగో టౌన్ ఎస్సై లక్ష్మయ్య ఘటనా స్థలానికి చేరుకుని ఇంటి తలుపులను తెరిపించారు. లోపలికి వెళ్లి చూడగా జ్వాలాగిరిరావు బెడ్‌రూంలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని విగతజీవిగా వేళాడుతూ కనిపించాడు. విషయం తెలియగానే హైదరాబాద్‌లో ఉన్న ఆయన భార్య శ్రీదేవి హుటాహుటిన నిజామాబాద్‌కు చేరుకొని కన్నీటి పర్యంతమయ్యారు. ఆయనకు ఆత్మహత్య చేసుకొనేంతగా ఇబ్బందులేమీ లేవని ఆమె రోదిస్తూ తెలిపారు. జ్వాలాగిరిరావుకు భార్య శ్రీదేవి, ఇద్దరు కుమారులు ఉన్నారు. తాసిల్దార్ భార్య ఫిర్యాదుతో నగర నాలుగో టౌన్ ఎస్సై లక్ష్మయ్య కేసు దర్యాప్తు చేస్తున్నారు.

**రెవెన్యూ ఉద్యోగ సంఘాల సంతాపం**

**హైదరాబాద్, నమస్తేతెలంగాణ:** తాసిల్దార్ జ్వాలగిరిరావు ఆత్మహత్య చేసుకోవడంపై తెలంగాణ డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షుడు వీ లచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేశ్ రాథోడ్, తాసీల్దార్ల సంఘం అధ్యక్షుడు రాములు, ప్రధాన కార్యదర్శి ఏవీ భాస్కర్, తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వంగా రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కే గౌతమ్ కుమార్ వేర్వేరు ప్రకటనల్లో సంతాపం తెలిపారు.

## భర్తను కడతేర్చిన భార్య

రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లిలో ఆలస్యంగా వెలుగులోకి..

**వేములవాడ, నమస్తేతెలంగాణ:** తనను అనుమానిస్తున్నాడనే కారణంతో ఓ భార్య కట్టుకున్న భర్తనే కడతేర్చింది. ఈ ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం వేములవాడలో గురువారం ఆలస్యంగా వెలుగుచూసింది. పోలీసుల కథనం ప్రకారం.. రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లికి చెందిన మంచాల లక్ష్మణ్ (28)కు శాతారం గ్రామానికి చెందిన మౌనికకు పదేండ్ల క్రితం వివాహమైంది. వీరికి కుమారుడు, కూతురు ఉన్నారు. లక్ష్మణ్ ఉపాధి కోసం దుబాయ్ వెళ్లి గత జూన్‌లో తిరిగి వచ్చాడు. కాగా గత నెల 16న నుంచి లక్ష్మణ్ జాడ లేకుండా పోయాడు. లక్ష్మణ్ దుబాయ్ తిరిగి వెళ్లాడని భార్య మౌనిక సర్దిచెప్పింది. లక్ష్మణ్ గల్ఫ్‌కు వెళ్లలేదని తెలుసుకున్న ఆయన సోదరి చిలుక దేవవ్వ తన సోదరుడు కనిపించడం లేదని గతనెల 19న పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. ఇదిలావుతండగా.. సెప్టెంబర్ 21న వేములవాడ రూరల్ మండలం అగ్రహారం శివారులోని చంద్రగిరి గుట్టల్లో గుర్తుతెలియని మృతదేహాన్ని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారమిచ్చారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆ మృతదేహం లక్ష్మణ్‌దేనా? అన్న కోణంలో విచారణ ముమ్మరం చేశారు.

**గుట్టువిప్పిన కూతురు..**

ఇదిలావుంటే తన భర్త లక్ష్మణ్ కనిపించడం లేదంటూ భార్య మౌనిక సెప్టెంబర్ 27న వీర్నపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో లక్ష్మణ్ నాలుగేండ్ల కూతురిని విచారించిన పోలీసులు ఆ బాలిక అందించిన వివరాల ప్రకారం మౌనికను అదుపులోకి తీసుకున్నారు. ఆమె విచారించగా హత్య చేసినట్టు అంగీకరించినట్టు పోలీసులు తెలిపారు. గతనెల 16న రాజన్నను దర్శించుకుందామని వేములవాడకు తీసుకెళ్లింది. స్వామివారిని దర్శించుకున్న అనంతరం భర్తను నమ్మించి అగ్రహారం పరిధిలోని శ్రీ ఆభయాంజనేయ క్రషర్ వద్దకు తీసుకెళ్లి మరుసటి రోజైన 17న అతడిని బండతో కొట్టి హత్యచేసినట్టు పోలీసులు పేర్కొన్నారు. మృతదేహాన్ని ఎవరూ గుర్తించకుండా నిప్పు కూడా అంటించిందన్నారు. విషయం తెలుసుకున్న లక్ష్మణ్ బంధువులు, వీర్నపల్లి గ్రామస్థులు దాదాపు 200 మంది గురుఆరం వేములవాడ ఠాణాకు చేరుకుని నిందితురాలిని కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరారు.



మంచాల లక్ష్మణ్ (ఫైల్)

వరంగల్ నిట్‌లో

### టెక్నోజియాన్

నవంబర్ ఒకటి నుంచి మొదలు

**నిట్‌క్యాంపస్( వరంగల్ అర్బన్):** వరంగల్ నిట్‌లో సాంకేతిక ఉత్సవం టెక్నోజియాన్-19 వేడుకకు కౌంట్‌డౌన్ మొదలైంది. నవంబర్ 1, 2, 3 తేదీల్లో నిర్వహించే టెక్నోజియాన్-19 సన్నాహక కార్యక్రమాల్లో భాగంగా గురువారం రాత్రి థీమ్ పోస్టర్‌ను నిట్ డైరెక్టర్ ఎన్వీ రమణారావు విడుదల చేశారు. లాటిన్ భాషలో సృజనాత్మకత, ఆవిష్కరణలను స్ఫురించేలా 'నోవస్' అనే థీమ్‌తో ఈ ఏడాది టెక్నోజియాన్‌ను ఘనంగా నిర్వహించనున్నారు.

### బిల్ట్ యాజమాన్యానికి షోకాజ్ నోటీసు

**మంగపేట (ములుగు):** ఫ్యాక్టరీ పునరుద్ధరణకు ముందుకురాని కారణంగా ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురంలోని బళ్లార్పూర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (బిల్ట్) ఫ్యాక్టరీ యాజమాన్యానికి ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ, రాష్ట్ర పరిశ్రమలశాఖ కార్యదర్శి జయేశ్‌రంజన్ గతనెల 30న షోకాజ్ నోటీస్ జారీ చేశారు. బిల్ట్ ఫ్యాక్టరీలో పునరుద్ధరణ పనుల విషయంలో 15 రోజుల్లోగా స్పష్టత ఇవ్వాలని, లేనిపక్షంలో ప్రభు త్వ రాయితీలను రద్దుచేస్తామని నోటీసులో పేర్కొన్నారు.

## ఈతకు వెళ్లి అన్నదమ్ములు మృతి

**కురవి:** ఈత నేర్చుకోవడానికి వెళ్లి బావిలో పడి ఇద్దరు అన్నదమ్ములు మృతిచెందిన విషాద ఘటన మహబూబాబాద్ జిల్లా కురవిలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు, మృతుల బంధువుల వివరాల ప్రకారం.. కురవి మండలం సూదనపల్లి గ్రామానికి చెందిన పోలూరి సోమయ్య, వీరలక్ష్మి దంపతులకు ఇద్దరు కుమారులు వేణుమాధవ్ (18), వరుణ్ తేజ్ (14). బతుకుదెరువు కోసం వీరు కుటుంబసమేతంగా హైదరాబాద్‌కు వలసవెళ్లారు. దసరా పండుగకు అమ్మమ్మ కుర్ర పద్మతో కలిసి స్వగ్రామానికి వస్తూ.. మార్గమధ్యంలో కురవిలో ఉండే చిన్నమ్మ గుండేటి రాధిక ఇంటికివెళ్లారు. ఆ సమయంలో చిన్నమ్మ కుమారుడు గుండేటి ధనుశ్, అతడి స్నేహితులు ఈతకు వెళ్తుండగా.. తాము వస్తామని అన్నదమ్ములు వారి వెంట వెళ్లారు. బావిలోతుగా నీరు నిండుగా ఉండటంతో ఓ వైపు కొందరు ఈత కొడుతుండగా, మరోవైపు ఈత నేర్చుకొంటున్న వేణుమాధవ్, వరుణ్ తేజ్ నీటిలో మునిగిపోయారు. స్థానిక యువకులు, ఫైర్, పోలీసు, సిబ్బంది ఐదుగంటలపాటు శ్రమించి మృతదేహాలను బయటకు తీశారు. అన్నదమ్ములిద్దరు చనిపోయారనే వార్త తెలియడంతో ఊరంతా కదలివచ్చి కన్నీరుమున్నీరైంది.



తన తండ్రి నిత్యం కొడుతున్నాడంటూ ఎనిమిదేండ్ల బాలుడు గురువారం వర్ని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నిజామాబాద్ జిల్లా వర్ని మండలం వడ్డేపల్లికి చెందిన మూడో తరగతి చదువుతున్న మహేశ్ పోలీస్‌స్టేషన్ రాగా.. ఎస్సై అనిల్‌రెడ్డి ఎందుకు వచ్చావని అడిగారు. తన తండ్రి రోజూ కొడుతున్నాడని ఏడుస్తూ సమాధానమిచ్చాడు. తల్లిదండ్రులను స్టేషన్‌కు పిలిపించిన ఎస్సై.. వారికి కౌన్సెలింగ్ ఇచ్చి బాలుడిని వారితో పంపించారు. -వర్ని

## మహిళ దారుణ హత్య

**ములుగు రూరల్:** ఓ మహిళ దారుణ హత్యకు గురైంది. ఈ ఘటన ములుగు జిల్లా గట్టమ్మ అటవీ ప్రాంతంలో గురువారం ఆలస్యంగా వెలుగు చూసింది. ములుగు సీఐ కొత్త దేవేందర్‌రెడ్డి మీడియాకు వెల్లడించిన వివరాల ప్రకారం.. జిల్లాలోని కొడిశలకుంట గ్రామానికి చెందిన నునావత్ రాధ(45)తో అదే గ్రామానికి చెందిన జాటోతు బోజ్యా వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఆమె తనకు అడ్డు లేకుండా చేసుకునేందుకు పక్కాగా పథకం పన్ని గత నెల 18న ములుగు జిల్లా పరిధిలోని గట్టమ్మ ప్రాంతంలోని అటవీ ప్రాంతానికి తీసుకెళ్లాడు. ఆమె వెంట ఉన్న స్కార్ఫ్‌తో ఉరి వేసి చంపాడు. రాధ ఆత్మహత్య చేసుకున్నదని నమ్మించేందుకు హత్య చేసిన స్థలం వద్ద చెట్టుకు ఉరి వేసుకున్నట్టు వేలాడదీసి తిరిగి గ్రామానికి వెళ్లాడు. తన తల్లి కనిపించడం లేదని రాధ కుమారుడు రాజు గతనెల 28న ములుగు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ క్రమంలో పోలీసులు ఆమె మొబైల్ కాల్‌లిస్ట్ ఆధారంగా బోజ్యాతో ఎక్కువసార్లు మాట్లాడినట్టు గుర్తించి బుధవారం అతడిని అదుపులోకి తీసుకొని విచారించగా నిందితుడు నేరం ఒప్పుకున్నాడు. గురువారం ఘటనా స్థలానికి చేరుకొన్న పోలీసులు మహిళ అస్థిపంజరాన్ని గుర్తించారు. హత్యకు పాల్పడిన బోజ్యాపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్టు సీఐ తెలిపారు.



రాధ (ఫైల్)


BIG C
225+ STORES | AP | TS | TN
దసరావళి డబుల్ ధమాకా ఆఫర్
30th Sept - 29th Oct
గెలవండి*
30 కార్లు
30 బైకులు
లక్కీడ్రాలో
*T&C Apply
0% Down Payment Processing Fee No Cost EMI
BAJAJ FINSERV | IDFC FIRST Bank | HDFC BANK | HDB | HOME CREDIT | Pine Labs | ICICI Bank
UPTO 10% CASH BACK* HDFC BANK
1 EMI FREE* IDFC FIRST Bank
30% CASH BACK Paytm
UPTO 500 CASH BACK* PhonePe
ONE TIME SCREEN REPLACEMENT*
vivo V17Pro 32MP Dual Pop-up Clear as Real
₹1999 worth of B/T Headset FREE
0 Down Payment
10% CASH BACK
ONE TIME SCREEN REPLACEMENT
EMI as Low as ₹1764
iPhone 11 Pro
Pro cameras. Pro display. Pro performance
₹6000 CASH BACK HDFC BANK
EMI Non EMI Transaction
6 Months No Cost EMI
NOKIA 7.2
4GB + 64GB / 6GB + 64GB
10% CASH BACK HDFC BANK
or
0% Down Payment Processing Fee No Cost EMI
realme 5Pro
Quad Camera Speedster
0 Down Payment
EMI Starts ₹1450
4GB + 64GB / 6GB + 64GB / 8GB + 128GB
SAMSUNG
Galaxy A70s | A50s | A30s
5% CASH BACK
Outperform every day
Xiaomi
Redmi K20 Pro 6GB + 128GB ₹23000 Effective Price
Redmi K20 6GB + 64GB ₹18100 Effective Price
Less than online price
10% CASH BACK HDFC BANK
+
ONE TIME SCREEN REPLACEMENT
OPPO Reno2 Series
See More, See Clear
Ultra dark mode | Ultra steady video
10% CASH BACK HDFC BANK
+
Complete Damage Protection* worth ₹3000 FREE
OPPO A9 2020
8GB + 128GB
10% CASH BACK HDFC BANK
+
ONE TIME SCREEN REPLACEMENT
NEW ARRIVAL
Quadcam Snapdragon 665
vivo S1
4GB + 128GB 6GB + 64GB 6GB + 128GB
0 Down Payment
7.5% CASH BACK HDFC BANK
MI Redmi 7A 2GB+32GB
10% CASH BACK HDFC BANK
+
ONE TIME SCREEN REPLACEMENT
Effective Price ₹4870
Less than online price
Lenovo K9 Note
4GB + 64GB
₹9999
₹7999
Lowest 4GB Phone
BRANDED ACCESSORIES AVAILABLE
Headset Starts from ₹399
Power Bank Starts from ₹499
Bluetooth Starts from 60% DISCOUNT
Cases & Covers Starts from ₹99
Cable & Chargers Starts from ₹99
ప్రతి మొబైల్ కొనుగోలుపై ఖచ్చితమైన బహుమతి*
Cello Tiffin Box
BIG C
Helpline 1800 123 4578 www.bigcmobiles.com

నమస్తే తెలంగాణ WWW. NTNEWS.COM

జిందగీ

శుక్రవారం 4 అక్టోబర్ 2019 /nt.zindagi

నవరాత్రులు ముగుస్తాయి.. ఆ తర్వాత దసరా సంబురం మొదలవుతుంది.. ఆలూమగలు అన్యోన్యంగా జరిపే పండుగలు ఇవి.. ఈ సమయంలో అందంగా మెరిసిపోయేందుకు.. ఇద్దరూ మ్యాచింగ్ వేస్తే కళ మరింత రెట్టింపు అవుతుంది.. అందుకే ఈ పండుగ వేళ.. మ్యాచింగ్ కళ మీకోసం..

# మ్యాచింగ్ మ్యాచింగ్



పర్‌ఫెక్ట్ కపుల్‌గా ఉండడానికి ట్రై చేసేవాళ్లకి ఇది బాగా నచ్చుతుంది. సీ గ్రీన్ కలర్ కంచి పట్టు చీర ఇది. చీర మొత్తం ఫుల్‌గా జరీ వచ్చింది. ఒక వైపు చిన్న బార్డర్, మరో వైపు పెద్ద బార్డర్‌తో ఆకట్టుకునేలా ఉంది. పల్లూ కూడా రిచ్‌గా వచ్చింది. ఎర్రని కాంట్రాస్ట్ బ్లౌజ్ ఇచ్చాం. దీనిమీద జర్దోసీ, థ్రెడ్ వర్క్‌తో ఫుల్‌గా నింపేశాం. సీ గ్రీన్ కలర్ పట్టు కుర్తా, పైజామా పర్‌ఫెక్ట్ మ్యాచింగ్ ఉంది. దీని మీద సిల్క్ ఓవర్‌కోట్ సూపర్‌గా ఉంది. కింద వైపు, కాలర్‌కి జరీ బార్డర్ ఇవ్వడంతో మరింత సూపర్‌గా కనిపిస్తున్నది.



ఆనియన్ కలర్ నెట్ లెహంగా ఇది. దీని మీద మొత్తం ముత్యాలు, స్టోన్స్, జర్దోసీలతో హెవీగా బార్డర్ చేశాం. మధ్య మధ్యల పెద్ద స్టోన్స్‌తో మెరిసేలా చేశాం. రాసిల్క్ బ్లౌజ్ మీద కూడా ఇదే విధంగా హెవీ వర్క్ చేశాం. ఆనియన్ కలర్ నెట్ దుపట్టాకి రాసిల్క్ బార్డర్ ఇచ్చి దీని మీద కూడా ఇదే విధంగా వర్క్‌తో నింపేశాం. రోజ్ పింక్ రాసిల్క్ షేర్వాణిని డిజైన్ చేశాం. దీని మీద చిన్న చిన్న ముత్యాలు, సిల్వర్ జర్దోసీతో వర్క్‌తో ఫుల్‌గా నింపేశాం. వైట్ సిల్క్‌ని చుడీ ప్యాంట్ దీనికి సూపర్‌గా మ్యాచ్ అయింది.



గ్రే కలర్ కంచి పట్టు చీర ఇది. దీనికి లైట్ గ్రే కలర్ పల్లూ వచ్చింది. పల్లూ రంగు బెనారస్ బ్లౌజ్‌ని ఎంచుకున్నాం. దీన్ని ఫుల్ స్లీవ్స్, బోట్ నెక్‌తో డిజైన్ చేశాం. డార్క్ బ్లూ కలర్ సిల్క్ పైజామా, కుర్తా డిజైన్ చేశాం. దీనిమీద అదే రంగు పట్టు ఓవర్ కోట్ ఇచ్చాం. కింద వైపు, కాలర్ దగ్గర పట్టు జరీ వచ్చిన మెటీరియల్‌ని అటాచ్ చేశాం. మధ్యలో వచ్చిన బటన్స్ డ్రెస్ అందాన్ని రెట్టింపు చేశాయి.



సీ గ్రీన్ కలర్ నెట్ లెహంగా అమ్మాయిది. ఈ డ్రెస్ మీద మొత్తం ఫుల్‌గా మిర్రర్ వర్క్ చేశాం. అక్కడక్కడ పింక్ థ్రెడ్‌తో పువ్వుల డిజైన్ ఇచ్చాం. బార్డర్ మాత్రం హెవీగా ఇచ్చేసరికి రిచ్ లుక్ వచ్చేసింది. ఇదే రంగు రాసిల్క్ బ్లౌజ్, నెట్ దుపట్టా మీద కూడా ఇదేవిధంగా హెవీ వర్క్ చేయించాం. అమ్మాయికి మ్యాచ్ అయ్యేలా అబ్బాయికి సీ గ్రీన్ రాసిల్క్ షేర్వాణీ డిజైన్ చేశాం. దీని మీద మొత్తం గోల్డెన్ జర్దోసీ, సిల్వర్ థ్రెడ్ వర్క్‌తో నింపేశాం. రాసిల్క్ హాఫ్ వైట్ సిల్క్ మెటీరియల్‌ని పంచె మోడల్‌లో డిజైన్ చేయడంతో పర్‌ఫెక్ట్ లుక్ వచ్చింది.



**రాజ్ సారెపల్లి**
ఫ్యాషన్ డిజైనర్
సువర్ణ మందిర్ సిల్క్స్
facebook.com/SriSuvarna Mandir
ఫోన్ : 9000305077

శరన్నవరాత్రులు

## జ్ఞానశక్తి కాత్యాయనీ దేవి



**రూపం :** సింహవాహనంపై కరవాలం చేతబట్టి దుష్టసంహారకారిణిగా, జగద్రక్షణిగా విరాజిల్లుతుంది కాత్యాయని అవతారం. కాత్యాయనీ దేవి మన బుద్ధిని ప్రేరేపిస్తుంది. భవజలధీ, చింతా జలధీ, సంసార జలధీ అనే ఎన్నో భవసాగరాల నుంచి మానవులను ఉద్ధరించే ఫలదాయినీ కాత్యాయనీ అమ్మవారు. ధర్మార్థ కామమోక్షాలకు అధికారిణి. ఈమె లేనిదే ఏదీ లేదు. ఆదిశక్తి దుర్గాదేవికి కాత్యాయని, కన్యాకుమారీ అనే పేర్లున్నాయి. దుర్గాదేవి అంశగా కాత్యాయనీ అమ్మవారిని ఆరాధించిన వారికి అన్నీ తానై అండగా నిలుస్తుంది.

**ధ్యానం:** **'చంద్రహాజ్జ్వల కరా శార్దూల వరవాహనా**
**కాత్యాయనీ శుభం దద్యాత్ దేవీ దానవ ఘాతినీ'**

**నైవేద్యం :** ఆశ్వయుజ షష్ఠి రోజు కాత్యాయనీ దేవిగా అమ్మవారిని అలంకరించి అందరి రక్షణ భారం నీదేనంటూ కోరుకొని నిండైన నారింజరంగుతో చేసిన కేసరి బాత్ గాని, పెసర పునుగులు గానీ నివేదించాలి. షష్ఠిరోజు ప్రత్యేకంగా అన్నం, పప్పు దినుసులతో నైవేద్యం సమర్పించడం సంప్రదాయం.

**- ఇట్టేడు**

## 'ఆకుపచ్చని' ఆశయం



**ఇంటివెనకాల అడవిలో గడ్డిని పశువులు మేసేవి. కొద్ది కాలం తర్వాత గడ్డి అయిపోయింది. అవసరాల కోసం స్థానికులు ఆ అడవిలో ఒక్కో చెట్టును నరికేవారు. మెల్లిగా అడవి తగ్గడం మొదలైంది. ఇదంతా చూసిన ఓ 17 ఏండ్ల అమ్మాయి మాత్రం ఆ గడ్డిని, ఆ చెట్లను పెంచడం ప్రారంభించింది.**

ఉత్తరాఖండ్‌లోని రుద్రప్రయాగ్ అటవీప్రాంతం. 17 ఏండ్ల ప్రభా దేవికి అప్పుడే పెండ్లయి అత్తింటికి వచ్చింది. కుటుంబం పశువులను కాస్తూ జీవనం సాగించేది. రోజు పశువులను అడవికి తీసుకెళ్లేవారు. ఈ ఒక్కకుటుంబమే కాకుండా గ్రామంలోని చాలా మందికి ఇదే వృత్తి. కొన్ని రోజుల తర్వాత అడవిలో గడ్డి కనుమరుగయ్యింది. మరో వైపు కొందరు వారి అవసరాల కోసం అడవిలోని చెట్లను నరకడం ప్రారంభించారు. వీటిని చాలా దగ్గరనుంచి చూసింది ప్రభాదేవి. అప్పుడే గడ్డినాటడం, మొక్కలు నాటడం అలవాటు చేసుకుంది. రోజూ మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం ఆమె దినచర్య. రోజులు గడిచాయి. అలవాటు మాత్రం తప్పలేదు. ఆమెకిప్పుడు 76 ఏండ్లు. చిన్నప్పటి నుంచి మొక్కలు నాటి ఓ అడవిని కాపాడింది. అడవినే కాదు ఊరునే కాపాడింది. రోజూ మొక్కలు నాటడం వల్ల ఆమె కుమారులు ఎప్పుడూ తిట్టేవారు. అయినా అవేమీ పట్టించుకోకుండా తన ఆశయాన్ని కొనసాగించేది. కొన్నాళ్ల తర్వాత కుమారులు అర్థం చేసుకున్నారు. ఒక చెట్టును నరికినంత సులభంగా ఇంకో చెట్టును పెంచలేం అని వాళ్లు అంటారు. ఇప్పుడు వాళ్లు కూడా ప్రభాదేవికి సాయం చేస్తున్నారు. 76 ఏండ్ల వయసులో కూడా ఆమె మొక్కలు నాటడాన్ని చూస్తే తమకే ఆశ్చర్యంగా ఉందని ప్రభాదేవి కొడుకు అంటాడు. 'అది మాతోనే సాధ్యం కావడం లేదు, కానీ మా తల్లి అలసట లేకుండా మొక్కలు నాటి, సంరక్షిస్తున్నది' అని ఆనందం వ్యక్తం చేస్తున్నాడు.



## పుదీనాతో మెరిసే చర్మం

**వంటల్లో మంచి రుచినిచ్చే పుదీనా ఆరోగ్యానికీ ఎంతో మంచిది. పుదీనాను నిత్యం వాడితే అందం కూడా పెరుగుతుంది. కాలంతో సంబంధం లేకుండా దొరికే పుదీనాతో అందం ఎలా పెరుగుతుందంటే..**

- ఘాటైన సువాసన కలిగి ఉండే పుదీనా మాయిశ్చరైజర్, క్లీనర్, లోషన్ రూపంలో కూడా దొరుకుతుంది. ముఖ్యంగా పుదీనా దాన్ని సారాన్ని అందాన్ని మెరుగుపరిచే వివిధ రకాల ఉత్పత్తుల్లో వాడుతున్నారు.
- పుదీన నూనెను చర్మానికి రాసుకోవడం వల్ల కాంతివంతమైన చర్మాన్ని పొందవచ్చు. చర్మంపై ఉన్న నిర్జీవ కణాలను తొలగించి, చర్మం ప్రకాశవంతంగా కనబడేలా చేస్తుంది. మెరిసే చర్మాన్ని పొందాలనుకునేవారు కొన్ని చుక్కల పుదీనా నూనెను చర్మానికి రాసి గంట తర్వాత కడుక్కోవాలి. వారం రోజులు ఈ చిట్కా పాటిస్తే మెరిసే చర్మం మీ సొంతమవుతుంది.
- పుదీనా జుట్టు పెరుగుదలకు కూడా సహాయపడుతుంది. మీ జుట్టు కోసం రోజూ వాడే నూనెకు కొన్ని చుక్కల పుదీనా నూనె కూడా వాడి వెంట్రుకలపై అప్లై చేయడం వల్ల రక్తప్రసరణ మెరుగుపడిజుట్టు పెరుగుదల బాగుంటుంది.
- మీ జుట్టు పొడిగా ఉంటే పుదీనా నూనె రాస్తే మంచి ఫలితం లభిస్తుంది. దీనికోసం రోజూ వాడే కొబ్బరి నూనెకు కొన్ని చుక్కల పుదీనా నూనెను కలిపి అప్లై చేయాలి. ఇలా చేయడం వల్ల వెంట్రుకలకు కావాల్సిన తేమ అందుతుంది. జుట్టులోని పొడి తత్వం తొలగిపోతుంది.
- జిడ్డు చర్మం ఉన్నవారు ఆపిల్ సైడర్‌కు కొద్దిగా పుదీనా నూనెను కలిపి చర్మానికి అప్లై చేయాలి. ఇది చర్మంలోని మలినాల్ని తొలగించి, చర్మం నుంచి ఉత్పత్తయ్యే అధిక నూనెల్ని తగ్గిస్తుంది.

## పోషక నిధి స్ట్రాబెరీ



**ఎరుపు రంగులో, హృదయాకారంలో ఉండే స్ట్రాబెరీ పోషకాల నిధి. వీటిని ఎక్కువగా ఫ్రూట్ సలాడ్స్‌లో, ఐస్‌క్రీమ్ తయారీలో విరివిగా వాడుతుంటారు. ఎక్కువ పీచు, తక్కువ క్యాలరీలతో నిండిన ఈ పండును ఆరోగ్య సిరి అనొచ్చు. స్ట్రాబెరీ వల్ల ఆరోగ్యానికి లాభమెలా జరుగుతుందంటే..**

- స్ట్రాబెరీలలో సి, కె వంటి విటమిన్లు, పొటాషియం, మెగ్నీషియం, మాంగనీస్ వంటి ఖనిజాలు అధికంగా ఉంటాయి. విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. స్ట్రాబెరీలోని పొటాషియం, మెగ్నీషియం హైపర్‌టెన్షన్‌ను తగ్గిస్తాయి. హృదయ కండరాలు గట్టిపడడాన్ని అడ్డుకుంటాయి. రక్తసరఫరా సవ్యంగా జరుగుతుంది.
- స్ట్రాబెరీలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టడాన్ని నివారించి, గుండెపోటు ప్రమాదం నుంచి కాపాడుతాయి. బరువు తగ్గాలనుకునే వారికి స్ట్రాబెరీ ఉపయోగపడుతుంది. ఎందుకంటే దీనిలో కొవ్వును కరిగించే లెప్టిన్, అడిపోనెక్టిన్ వంటి హార్మోన్లు ఉంటాయి. ఇవి ఆకలిని తగ్గించి, రక్తంలో చక్కెర శాతం పెరగకుండా చూస్తాయి.
- గర్భిణులు ఈ పండు తింటే వారికి అవసరమైన ఫోలిక్ ఆమ్లం లభిస్తుంది. ఇది పుట్టబోయే బిడ్డలో లోపాలు ఏర్పడకుండా చూస్తుంది. స్ట్రాబెరీలో యాంటీ ఆక్సిడెంట్లు రక్తనాళాలను రిలాక్స్ చేస్తాయి. రక్తపీడనాన్ని తగ్గించి, గుండె సంబంధ వ్యాధుల్ని నివారిస్తాయి.
- కళ్లమీద స్ట్రాబెరీ ముక్కలను పదినిమిషాలు ఉంచాలి. క్రమం తప్పకుండా వారం రోజులు ఈ చిట్కా పాటిస్తే కళ్లకింద నల్లటి వలయాలు పోతాయి. స్ట్రాబెరీలోని విటమిన్ సి కంటిచూపును మెరుగుపర్చడానికి ఉపయోగపడుతుంది. ఇందులోని యాంటీఆక్సిడెంట్లు క్యాన్సర్ సంబంధిత వ్యాధుల నుంచి కాపాడుతాయి.
- స్ట్రాబెరీలోని ఫోలిక్ యాసిడ్ ఎర్రరక్తకణాలు వృద్ధి చెందడానికి, మెదడు పనితీరును మెరుగుపర్చడానికి సమర్థవంతంగా పనిచేస్తుంది. చర్మంపై దద్దుర్లు, తలనొప్పి, నిద్రలేమి, అలర్జీ వంటి సమస్యలున్నవారు మాత్రం ఎట్టిపరిస్థితుల్లోనూ స్ట్రాబెరీ పండ్లను తీసుకోకూడదని వైద్యులు చెబుతున్నారు.

## చరిత్ర తిరగరాసింది..



**చెన్నై ఐఐటీలో ఓ యువతి చరిత్రను తిరగరాసింది. ఐఐటీ విద్యార్థి కవితాగోపాల్ 'రాష్ట్రపతి' బంగారు పతకం అందుకున్నది. 60 ఏళ్ల ఈ ఐఐటీ క్యాంపస్ చరిత్రలో ఈ పతకాన్ని గెలుచుకున్న మొదటి మహిళగా ఆమె పేరు పొందింది.**

కవితది తమిళనాడులోని కాంచీపురం జిల్లా అణుపురం. ఆమె స్థానిక అటామిక్ ఎనర్జీ సెంట్రల్ స్కూల్లో చదివింది. 2015లో చెన్నై ఐఐటీలో కంప్యూటర్ సైన్స్‌లో చేరింది. ప్రస్తుతం గూగుల్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నది. కవితగోపాల్‌కు ఇంటర్ నుంచి కోడింగ్‌పై ఆసక్తి పెంచుకున్నది. ఆ ఆసక్తి ఆమెను గోల్డ్‌మెడల్ సాధించేలా చేసింది. కవితకు దీంతో పాటు మరో రెండు అవార్డులు కూడా వచ్చాయి. బీటెక్ సీఎస్ఈలో అత్యధిక సీజీపీఏ 9.95తో ఎం. విశ్వేశ్వరయ్య స్మారక పురస్కారం, బి.రవిచంద్రన్ స్మారక పురస్కారాన్ని కూడా కవిత అందుకున్నారు. చెన్నై ఐఐటీని 1959లో ప్రారంభించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు బాలురకే గోల్డ్‌మెడల్ వచ్చింది. ఈ సంవత్సరానికి గాను కవితగోపాల్‌కు బంగారు పతకం వచ్చింది. మద్రాసు ఈ బంగారు పతకం అందుకున్న మొదటి మహిళగా ఆమె పేరు పొందింది. ఇటీవల ప్రధాని చేతుల మీదుగా రాష్ట్రపతి అవార్డును అందుకుంది.



### ఆరోగ్య చిట్కాలు

- ఒక్కోసారి కూరల్లో ఉప్పు ఎక్కువైపోతుంది. అలాంటప్పుడు కంగారు పడకుండా రెండు స్పూన్ల పాలమీగడ కలిపితే ఉప్పుదనం కాస్త తగ్గుతుంది. దీంతోపాటు టేస్ట్ కూడాబాగుంటుంది.
- క్యాబేజీ, కాలీఫ్లవర్ ఉడికించుకునేటప్పుడు వాసన వేస్తాయి. ఆ వాసన రాకుండా ఉండాలంటే.. బ్రెడ్ ముక్క లేదా కొంచెం చక్కెర వేస్తే వాసన రాకుండా ఉంటుంది.
- గుడ్డుపెంకుల్లో మట్టి నింపి ధనియాలు, ఆవాల గింజలు వేస్తే చిన్న ముక్కలు వస్తాయి. వీటిని గుడ్లు పెట్టుకునే అట్టలో పెట్టి బాల్కనీలో ఉంచితే చూడ్డానికి బాగుంటుంది.

నమస్తే తెలంగాణ
శాస్త్ర
[ కరీంనగర్ ]
శుక్రవారం 4 అక్టోబర్ 2019

భూభౌగోళిక శాస్త్రం

## సహారా వయసు 46 లక్షల సంవత్సరాలు!



ప్రపంచంలోనే అతిపెద్ద ఉష్ణ ఎడారి అయిన సహారా వయసును శాస్త్రవేత్తలు తాజాగా ఒక అంచనా వేశారు. ఈ అధ్యయనం ప్రకారం సుమారు 46 లక్షల సంవత్సరాలుగా ఇది మనుగడలో ఉన్నట్టు వారు భావిస్తున్నారు.

**సహారా** ఎడారి వయసు విషయంలో శాస్త్రవేత్తలలో ఒక స్థిరాభిప్రాయం లేదు. మయాసీన్ (Miocene) శకం (సుమారు 23- 5.3 మిలియన్ సం||రాలు) నుంచి హొలోసీన్ (Holocene) శకం (11,650 సం||ల నుంచి ప్రస్తుత కాలం వరకు) వరకు ఒక అంచనాతో మాత్రమే వారున్నారు. ప్రస్తుత కొత్త అంచనా ప్రకారం ఈ ఎడారి కనీసం 46 లక్షల (4.6 మిలియన్) సంవత్సరాలుగా మనుగడలో ఉన్నట్టు భౌగోళిక ఆధారాలను కనుగొన్నామని శాస్త్రవేత్తలు ఇటీవల వెల్లడించారు. వాయవ్య ఆఫ్రికా తీరంలోని స్పానిష్ ద్వీపసమూహమైన క్యానరీ ఐలాండ్స్ (Canary Islands) నుంచి సేకరించిన ఇసుక నమూనాపై జరిపిన పరిశోధనల్లో ఈ విషయం తేలింది. దీనిలోని ఇసుక కణజాలపు పొర (paleosols) ను సాగరగర్భ అవక్షేపంతో పోల్చి చూసి వారు ఈ మేరకు నిర్ధారించారు. అమెరికాలోని జియాలజికల్ సర్వే శాస్త్రవేత్తలు కనుగొన్న ఈ పరిశోధనా ఫలితాన్ని అరిజోనా రాష్ట్రానికి చెందిన ఫోనిక్స్ నగరంలో ఇటీవల జరిగిన 'జియాలజికల్ సొసైటీ ఆఫ్ అమెరికా' వార్షిక సమావేశంలో ప్రవేశపెట్టారు.

ఆరోగ్యశాస్త్రం

## టీకప్పులో ప్లాస్టిక్ తుఫాన్!



ప్లాస్టిక్ ప్యాకేజ్‌తో కూడిన కొన్ని ప్రీమియమ్ టీబ్యాగులు వందల కోట్ల ప్లాస్టిక్ అణువులను వేడి తేనీరులోకి విడుదల చేసే ప్రమాదం ఉందని పరిశోధకులు హెచ్చరించారు. కనుక, ప్లాస్టిక్ ప్యాకేజ్ లేని పూర్తి కాగితపు టీబ్యాగులనే ప్రజలు వినియోగించాలని వారు సలహా ఇస్తున్నారు.

**పల్చటి** ప్లాస్టిక్ కవర్లు, వస్తువులలో ఎక్కువ వేడితోగల ద్రవ పదార్థాలు పోయడం వల్ల ప్లాస్టిక్ పరమాణువులు త్వరగా విడివడి సదరు పానీయంతో కలిసిపోయే ప్రమాదం ఉంటుందని శాస్త్రవేత్తలు చాలాకాలంగా హెచ్చరిస్తూనే ఉన్నారు. ముఖ్యంగా కొన్ని రకాల ప్లాస్టిక్ ప్యాకేజీలతో కూడిన ప్రీమియమ్ టీబ్యాగుల్లోంచి అత్యధిక మొత్తంలో అత్యంత సూక్ష్మస్థాయి ప్లాస్టిక్ అణువులు విడుదలయ్యే ప్రమాదం ఉన్నట్లు కెనడాలోని యూనివర్సిటీ ఆఫ్ మంట్రియాల్ (Montreal) కు చెందిన పరిశోధకులు తాజాగా ప్రకటించారు. వారు కొన్ని రకాల టీబ్యాగులలోంచి టీపొడిని తొలగించి ఖాళీ వాటిని 95 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతతోకూడిన వేడినీళ్లలో వుంచారు. ఆశ్చర్యకరంగా కేవలం ఒక్క ప్యాకెట్‌లోంచే 11.6 బిలియన్ (1,160 కోట్లు) మైక్రోప్లాస్టిక్ అణువులు, 3.1 బిలియన్ (310 కోట్లు) అతిసూక్ష్మ నానోప్లాస్టిక్ పరమాణువులు విడుదలైనట్లు వారు గుర్తించారు. ఇవన్నీ మన కంటికి కనిపించనంత అతిసూక్ష్మ రూపంలో ఉన్నాయని, ఇంత పెద్ద మొత్తంలో ప్లాస్టిక్ అణువులు టీబ్యాగుల్లోంచి విడుదలవుతున్న సంగతి వెలుగుచూడడం ఇదే ప్రథమమని వారు అంటున్నారు. 'ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ అండ్ టెక్నాలజీ' జర్నల్‌లో ఇటీవలె ఈ పరిశోధన ప్రచురితమైంది.

ప్రకృతి పాఠం

## జలచరాల చర్మ పనితనం

**నీటిలో వేగంగా, తెలివిగా ఈదే సొరచేపలు, తిమింగలాలు, డాల్ఫిన్ల వంటి జలచరాల చర్మ పనితనాన్ని పోలిన ఒక కొత్త పదార్థాన్ని శాస్త్రవేత్తలు అభివృద్ధి పరిచారు. ఇది పడవల ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతం చేయడమేకాక స్విమ్‌షూట్‌ల సాంకేతికతను పెంచడానికి కూడా ఉపయోగపడుతున్నది.**



**చేపలు,** తిమింగలాలు, సొరచేపలు (షార్క్), డాల్ఫిన్లు వంటివి నీళ్లలో చాలా వేగంగా, అద్భుతమైన పనితనంతో ఈదగలవు. వీటి చర్మం కరుకు కాగితం ఆకృతిలో ఉండడమే దీనికి కారణమని శాస్త్రవేత్తలు గుర్తించారు. దాని నిర్మాణం కోరపళ్లను పోలి ఉంటున్నది. వీటి చర్మంలోని ఈ ప్రత్యేకతవల్లే అవి నీళ్లలోని చెడు వాసనలు కలిగించే సూక్ష్మజీవులను దరిచేరనీయవని శాస్త్రవేత్తలు అంటున్నారు. అలాగే, పాచి, జిగురు వంటి పదార్థాలూ వాటి దరికి చేరవని వారంటున్నారు. సాధారణంగా పడవలను సముద్రతీరంలో ఎక్కువ కాలం వుంచితే తడి కారణంగా కొన్నాళ్లకు పాచి, దుర్గంధం కలిగించే పదార్థాలు వాటిపై పేరుకుపోతాయి. ఈ క్రమంలోనే సొరచేపల చర్మం పనితనాన్ని ఆధారంగా చేసుకొని శాస్త్రవేత్తలు ఇటీవల కొత్త పదార్థాన్ని తయారుచేశారు. ఫలితంగా పై సమస్యను అధిగమించగలిగామని వారు అంటున్నారు.



కొత్త రకం స్విమ్‌షూట్

పై జలచరాల చర్మం మీది నిర్మాణాన్ని శాస్త్రవేత్తలు నిశితంగా పరిశీలించిన తర్వాత ఈ మేరకు ఈ కొత్త పదార్థాన్ని అభివృద్ధి పరిచారు. వాటి చర్మంపైన వుండే టెక్స్చర్ (texture: నేతలోని పోగుల వంటి నిర్మాణాలు) వల్లే నీళ్లలో వాటికి పెద్దగా ఒత్తిడి కలుగడం లేదని కూడా వారు గుర్తించారు. పై పదార్థాన్నికూడా అలా పోగుల వంటి నిర్మాణంతోనే తయారుచేశారు. పడవలు నీళ్లలో తాకే వాటి ప్రదేశాలపై ఈ పదార్థంతో రూపొందించిన పలుచని పొరలను అతికించారు. దీంతో ప్రయాణ సమయంలోని పడవల ఒడుదొడుకులను నివారించగలిగారు. ఆసుపత్రులు, కిచెన్లు, రెస్టారెంట్లలో కూడా తేమ కారణంగా చెడువాసనలు కలగకుండా ఈ పదార్థపు పొరలు చక్కగా ఉపయోగపడతాయని శాస్త్రవేత్తలు అంటున్నారు. ఈతపోటీల్లో పాల్గొనే వారి స్విమ్‌షూట్ల తయారీలోనూ ఈ పదార్థపు పొరలను ఉపయోగిస్తున్నారని వారు చెబుతున్నారు.

డా|| రాజూరు రామకృష్ణారెడ్డి

ఎవరేమన్నారు?



భౌతికశాస్త్రం ప్రపంచం ఎలా ఉందన్న దాని గురించి కాకుండా, ఆ ప్రపంచం గురించి మనమేం చెబుతున్నామో తెలియజేస్తుంది.

**-నీల్స్ హెన్రిక్ డేవిడ్ బోహ్ర్**
(Niels Henrik David Bohr )
డెన్మార్క్ భౌతిక శాస్త్రవేత్త
జయంతి: 7 అక్టోబర్
జీవితకాలం: 1885-1962

జంతు విశేషాలు

## ఒంటె నీళ్ల ట్యాంకు



**'ఎడారి** ఓడ'గా పిలిచే ఒంటె కడుపులో నీళ్ల 'ట్యాంకులే' ఉంటై. సాధారణంగా ఎడారుల్లో అది ప్రయాణించే మార్గాలలో నీరు లభించడం చాలా కష్టం. నీరు లభ్యమైనప్పుడే పెద్ద మొత్తంలో తాగేయడం వాటికి అలవాటు. కనీసం 15 నిమిషాల్లో 30 గ్యాలన్ల (1 గ్యాలన్= 3.7లీటర్లు) నీరు తాగేస్తుందని అంచనా. ఇక, అరేబియా ఒంటెలైతే ఒక పర్యాయం ఏకంగా వెయ్యి లీటర్ల (ఒక టన్ను) నీళ్లు తాగే స్థాయని శాస్త్రవేత్తలు అంటున్నారు.

## బెంగాల్ టైగర్ భారీ భక్షణ



మన దేశానికి చెందిన బెంగాల్ టైగర్ మాంసాహార భక్ష జంతువుల్లో అగ్రస్థానంలో ఉంది. బాగా ఆకలి మీదున్న వేళ ఇది ఒకే ఒక పర్యాయ భోజనంగా 60 పౌండ్ల (27.2 కేజీలు) మాంసాన్ని లాగించేస్తుందని అంచనా. సేకరించిన మొత్తం మాంసాన్ని ఒకేసారి తినలేకపోతే నేలలో మట్టిని తవ్వేసి గుంత చేసుకొని, అందులో భద్రపరచుకొంటుంది. తర్వాత అవసరమైనప్పుడు దానిని ఉపాహారంగా తీసుకొంటుంది.

సజీవశాస్త్రం

# మృత జీవ సముద్రం

**సముద్రజలాలను మించిన రీతిలో, భూమిమీదే అత్యధిక లవణగుణాలతోకూడిన 'ఉప్పు సముద్రం' నిజానికి పూర్తిస్థాయిలో 'మృతసముద్రం' కాదా? అంటే, శాస్త్రవేత్తలు 'అవుననే' అంటున్నారు. చాలాకాలం కిందట అక్కడ ప్రాచీన సూక్ష్మజీవులు లభ్యమైన నేపథ్యంలో ఈ ప్రాంతంలో ఇప్పటికీ కొన్ని విపరీత సూక్ష్మజీవులూ నివసిస్తూ ఉండవచ్చునని కూడా వారంటున్నారు.**

**సృష్టిలో** శాస్త్రవేత్తలకు అంతుబట్టని రహస్యాలలో 'సూక్ష్మజీవలోకం' ఒకటి. జీవానుకూలం కాదనుకొంటున్న తీవ్ర పర్యావరణాలలోనూ మనకు తెలియని 'విపరీత సూక్ష్మాణుజీవులు' వెలుగుచూస్తున్నాయి. అసలు 'జీవం' లేని చోటు జగత్తులో లేదేమో. నేల, నీరు, గాలి, నిప్పు, ఆకాశం ఎక్కడ పడితే అక్కడ ఆయా వాతావరణాలకు తగ్గట్టు ప్రత్యేకమైన జీవప్రపంచాలు కొలువు దీరి ఉంటున్నట్టు ఇటీవలి కాలంలో పలు పరిశోధనలు వెలుగుచూస్తున్నాయి. గత కొన్ని శతాబ్దాలుగా, ఇంకా లక్షల సంవత్సరాలుగా జీవమనుగడకు అవకాశమే లేని ప్రదేశంగా భావిస్తున్న 'మృత సముద్రం' (ఉప్పు సముద్రం) లోని అసాధారణ జీవావరణమూ తాజాగా శాస్త్రవేత్తల దృష్టికి వచ్చింది. ఇక్కడ ప్రాచీన కాలంలోనే కాక ఇప్పటికీ కొన్ని రకాల సూక్ష్మజీవులు నివసిస్తూ ఉండవచ్చునని ఇటీవలి ఒక పరిశోధన అభిప్రాయపడింది.

2011లో 'నాసా' (నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్, అమెరికా)కు చెందిన 'అబ్జర్వేటరీ రోవర్' అంగారక (కుజ) గ్రహంపై కనిపెట్టినట్టుగా భావిస్తున్న జిప్సమ్ వంటి ఖనిజాన్నే శాస్త్రవేత్తలు ప్రస్తుతం మృతసముద్ర అవశేషాల్లోనూ కనుగొన్నారు. దీనితో భూమ్యేతర గ్రహాలలోనూ, అక్కడి తీవ్ర వాతావరణాలలోనూ ఏదో విధమైన జీవం తప్పక ఉండి ఉంటుందన్న భావనలకు ఇది బలం చేకూరుస్తున్నది. 'కాలక్రమంలో ఆ అరుణగ్రహం (అంగారకుడు) మీది అఖాతాలు, సరస్సులు ఆవిరైపోయి ఉంటాయని, అంతకంటే ముందు అవి మన భూమ్మీది మృత సముద్రం వలెనే కనిపించి ఉంటాయని' ఖగోళ శాస్త్రవేత్తలూ ఈ సందర్భంగా వెల్లడించారు.



మృత (ఉప్పు) సముద్రం

మృత సముద్రం నిజానికి బయటకు చూడడానికి పూర్తి జీవవిరుద్ధ స్థాయిలో అత్యధిక లవణీయతనే కలిగిఉన్నది. అక్కడ ఎలాంటి మొక్కలు కానీ, చేపలు లేదా మరే రకమైన మన కంటికి కనిపించే జీవమేదీ లేదన్నదీ నిజమే. ఈ ఉప్పుజలాల్లో స్విమ్మింగ్ చేసేవారు దాని నేల లోపల ఏమీ లేదనుకోవడానికి ఇక వీల్లేదని శాస్త్రవేత్తలు అంటున్నారు. 'ఆర్కియా' (Archaea) బ్యాక్టీరియా'గా పిలిచే ఒక రకమైన విలక్షణ ఏకకణ సూక్ష్మజీవులను శాస్త్రవేత్తలు చాలాకాలం కిందట ఈ సరోవర జలాలలో కనుగొన్నారు.

కనుక 'మృత సముద్రం' మొత్తం జీవరహితమై పోలేదని వారు నేటికీ భావిస్తున్నారు. మన భూమిమీది అత్యంత తీవ్ర (extreme) జీవావరణ వ్యవస్థలలో ఇదొకటి. ఈ జలాలకింద మనకు తెలియని సూక్ష్మజీవలోకం నిక్షిప్తమై ఉండి ఉంటుందన్నది వారి నమ్మకం. దీనిని బలపరిచే విధంగానే ప్రస్తుత పరిశోధనలు ఫలితాలనిచ్చాయి. మృత సముద్రంలో 'ఆర్కియా బ్యాక్టీరియా'తోపాటు మిగిలిన ఇతర సూక్ష్మజీవులూ జీవించి ఉంటాయన్న అభిప్రాయానికి పై పరిశోధకులు వచ్చారు. ప్రాణవాయువు (ఆక్సిజన్)కు, సౌరకాంతి లేదా పోషకాలు (మనకు తెలిసిన) ఏవీ లేని అంతటి తీవ్ర పర్యావరణంలో అతిసూక్ష్మజీవుల మనుగడ ఎలా సాధ్యమన్నది పెద్ద మిస్టరీనే.

'ఆర్కియా'కూడా బ్యాక్టీరియావలెనే ఏకకణ జీవులే. కాకపోతే, పరిణామక్రమంలో అవి బ్యాక్టీరియా, 'యూక్యారియోట్స్' (eukaryotes: కేంద్రకయుత సూక్ష్మజీవి) కంటే భిన్నమైనవని తేలింది. ఆర్కియాలను 'ప్రోక్యారియోట్స్' (prokaryotes) గానూ పిలుస్తారు. సాధారణంగా అసాధారణ పర్యావరణాలలోనే నివసించే వీటిలో కొన్నింటి జీవక్రియలైతే అనూహ్యరీతిలో ఉంటున్నట్టు శాస్త్రవేత్తలు గుర్తించారు. 'ఆర్కియా'లు మిగిలిన ఏకకణ జీవులకంటే అత్యంత ప్రత్యేక లక్షణాలతో ఉంటాయి. ఆర్కియా, బ్యాక్టీరియా రెండూ ఒకే పరిమాణం, ఆకారంలో ఉన్నా, కొన్ని ఆర్కియాలు మాత్రం భిన్నమైన రూపాలను కలిగి ఉంటాయనీ వారు అంటున్నారు.

స్విట్జర్లాండ్‌లోని 'యూనివర్సిటీ ఆఫ్ జెనీవా'కు చెందిన పై పరిశోధకులు 'మృత సముద్ర అవక్షేపాల (మడ్డి: ద్రవ పదార్థాల కింద పేరుకొని వుండే ఘనపదార్థం) లో సుమారు 12,000 సంవత్సరాల కిందట సూక్ష్మజీవులు నివసించి ఉంటాయని' ఒక నిర్ధారణకు వచ్చారు. ఈ జీవావరణ వ్యవస్థలో 'ఆర్కియా'యేతర జీవరూపాలకు చెంది న ఆధారాలనూ శాస్త్రవేత్తలు కనుగొనడం ఇదే ప్రప్రథమం. ఈ రకమైన జీవజాలం భూమిమీది ఇతరేతర తీవ్ర పర్యావరణాలలోను, సౌరవ్యవస్థలోని మిగిలిన లోకాల (కుజగ్రహంతోసహా)లోని వాతావరణాలలోనూ ఉండి ఉంటుందనడానికి ఇది ఆస్కారమిస్తున్నది. ఈ పరిశోధనా ఫలితాలు 'జియాలజీ' జర్నల్ (గత మార్చి సంచిక)లో ప్రచురితమైనాయి. 2010లో మృత సముద్రగర్భంలో 430 మీటర్ల లోతువరకు డ్రిల్లింగ్ జరిపి, వెలికితీసిన అవక్షేప నమూనాలపై ఇన్నేండ్లుగా వారు పరిశోధనలు జరిపారు. ఈ అవక్షేపాల లోపల నిక్షిప్తమై ఉన్న 'ఆర్కియా' జీవుల ఆనవాళ్లనే వారు ఈ సందర్భంలోనే కనుగొన్నారు.

'ఆర్కియా' ఏకకణ సూక్ష్మజీవులు ఈ సరస్సులోనే కాక మరింత తీవ్ర జీవవిరుద్ధ పరిస్థితులతో కూడిన నేల లోపలి అవక్షేపాలలోనూ నివసించినట్లుగా చెప్పే ఆధారాలను శాస్త్రవేత్తలు కనుగొన్నారు. సుమారు 12,000, 85,000, 1,20,000 సంవత్సరాల కిందట నిక్షిప్తమైన మడ్డినిల్వలలోని జిప్సమ్ (ఉప్పుజలాలు ఆవిరైన తర్వాత మిగిలే ఖనిజం) పొరలను వారు విశ్లేషించారు. ఆశ్చర్యకరంగా, దాని లోపల సమాధి అయి వున్న 'వాక్స్ ఎస్టర్స్' (wax esters) గా పిలిచే అత్యంత శక్తిదాయక అణువులను వారు గుర్తించారు. ఆహార కొరత ఏర్పడినప్పుడు వినియోగించుకోవడానికి వీలుగా ఆ సూక్ష్మజీవులు వీటిని సృష్టించుకొంటాయన్నది వారి అభిప్రాయం. 'ఆర్కియా'లు ఇలాంటి పరమాణువులను సొంతంగా ఉత్పత్తి చేయలేవు. వీటిని ప్రాచీన కాలంలోని బ్యాక్టీరియానే సృష్టించి ఉంటుందని వారు భావిస్తున్నారు. కనుక, ఆ వాతావరణంలో ఇతరేతర బహుళకణ జీవులు మనుగడలో ఉండి ఉంటాయన్న అభిప్రాయానికి వారు వచ్చారు.

### ఇప్పటికీ మనుగడలో ఉన్నాయా?



యెల్లోస్టోన్ నేషనల్ పార్క్‌లోని సూక్ష్మజీవుల ప్రాంతం

*మృత సముద్రంలోని అవక్షేప నమూనాల్లో శాస్త్రవేత్తలకు కుళ్లిపోయిన గుడ్లవాసన (హైడ్రోజన్ సల్ఫాయిడ్ వాయువు వంటిది) వచ్చింది. ఇది సూక్ష్మజీవులవల్ల కానీ లేదా ఏదైనా భౌగోళిక చర్య (అమెరికాలోని యెల్లోస్టోన్ నేషనల్ పార్క్‌లో వలె) వల్ల కానీ రావచ్చు. ఈ నేపథ్యంలోనే అక్కడి అవక్షేపాల్లో ఏదో రకమైన బ్యాక్టీరియల్ జీవులు ఇప్పటికీ మనుగడలో ఉండి ఉంటాయని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. దీనిని నిర్ధారించుకోవలసి ఉంది. ఫలితంగా భూమిమీది మరిన్ని అసాధారణ ప్రదేశాలలోను, ఇతరేతర గ్రహాలమీది తీవ్ర పర్యావరణాల్లోనూ జీవఉనికిపై ఒక అవగాహనకు వచ్చే అవకాశం ఉంటుందని వారంటున్నారు. కాగా, 2021లో 'యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ'కి చెందిన 'ఎక్సోమార్స్' రోవర్ అంగారక గ్రహంపై విజయవంతంగా దిగగలిగితే అక్కడి ప్రాచీన అఖాతగర్భంలోని జీవరహస్యాలు వెల్లడికావచ్చు.*

దోర్బల బాలశేఖరశర్మ

శాస్త్రీయం

## మూగజీవాలను ప్రేమిద్దాం!

**మన దేశంలో ఈ సంవత్సరమూ ఎప్పటిలా జాతీయ 'వన్యప్రాణి వారోత్సవాలు' (అక్టోబర్ 2-8) జరుపుకొంటున్నాం. ఈ సందర్భంగా మూగజీవాలపట్ల మన బాధ్యతను గుర్తుచేసే చిన్న ప్రస్తావన.**



**సృష్టిలో** మనిషిని మించిన విచక్షణ జీవి మరొకటి లేదు. భూమిమీద ఇప్పుడు జనాభా, తెలివితేటలపరంగా మానవజాతిదే ఆధిపత్యం. అలాగని, ప్రకృతిని, వన్యప్రాణులను కాపాడుకోకపోతే అవి లేని ఒంటరి పృథ్విని మనమేం చేసుకోగలం! ఈ మూగజీవాల పట్ల ఇటీవలి కాలంలో ప్రపంచవ్యాప్తంగానేకాక మన దేశ ప్రజలలోనూ అవగాహన పెరుగుతున్నది. కానీ, ఇది చాలినంత స్థాయిలో ఉండడం లేదన్నది వాస్తవం. అడవుల వినాశనం, వన్యప్రాణుల నిర్వహణాలోపం, ఆక్రమణలు, నివాసస్థలాలను కోల్పోవడం, అతివినియోగం, కాలుష్యం, ఇతరత్రా హానికారక మానవచర్యలు వన్యప్రాణుల పాలిట మృత్యుపాశాలుగా మారుతున్నాయి. కారణం ఏదైతేనేం, మూగజీవాల మనుగడను ప్రశ్నార్థకం చేసే హక్కు మనకు లేదు. ఏ ఏటికా ఏడు దేశవ్యాప్తంగా అవాంఛితంగా, అన్యాయంగా ప్రాణాలు కోల్పోతున్న వన్యప్రాణుల సంఖ్య అత్యంత బాధాకరం. రోడ్డుమీద ప్రమాదం బారిన పడిన ఒక జంతువు చచ్చిపోతే దాని మృతకళేబరం అక్కడే మరిన్ని వాహనాల కింద పడి నలిగి పోతూ వుంటుందే తప్ప దానిని తొలగించే బాధ్యతను ఎవరూ పైన వేసుకోరు. ఎంత దయనీయం!

ప్రపంచంలోనే అతిపెద్ద వన్యప్రాణి సంపదను కలిగివున్న కేంద్రాలలో ఒకటి మన దేశం. ఒక అంచనా ప్రకారం దేశవ్యాప్తంగా 350 జాతుల క్షీరదాలు, 1,224 జాతుల పక్షులు, 408 జాతుల సరీసృపాలు, 197 జాతుల ఉభయచరాలు, 15,000 జాతుల పూలమొక్కలు ఉన్నాయి. ఉష్ణమండల వర్షారణ్యాలకు, ఆకురాల్చే ఋతుపవన అరణ్యాలు, తాజానీటి చిత్తడి నేలలు, మడుగులు, సరస్సులు, నదులు, మడ అడవులు, సముద్రప్రాంతాలు వంటివాటితోకూడిన అనేక రకాల జీవావరణాలకు మన దేశం పెట్టింది పేరు. సువిశాలమైన భారతదేశంలోని ప్రాకృతిక వనరులను, వాటిలోని వన్యప్రాణులను అన్ని రకాల ప్రమాదాల నుంచీ రక్షించుకోవాల్సిన బాధ్యత మనదే.

ప్రజలలో ప్రతి ఒక్కరిలోనూ వాటిపట్ల ప్రేమానురాగాలు వికసించాలి. 'మనుషులు కూడా మా నేస్తాలే' అన్న నమ్మకం ఆ మూగజీవాల్లో ఏర్పడాలి. ఇందుకు మనం వాటిపట్ల సుహృద్భావంతో మెలిగితే చాలు. కనిపించిన జంతువునల్లా కారణం లేకుండానే హతమార్చే బుద్ధిని మానుకోగలిగితే ఈ లక్ష్యం నెరవేరుతుంది. ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగాకానీ జంతుజాతులకు నష్టదాయకం కాని రీతిలో మన జీవన విధానాలు ఏర్పరచుకోవాలి. ప్రభుత్వాలు కూడా మరింత శ్రద్ధాసక్తులతో వాటికోసం పూర్తిస్థాయిలో సంరక్షణ చర్యలు చేపట్టాలి. అధికారులు జంతు సంరక్షణ చట్టాలను చిత్తశుద్ధితో అమలులోకి తేవాలి. వివిధ కారణాలవల్ల వాటికి ఎదురవుతున్న ముప్పు ఏ రూపంలో వున్నాసరే వాటిని నివారించడానికి కంకణబద్ధులమవుదాం.

ఎలాగంటే?

## విమానాల ప్రయాణానికి మూలం



**'ఆకాశంలో** విమానాలు తమ మార్గాల్ని ఎలా గుర్తిస్తుంటాయి? ఇంకా, రాత్రిళ్లు అయితే ఆకాశయానం మరింత కష్టం కదా?' అన్న సందేహం కొందరికి కలగవచ్చు. విమాన ప్రయాణం నిజానికి పెద్ద వైజ్ఞానికాంశం. కాస్త లోతుగా, సాంకేతిక విషయాలను అర్థం చేసుకోవలసి ఉంటుంది. వాటి గమ్యస్థానాల మధ్య ఆకాశంలో భూమ్మీది మాదిరిగా కాకుండా కనిపించని వాయుమార్గాలు ఉంటాయి. పైలట్లు తమకు అందే సంకేతాలు, సౌకర్యాల ద్వారా వాటిని చక్కగా గుర్తించి, ఆ మేరకు విమానాలను నడిపిస్తారు. ఏ రెండు ప్రదేశాల నడుమ అయినా నిర్దిష్ట దోవలు, వాటిని తెలిపే లైటింగ్స్ నిరంతరం పైలట్లకు అందుబాటులో ఉంటాయి. రాత్రిపూట అయితే మరింత శక్తివంతమైన లైట్ల ఆధారంగా వారు తాము వెళ్లవలసిన మార్గాల్ని గుర్తిస్తారు. కంప్యూటర్‌లతో తమ గమ్యస్థానానికి అనుకూలమైన దగ్గరి, ఆర్థికంగా చౌకయిన మార్గాన్ని గుర్తించి, ఆ మేరకు ప్రయాణ రూట్లను నిర్ధారిస్తారు. నేలమీది రోడ్లవలె ఎలా పడితే అలా కాకుండా రైలు మార్గాలలో ఎలాగైతే ట్రాఫిక్ నియంత్రణ వ్యవస్థలు నిరంతరం అప్రమత్తంగా ఉంటాయో అంతకు మించిన అప్రమత్తత విమానమార్గాల్లో ఉంటుంది.

# నిపుణ — విద్య ఉద్యోగ సమాచారం —

ఇండియన్ ఆర్మీలో హవల్దార్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

## పీజీ డిప్లొమాలు

**హైదరాబాద్‌లోని ఎంఎస్ఎంఈ- టూల్‌రూం కింది కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదల చేసింది.**



- **కోర్సు:** పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ విజువల్ అండ్ ఎంబడెడ్ సిస్టం (పీజీడీవీఈ) - 40
- **కోర్సు:** పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మెకాట్రానిక్స్ (పీజీడీఐఎం) - 40
- **అర్హతలు:** సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/బీటెక్ లేదా తత్సమాన కోర్సు ఉత్తీర్ణత.
- **ఎంపిక:** రాతపరీక్ష ద్వారా
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** అక్టోబర్ 9
- **వెబ్‌సైట్:** www.citdindia.org



## ఆర్మీలో హవల్దార్ పోస్టులు

- **మొత్తం ఖాళీలు:** 20
- **పోస్టు:** హవల్దార్ (సర్వేయర్ ఆటోమెటెడ్ కార్టోగ్రాఫర్)
- **అర్హతలు:** బీఏ/బీఎస్సీలో మ్యాథమెటిక్స్‌తోపాటు ఇంటర్ స్థాయిలో సైన్స్, మ్యాథ్స్ సబ్జెక్టులుగా చదివి ఉండాలి.
- **వయస్సు:** 2019, అక్టోబర్ 1 నాటికి 20-25 ఏండ్ల మధ్య ఉండాలి.
- **శారీరక ప్రమాణాలు:** కనీసం 167 సెం.మీ. (ప్రాంతాలను బట్టి ఎత్తుల్లో సడలింపు ఉంటుంది), ఛాతీ కనీసం 77 సెం.మీ. ఉండాలి.
- **ఎంపిక:** ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, స్క్రీనింగ్, రాతపరీక్ష ద్వారా
- **శిక్షణ:** ఎంపికైన అభ్యర్థులకు 19 వారాల బేసిక్ మిలిటరీ శిక్షణ ఇస్తారు. తర్వాత 58 వారాల టెక్నికల్ ట్రెయినింగ్ ఇచ్చి హవల్దార్‌గా పోస్టింగ్ ఇస్తారు.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** అక్టోబర్ 30
- **వెబ్‌సైట్:** http://www.joinindianarmy.nic.in

## ఎన్‌హెచ్ఏఐలో

**నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఏఐ)లో మేనేజర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **పోస్టు:** డిప్యూటీ మేనేజర్ (టెక్నికల్)
- **మొత్తం ఖాళీలు:** 30
- **పేస్కేల్:** రూ.15,600-39,100+ గ్రేడ్ పే రూ.5,400/-
- **అర్హతలు:** బీఈ/బీటెక్‌లో సివిల్ ఇంజినీరింగ్‌తోపాటు గేట్-2019 స్కోర్ ఆధారంగా
- **వయస్సు:** 30 ఏండ్లు మించరాదు.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** అక్టోబర్ 31
- **వెబ్‌సైట్:** https://nhai.gov.in

## ఢిల్లీ మెట్రోరైల్‌లో

**ఢిల్లీ మెట్రో రైల్ కార్పోరేషన్ లిమిటెడ్ కింది పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.**




- **మొత్తం ఖాళీలు:** 13
- **పోస్టుల వారీగా ఖాళీలు:** చీఫ్ ఇంజనీర్ (ట్రాక్,క్వాలిటీ)-6, జనరల్ మేనేజర్ (ఎన్విరాన్‌మెంట్, ఎలక్ట్రికల్, సేఫ్టీ)-7
- **అర్హతలు:** సంబంధిత సబ్జెక్టుల్లో డిప్లొమా/ డిగ్రీ లేదా బీఈ/ బీటెక్ లేదా ఎంఈ/ ఎంటెక్‌తోపాటు అనుభవం ఉండాలి.
- **ఎంపిక:** ఇంటర్వ్యూ/ గ్రూప్ డిస్కషన్, వైద్యపరీక్షల ద్వారా
- వీటితోపాటు సేఫ్టీ, ట్రాక్, క్వాలిటీ, ఎలక్ట్రికల్, ఎస్ &టీ, ఎన్విరాన్‌మెంటల్ విభాగాల్లో ఖాళీలు ఉన్నాయి. వాటి వివరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు.
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** అక్టోబర్ 10
- **వెబ్‌సైట్:** http://www.delhimetrorail.com

# ధర్మగంట

## ఏడాదిగా అందని పాస్‌పుస్తకాలు

- కోర్టు తీర్పు పట్టని రెవెన్యూ అధికారులు
- ఎకరాకు రూ.20 వేలు ఇవ్వాలంటున్న వీఆర్వో
- 4.09 ఎకరాలు కాస్తులో ఉన్నా సంక్షేమ పథకాలు దూరం
- 'ధర్మగంట'ను ఆశ్రయించిన నల్లగొండ జిల్లా గుడివాడ సోదరులు



భూమి రిజిస్ట్రేషన్ పత్రాలు చూపుతున్న బాధిత రైతు రాచకొండ వెంకన్న

**కేతేపల్లి:** తాము కొని రిజిస్ట్రేషన్ చేయించుకున్న 4.09 ఎకరాల భూమికి పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇవ్వాలని కోరుతూ ఇద్దరు రైతు సోదరులు ఏడాదిగా తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదు. ఆ భూమికి సరైన ఆధారాలు లేవంటూ అధికారులు చెప్పడంతో బాధితులు జిల్లా కోర్టును ఆశ్రయించారు. పత్రాలను పరిశీలించిన కోర్టు సదరు రైతులు కొన్న భూమికి సంబంధించిన పత్రాలు సరిగానే ఉన్నాయని, పాస్‌పుస్తకాలు జారీచేయాలని తీర్పు చెప్పింది. ఆ తీర్పు కాపీని అధికారులకు చూపినా వారు పట్టించుకోవడం లేదు. పైగా వీఆర్వో ఎకరాకు రూ.20 వేల చొప్పున డిమాండ్‌చేస్తుండటంతో నల్లగొండ జిల్లా బాధితులు 'ధర్మగంట'ను ఆశ్రయించారు.

నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం గుడివాడ గ్రామానికి చెందిన అన్నదమ్ములు రాచకొండ వెంకన్న, రాచకొండ నాగయ్య గ్రామ శివారులోని సర్వే నంబర్లు 248/అలో 10 గుంటలు, 249/ఈలో 26 గుంటలు, 254/ఓలో 34 గుంటలు, 265/ఊ/1లో ఎకరం భూమిని తాడూరి శంకరయ్య అనే రైతు వద్ద కొన్నారు. సర్వే నంబర్ 266/గలో ఎకరం భూమిని మడ్డి మంగమ్మ వద్ద, సర్వే నంబర్లు 248/ర/2లో 16 గుంటలు, 267/ఇలో 3 గుంటల భూమిని కొడిదెల మల్లయ్య వద్ద మొత్తంగా 4.09 ఎకరాలను 16 జూలై 2017న కొన్నారు. అప్పటి నుంచి ఆ భూమిలో వారే కాస్తులో ఉంటూ సాగుచేసుకొంటున్నారు. ఇందులో 2.29 ఎకరాలు వెంకన్న పేరిట, 1.20 ఎకరాలను నాగయ్య పేరిట 16 జూలై 2018లో రిజిస్ట్రేషన్ చేయించుకొన్నారు. అదేరోజు భూమికి సంబంధించిన పాస్‌పుస్తకం అందించాలని కోరుతూ సంబంధిత పత్రాలతో తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకొన్నారు. ఏడాది గడిచినా పాస్‌పుస్తకాలు మాత్రం అందలేదు. కొన్న భూమికి సరైన ఆధారాలు లేవంటూ అధికారులు చెప్పడంతో వారు జిల్లా కోర్టును ఆశ్రయించారు. పత్రాలు పరిశీలించిన కోర్టు సదరు రైతులు కొనుగోలు చేసిన భూమికి సంబంధించిన పత్రాలు సరిగానే ఉన్నాయని, పట్టాదారు పాస్‌పుస్తకాలు అందించాలని తీర్పు చెప్పింది. తీర్పు కాపీని అధికారులకు చూపినా వారు పట్టించుకోవడం లేదని, పైగా వీఆర్వో ఎకరాకు రూ.20 వేల చొప్పున ఇస్తేనే పాస్‌పుస్తకాలు వస్తాయని చెప్తున్నాడని బాధిత రైతులు వాపోతున్నారు. ఈ విషయమై గ్రీవెన్స్‌లో ఆర్డీవోకు వినతిపత్రం అందించినా స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడంలేదని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పాస్‌పుస్తకాలు ఇప్పించాలని రైతు వెంకన్న వేడుకొంటున్నారు.

### పక్క రైతు ఫిర్యాదుతోనే ఇవ్వడం లేదు

వెంకన్న, నాగయ్య భూములకు పాస్ పుస్తకాలు ఇచ్చే విషయంలో మా నుంచి ఎటువంటి ఇబ్బందులు లేవు. వారు కొన్న భూమికి వాళ్ల పాలివాడైన పక్క రైతు సూరయ్య నడుమ జరుగుతున్న పంచాయితీ వల్లే ఇన్ని రోజులు పాస్‌పుస్తకాలు ఇవ్వలేకపోయాం. రైతులకు రిజిస్ట్రేషన్ చేయించిన భూమికి కబ్జాలో ఉన్న భూమికి సర్వే నంబర్లలో చాలా వ్యత్యాసాలున్నాయి. సర్వే నంబర్లు 254, 266లో రెవెన్యూ లెక్కల కన్నా అదనంగా భూమి ఉన్నది. సంబంధిత రైతుల నుంచి తాము డబ్బులు డిమాండ్ చేశామనడం అవాస్తవం.

- సోమయ్య, గుడివాడ వీఆర్వో

## జలాంతర్గామి క్షిపణి పరీక్ష విజయవంతం

- ఉత్తర కొరియా వెల్లడి

**సియోల్, అక్టోబర్ 3:** జలాంతర్గామి నుంచి ప్రయోగించే క్షిపణి పరీక్ష విజయవంతమైందని ఉత్తర కొరియా గురువారం ప్రకటించింది. ఈ పరీక్ష విజయవంతం కావడంతో తమ సైనిక సామర్థ్యం మరింత బలపడిందని, అంతేగాక పలు దేశాలతో (ప్రధానంగా అమెరికాను దృష్టిలో ఉంచుకొని) ఉత్తర కొరియాకు ఉన్న ముప్పును సమర్థంగా ఎదుర్కొనే సత్తాను సాధించామని తెలిపింది. బుధవారం జరిపిన ఈ క్షిపణి పరీక్షను ఎక్కడ చేపట్టామన్న విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. 2016లో తొలిసారిగా ఈ క్షిపణి మొదటి వర్షన్‌ను పరీక్షించిన ఉత్తర కొరియా.. తాజాగా మూడో వర్షన్‌ను పరీక్షించింది. గతంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఉత్తర కొరియా నాయకుడు కిమ్ జోంగ్ ఉన్ మధ్య జరిగిన శాంతి చర్చలు విఫలమైన విషయం తెలిసిందే. అయితే శనివారం ఇరుదేశాల మధ్య మళ్లీ దౌత్య చర్చలు జరుగనున్న నేపథ్యంలో తాజాగా ఉత్తర కొరియా క్షిపణి పరీక్ష నిర్వహించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రధానంగా ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా ఎదుర్కోవడానికి తాము సిద్ధమే అన్న సందేశాన్ని అమెరికాకు పంపడం కోసమే ఈ పరీక్ష నిర్వహించినట్లు తెలుస్తున్నది. మరోవైపు క్షిపణి పరీక్ష విజయవంతం కావడంపై కిమ్ జోంగ్ ఉన్ సంతోషాన్ని వ్యక్తం చేశారని, అభినందనలు తెలిపారని ఉత్తర కొరియా అధికారులు తెలిపారు.



ఉత్తరకొరియా నిర్వహించిన జలాంతర్గామి క్షిపణి పరీక్ష దృశ్యం

# 'వందేభారత్' ప్రారంభం

### న్యూఢిల్లీ-కట్రా మధ్య 4 గంటలు తగ్గనున్న ప్రయాణ సమయం

### జెండా ఊపి ప్రారంభించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా • వందేభారత్‌తో కశ్మీర్ అభివృద్ధిపథంలో నడుస్తుందని ఆకాంక్ష

**న్యూఢిల్లీ, అక్టోబర్ 3:** దేశ రాజధాని ఢిల్లీ నుంచి జమ్ముకశ్మీర్‌లోని కట్రా వరకు నడిచే వందే భారత్ ఎక్స్‌ప్రెస్(ట్రైన్ 18) గురువారం ప్రారంభమైంది. న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో ఈ రైలును కేంద్ర హోంమంత్రి అమిత్ షా జెండా ఊపి ప్రారంభించారు. కేంద్రమంత్రులు పీయూష్ గోయల్, హర్షవర్దన్, జితేందర్ సింగ్‌తో పాటు పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కట్రాలోని వైష్ణోదేవి ఆలయానికి వెళ్లే భక్తులకు ఈ రైలు ఎంతో ఉపయోగపడనున్నది. న్యూఢిల్లీ-కట్రా మధ్య ప్రస్తుతం ప్రయాణ సమయం 12 గంటలు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌తో ఈ సమయం 8 గంటలకు తగ్గనున్నది. మంగళవారం మినహా మిగతా అన్ని రోజుల్లో ప్రయాణించనున్న ఈ రైలు వాణిజ్య సేవలు అక్టోబర్ 5 నుంచి అందుబాటులోకి రానున్నాయి.



ఢిల్లీలో వందేభారత్ సెమీ హై స్పీడ్ రైలును ప్రారంభించడానికి ముందు పరిశీలిస్తున్న కేంద్రహోం మంత్రి అమిత్‌షా



ఢిల్లీ నుంచి కట్రాకు నడిపే వందేభారత్ భారత్ సెమీ హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్ ఇదే

### కశ్మీర్ అభివృద్ధి పథంలో పయనిస్తుంది: అమిత్ షా

'జమ్ముకశ్మీర్ అభివృద్ధికి ఆర్టికల్ 370 పెద్ద అడ్డంకి.. ఢిల్లీ-కట్రా మధ్య నడిచే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభంతో జమ్ముకశ్మీర్ అభివృద్ధి పథంలో కొనసాగనున్నది' అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ఆయన ఢిల్లీ రైల్వే స్టేషన్ నుంచి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జమ్ముకశ్మీర్ ప్రజలకు ఈ రైలు పెద్ద బహుమతి అన్నారు. ఆధ్యాత్మిక పర్యాటకానికి ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. 'దేశ ఐక్యతకు, జమ్ముకశ్మీర్ అభివృద్ధికి ఆర్టికల్ 370 పెద్ద అడ్డంకి అని నేను నమ్ముతున్నాను. కశ్మీర్‌కు స్వయంప్రతిపత్తిని రద్దు చేయడంతో అక్కడ ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించడం సాధ్యమవుతుంది. రానున్న 10 ఏండ్లలో దేశంలో అత్యంత అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో జమ్ముకశ్మీర్ నిలుస్తుంది' అని షా అన్నారు. రైల్వేశాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. 2022 ఆగస్టు 15 నాటికి కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రైల్వేలను అనుసంధానం చేస్తామన్నారు.

### రైలులోని విశేషాలు

- ఈ రైల్లో మొత్తం 16 పూర్తి ఎయిర్ కండీషన్ కోచ్‌లున్నాయి. రెండు ఎగ్జిక్యూటివ్ కోచ్‌లను సెన్సర్ డోర్లు కలిపేలా ఏర్పాటు చేశారు.
- ప్రతీ కోచ్‌లో 180 డిగ్రీల కోణంలో తిరిగే సీట్లు ఉన్నాయి.
- ఐస్‌క్రీమ్, స్వాగత పానీయాలు (వెల్‌కమ్ డ్రింక్స్) పెట్టేందుకు ఫ్రీజర్ ఏర్పాటు చేశారు.
- వేడి వేడి టీ, కాఫీ వంటి పానీయాల కోసం మూడు హాట్ కేసులు, చల్లటి మంచి నీటి కోసం రెండు బాటిల్ కూలర్లు అమర్చారు.
- ప్రయాణికులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు ప్యూరిఫైయర్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.
- ట్రైన్ పైలెట్లకు, గార్డులకు మధ్యప్రత్యక్ష సమాచార మార్పిడి కోసం ఫోన్ హ్యాండ్ సెట్లు ఉన్నాయి.
- ప్రయాణికులకు హానికరమైన సూర్య కిరణాలు తగులకుండా యాంటీ-స్పాల్ ఫిల్ములను కిటికీ అద్దాల్లో వాడారు. అద్దాలు పగిలిపోకుండా కూడా ఇవి సాయపడుతాయి.
- గంటకు 130 కి.మీ వేగంతో ప్రయాణించే వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో ప్లాస్టిక్ బాటిల్స్‌ను రీసైకిల్ చేయడానికి మొదటి, చివరి కోచ్‌లలో క్రషింగ్ మెషిన్లను ఏర్పాటు చేశారు.
- వీటితో పాటు సీసీటీవి పర్యవేక్షణ, ఆటోమేటిక్ డోర్స్, ఎల్‌ఈడి తెరలు, కంప్యూటరైజ్డ్ సిస్టం తదితరాలు ట్రైన్ 18కు అదనపు హంగులుగా ఉన్నాయి.

## ట్యాంక్ ఎక్కిన రైతులు

- తమ భూములకు పాస్‌పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్
- మహబూబాబాద్ జిల్లా నారాయణపురంలో ఘటన
- కేసముద్రం తాసిల్దార్ హామీతో దిగివచ్చిన రైతులు



వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన తెలుపుతున్న మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురం రైతులు

**కేసముద్రంటౌన్:** తమ భూములకు పాస్‌పుస్తకాలు అందించి న్యాయంచేయాలని డిమాండ్‌చేస్తూ మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురం గ్రామానికి చెందిన తొమ్మిది మంది రైతులు గురువారం వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. 15 సర్వే నంబర్లలో 700 మంది రైతులకు 1,684 ఎకరాలకు గతంలో పాస్‌పుస్తకాలు ఉండగా పంట రుణాలు, సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు తీసుకొని వ్యవసాయంచేస్తూ జీవిస్తున్నారు. భూమి అమ్మకాలు, కొనుగోళ్లు చేసిన సమయంలోనూ అధికారులు పాస్‌పుస్తకాలు జారీచేశారు. భూరికార్డుల ప్రక్షాళన సమయంలో ఈ 1,684 ఎకరాల భూమి అటవీశాఖకు సంబంధించినదిగా అధికారులు భావించి తమకు పాస్‌పుస్తకాలు ఇవ్వలేదని బాధితులు వాపోయారు. ఇప్పటికే మూడుసార్లు రైతుబంధుతోపాటు రైతుబీమాకు సైతం అనర్హులమయ్యామని ఆవేదన వ్యక్తంచేశారు. విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని, ఫారెస్టు, రెవెన్యూ అధికారులు వచ్చి జాయింట్ సర్వే నిర్వహించి రోజులు గడుస్తున్నా ఎలాంటి ఫలితం లేదని ఆరోపించారు. కొన్ని నెలల నుంచి వివిధ కారణాలతో గ్రామంలో 15 మంది రైతులు మృతి చెందగా పాస్‌పుస్తకాలు లేకపోవడంతో రూ.5లక్షల రైతుబీమా పొందలేకపోయారని ఆందోళన వ్యక్తంచేశారు. 56 ఏండ్ల కింద రైతులకు పట్టాలు ఇచ్చి నేడు అటవీ భూమి అంటూ అధికారులు కొత్త పాస్‌పుస్తకాలు ఇవ్వడం లేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు పాస్‌పుస్తకాలు అందించాలని డిమాండ్‌చేశారు. విషయం తెలుసుకొన్న తాసిల్దార్ సురేశ్‌కుమార్, ఎస్సై సతీశ్ ఘటనా స్థలానికి చేరుకొని బాధిత రైతులతో మాట్లాడారు. సమస్య పరిష్కారానికి శాంతియుత పద్ధతిలో పోరాడాలని, టాంక్ ఎక్కి ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం సరికాదని సూచించారు. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించి కిందకు దిగివచ్చారు.

# సింగరేణిలో మహిళాశక్తి

- అన్ని విభాగాల్లో 'రాణి'స్తున్న ఉద్యోగినులు
- సీఎం కేసీఆర్ చొరవతో పెరుగుతున్న కార్మికులు
- 1000 నుంచి 1,388కి పెరిగిన సంఖ్య

**సింగరేణి సంస్థలో స్త్రీ శక్తి పెరుగుతున్నది. ఒకప్పుడు తక్కువ సంఖ్యలో మహిళా ఉద్యోగులు ఉండగా.. ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు చొరవతో వీరి సంఖ్య ప్రస్తుతం వేయికి పైగా చేరుకొన్నది. నేరుగా నోటిఫికేషన్లు జారీచేయడం, కారుణ్య నియామకాల ద్వారా తీసుకోవడంతో మహిళల సంఖ్య నానాటికి పెరుగుతున్నది. కార్పొరేట్ ఉద్యోగాలు వదులుకొని తల్లిదండ్రులు, నల్లనేల రుణం తీర్చుకోవడానికి సింగరేణి ఉద్యోగాల్లో చేరుతున్నారు. పురుషులతో సమానంగా 'మేము సైతం' అంటూ అన్ని విభాగాల్లో రాణిస్తున్నారు.**





మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్‌లోని వర్క్‌షాప్‌లో మోటర్ రిపేర్ చేస్తున్న మహిళా కార్మికులు, జీఎం కార్యాలయంలో క్లరికల్ విధుల్లో మహిళా ఉద్యోగి

| ఏరియా | మహిళా ఉద్యోగులు |
|---|---|
| కొత్తగూడెం | 57 |
| ఇల్లందు | 62 |
| మణుగూరు | 64 |
| కార్పొరేట్(హైదరాబాద్) | 271 |
| భూపాలపల్లి | 87 |
| రామగుండం-1 | 232 |
| రామగుండం-2 | 51 |
| రామగుండం-3 | 42 |
| బెల్లంపల్లి | 90 |
| మందమర్రి | 223 |
| శ్రీరాంపూర్ | 109 |
| ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ | 91 |
| జైపూర్ ఎస్టీపీపీ | 09 |
| మొత్తం | 1,388 |

**శ్రీరాంపూర్:** తెలంగాణ సర్కారు మహిళలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నది. సింగరేణి సంస్థలో ఉద్యోగావకాశాలు కల్పిస్తూ అండగా నిలుస్తున్నది. సీఎం కేసీఆర్ చొరవతో నేరుగా నోటిఫికేషన్, కారుణ్య నియామకాలు జరుగుతుండటంతో సంస్థలో మహిళా ఉద్యోగుల సంఖ్య పెరుగుతున్నది. బొగ్గు గనుల్లో మహిళలకు ఉద్యోగాలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వం చట్ట సవరణ చేయడం, సుప్రీం కోర్టు కూడా మహిళా రిజర్వేషన్ ప్రకారం ఉద్యోగాలు కల్పించాలని ఆదేశించడంతో సింగరేణి సంస్థ మహిళల్ని నియమిస్తున్నది. గత జనవరి వరకు చాలా మంది మహిళలు పదవీ విరమణ చేయడంతో.. వారి సంఖ్య 1,000కి తగ్గింది. తెలంగాణ సర్కారు నేరుగా జూనియర్ అసిస్టెంట్ నోటిఫికేషన్, కారుణ్య నియామకాలు చేపట్టడంతో ఆ సంఖ్య ప్రస్తుతం 1,388కి చేరుకొన్నది. బొగ్గు పరిశ్రమల్లో మహిళలకు కూడా పురుషులతో సమానంగా అవకాశాలు కల్పిస్తుండటంతో మహిళా ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం సింగరేణి సంస్థలో మొత్తం 48 వేల మంది కార్మికులతోపాటు సిబ్బంది పనిచేస్తున్నారు. మహిళా ఉద్యోగులకు ఉపరితలంలోని వివిధ విభాగాల్లో సంస్థ పని కల్పిస్తున్నది. వైద్యపరంగా విధుల నిర్వహణకు అనర్హులైన వారు, మహిళలు వారి కూతుర్లకు ఉద్యోగాలు చేసేందుకు అవకాశం కల్పిస్తున్నారు. యాజమాన్యం కూడా మెడికల్ అన్‌ఫిట్ అయిన కార్మికుల పిల్లలకు ఒక్కరే కూతురు ఉన్నవారు, పెండ్లికాని అమ్మాయిలకు, పెండ్లి అయి వివిధ కారణాలతో భర్త ఇంటికి దూరంగా ఉండే మహిళలకు, తండ్రి చనిపోయిన ఆడపిల్లలకు.. సంస్థ కారుణ్య ఉద్యోగాలు కల్పించి అక్కున చేర్చుకొన్నది. దీంతో కార్మికుల బిడ్డలు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు కాకుండా సింగరేణిలో కారుణ్య ఉద్యోగాల్లో భర్తీ అయి ఇక్కడే తమ సేవలను అందిస్తున్నారు. ఇప్పటివరకు మహిళా ఉద్యోగులను ఎక్కువగా గనుల్లో మందుగుండు పేల్చడానికి ఉపయోగించే గుట్కులు (క్లేపిల్) తయారీలో వినియోగించుకొనేవారు. గుట్కుల తయారీని ప్రైవేట్‌కు అప్పగించడంతో సింగరేణివ్యాప్తంగా ఉన్న గుట్కుల షెడ్డుల్లో పనిచేస్తున్నవారిని వివిధ విభాగాలకు బదిలీచేశారు. ప్రస్తుతం సింగరేణిలో 2.8 శాతం మంది మహిళా ఉద్యోగులు పనిచేస్తున్నారు.



## తెలుగు సంగీత దర్శకుడి గిన్నిస్ రికార్డ్

**హైదరాబాద్:** తెలుగు సినీ సంగీత దర్శకుడు వోగేటి నాగవెంకటరమణమూర్తి లాంగెస్ట్ మారథాన్ చర్చ్ ఆర్గాన్ ప్లేయింగ్ అంశంలో గిన్నిస్ రికార్డు నెలకొల్పారు. మేళకర్త 72 రాగాలను 63 గంటలపాటు తన సంగీత సాధనంపై వాయించి ఆయన ఈ ఘనత సాధించారు. లండన్‌లోని హ్యామర్‌స్మిత్‌లో యూకే కాలమానం ప్రకారం అక్టోబర్ 2వ తేదీ రాత్రి పది గంటలకు తన ప్రయత్నంలో విజయం సాధించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించారు. గతంలో ఈ రికార్డు 60 గంటల ఒక నిమిషం, 25 సెకండ్లుగా ఉన్నది. యునైటెడ్ కింగ్‌డమ్ తెలుగు అసోసియేషన్, అమెరికాకు చెందిన వెన్నం ఫౌండేషన్, తెలుగు రాష్ట్రాలకు చెందిన స్వరనిధి సంస్థలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి.

## ప్రవాస భారతీయుడి కిడ్నాప్.. హత్య

- కారులో లభ్యమైన మృతదేహం

**వాషింగ్టన్:** అమెరికాలో నివాసం ఉంటున్న ఓ సంపన్న ప్రవాస భారతీయుడిని గుర్తు తెలియని దుండగులు కిడ్నాప్ చేసి హత్య చేశారు. అధికారులు అతడి మృతదేహాన్ని కొండ ప్రాంతంలో ఆయన స్నేహితురాలి కారులోనే గుర్తించారు. కాలిఫోర్నియాలోని శాంతాక్రూజ్ ప్రాంతంలోని ప్లెజర్ పాయింట్ రోడ్‌లో నివాసం ఉంటున్న తుషార్ ఆత్రే (50) 'ఆత్రేనెట్' పేరుతో డిజిటల్ మార్కెటింగ్ కంపెనీతోపాటు పలు కంపెనీలను నిర్వహిస్తున్నారు. మగళవారం తెల్లవారుజామున గుర్తు తెలియని కొందరు దుండగులు తలుపులు విరగొట్టి ఇంట్లోకి చొరబడి ఆయనను కిడ్నాప్ చేశారు. ఇంటి ఆవరణలో ఉన్న ఆయన స్నేహితురాలికి చెందిన బీఎండబ్ల్యూ కారులోకి బలవంతంగా ఎక్కించుకొని వెళ్లిపోయారు. ఇంట్లోనే ఉన్న ఒక వ్యక్తి ఈ దృశ్యాన్ని చూసి వెంటనే పోలీసులకు ఫోన్ చేశారు. అధికారులు ఘటనాస్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. మధ్యాహ్నం శాంతాక్రూజ్‌లోని కొండ ప్రాంతంలో ఆత్రేకు చెందిన కారు ఉండటాన్ని గుర్తించారు. అక్కడికి వెళ్లి చూడగా ఆత్రే విగతజీవిగా కనిపించాడు. పూర్తి దర్యాప్తు అనంతరం ఆత్రేను హత్యచేసినట్టు బుధవారం అధికారికంగా ప్రకటించారు. దొంగతనం కోసమే ఈ హత్య జరిగినట్టు భావిస్తున్నామని శాంతాక్రూజ్ పోలీసులు తెలిపారు. నిందితుల కోసం గాలిస్తున్నట్టు చెప్పారు. ఆత్రే మృతిపట్ల ఆయన కంపెనీల ఉద్యోగులు, స్నేహితులు సంతాపం తెలిపారు.

# చిదంబరం రిమాండ్ పొడిగింపు

- ఈ నెల 17 వరకూ జైలులోనే..
- సీబీఐ ప్రత్యేక కోర్టు ఆదేశం
- ఇంటి భోజనానికి అనుమతి
- బెయిల్ కోసం సుప్రీంకోర్టులో కాంగ్రెస్ నేత పిటిషన్



**న్యూఢిల్లీ, అక్టోబర్ 3:** ఐఎన్‌ఎక్స్ మీడియా కేసులో కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పీ చిదంబరం జ్యుడీషియల్ కస్టడీని ఈ నెల 17 వరకు పొడిగిస్తూ ప్రత్యేక కోర్టు ఆదేశాలు జారీచేసింది. చిదంబరం జ్యుడీషియల్ కస్టడీ గడువు ముగిసిపోవడంతో గురువారం ఆయనను సీబీఐ అధికారులు ఢిల్లీలోని సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం ముందు ప్రవేశ పెట్టారు. ఆయన జ్యుడీషియల్ రిమాండ్‌ను పొడిగించాలన్న సీబీఐ అభ్యర్థనపై సానుకూలంగా స్పందిస్తూ ప్రత్యేక కోర్టు జడ్జి అజయ్‌కుమార్ కుహర్ ఈ నెల 17 వరకు జ్యుడీషియల్ రిమాండ్ పొడిగించారు. వివిధ ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న రీత్యా చిదంబరం తన ఇంటి భోజనం తెప్పించుకునేందుకు అనుమతించాలని తీహార్ జైలు అధికారులను ఆదేశించారు. జైలు ఆహారానికి అలవాటు పడనందువల్ల చిదంబరం నాలుగు కిలోల బరువు తగ్గారని ఆయన తరపు న్యాయవాది వాదించారు. మరోవైపు తన బెయిల్ పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించడాన్ని సవాల్ చేస్తూ చిదంబరం సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఆయన తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదిస్తూ.. '15 రోజుల గరిష్ఠ సీబీఐ కస్టడీతోపాటు చిదంబరం 42 రోజులుగా జైలులోనే ఉన్నారు. ఎటువంటి దర్యాప్తు అవసరం లేకున్నా కస్టడీలో ఉన్న వ్యక్తిని శిక్ష రూపంలో జైలులో కొనసాగిస్తున్నారు. అజ్ఞాత వ్యక్తులు, ధ్రువీకృతం కానీ ఆరోపణల ఆధారంగా 'శిక్ష రూపంలో' జైలులో కొనసాగించడం సరికాదు. జ్యుడీషియల్ కస్టడీని ప్రాసిక్యూషన్.. శిక్షగా వాడేందుకు ప్రయత్నిస్తున్న సంగతిని కోర్టు పరిగణనలోకి తీసుకోవాలి' అని సిబల్ పేర్కొన్నారు. ఐఎన్‌ఎక్స్ మీడియా మాజీ ప్రమోటర్లు ఇంద్రాణి, పీటర్ ముఖర్జీల నుంచి చిదంబరం చట్ట విరుద్ధంగా లబ్ధి పొందలేదన్నారు. ధ్రువీకృతం గానీ ఆరోపణల ఆధారంగా బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం చేస్తామని నిర్ధారణకు రావడం సరి కాదని వాదించారు. పిటిషనర్ గత చరిత్రలో తప్పుబట్టిన దాఖలాలు లేవని, కనుక చిదంబరం దేశం విడిచి పారిపోయే అవకాశాలే లేవని సిబల్ వాదించారు. బెయిల్ పిటిషన్‌పై నిర్ణయం తీసుకునే వరకు తాత్కాలిక బెయిల్ మంజూరు చేయాలని కోరారు. వచ్చేవారం దసరా సెలవులు ఉన్నందున అత్యవసరంగా బెయిల్ పిటిషన్‌ను విచారించాలని ధర్మాసనాన్ని కోరారు. ఒకవేళ చిదంబరం అత్యవసర విచారణ కావాలని కోరుకుంటే ఆయన పిటిషన్‌ను చీఫ్ జస్టిస్ రంజన్ గొగోయ్‌కు సిఫారసు చేస్తానని జస్టిస్ ఎన్వీ రమణ తెలిపారు. చిదంబరం బెయిల్ పిటిషన్ విచారణను ఎప్పుడు విచారించాలన్న సంగతిని చీఫ్ జస్టిస్ రంజన్ గొగోయ్ నిర్ణయిస్తారని జస్టిస్‌లు ఎన్వీ రమణ, సంజీవ్ ఖన్నా, కృష్ణ మురారీలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. 2004-14 మధ్య కేంద్ర ఆర్థిక, హోంశాఖల మంత్రిగా పనిచేసిన చిదంబరాన్ని ఐఎన్‌ఎక్స్ మీడియా కేసులో సీబీఐ ఈ ఏడాది ఆగస్టు 21న అరెస్ట్ చేసింది. దీనిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) 2017లో కేసు నమోదుచేసింది.



సంక్షేమభవన్‌లో నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి సత్యవతి రాథోడ్

## గిరిజన బిడ్డలకు పౌష్టికాహారం

### అంగన్‌వాడీ కేంద్రాలతో గిరిజనసంక్షేమశాఖ సమన్వయం: మంత్రి సత్యవతి రాథోడ్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** గిరిజన ప్రాంతాల పిల్లలు, మహిళలు పౌష్టికాహార లోపం అధిగమించేలా అంగన్‌వాడీ కేంద్రాలతో సమన్వయం చేసుకుని గిరిజన సంక్షేమశాఖ పనిచేయాలని గిరిజన, మహిళా, శిశుసంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. పోషణ్ అభియాన్ కింద అమలుచేస్తున్న గిరిపోషణ్ పథకం ఇబ్బందులపై అధికారులతో సంక్షేమభవన్‌లో గురువారం నిర్వహించిన సమీక్షలో మంత్రి మాట్లాడుతూ.. గిరిపోషణ్ ద్వారా రూ.6 కోట్లతో 414 అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా 13 వేల మందికి పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని, పథకాన్ని గిరిజన ప్రాంతాలన్నింటికీ విస్తరించేందుకు సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి, కేంద్రంపై ఒత్తిడి తెస్తామని చెప్పారు. కేంద్రంపై పూర్తిగా ఆధారపడకుండా గిరిజనుల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతైనా ఖర్చుచేస్తుందని మంత్రి తెలిపారు. పథకం అమలులో కలిగే ఇబ్బందులను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని చెప్పారు. సమావేశంలో ముఖ్య కార్యదర్శి జగదీశ్వర్, డైరెక్టర్ విజయేంద్ర బోయి, గిరిజనసంక్షేమశాఖ కమిషనర్ క్రిస్టినా జడ్ చొంగ్తు, అధికారులు, ఏటూరునాగారంలోని ఐదు మండలాల సీడీపీవో, ఐసీడీఎస్, అంగన్‌వాడీ అధికారులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ
చిత్రం
[ కరీంనగర్ ]
శుక్రవారం 4 అక్టోబర్ 2019

**'దర్శకుడిగా స్పై థ్రిల్లర్ నా ఫేవరేట్ జోనర్. 'మిషన్ ఇంపాజిబుల్' 'బోర్న్' సిరీస్ లాంటి సినిమా చేయాలనే నా కల 'చాణక్య'తో నెరవేరింది' అని అన్నారు తిరు. ఆయన దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'చాణక్య'. గోపీచంద్, మెహరీన్ జంటగా నటిస్తున్నారు. రామబ్రహ్మం సుంకర ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ నెల 5న ఈ చిత్రం విడుదలకానుంది. ఈ సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో తిరు పాత్రికేయులతో ముచ్చటించారు. ఆ విశేషాలివి..**

# లవ్‌ట్రాక్ మార్చమన్నారు!


తిరు

ఆంధ్రా, తమిళనాడు సరిహద్దుల్లో మా ఊరు ఉండటంతో చిన్నతనం నుంచి తెలుగు సినిమాలు చూస్తూ పెరిగాను. చిరంజీవికి వీరాభిమానిని. దర్శకుడిగా తమిళంలో విశాల్‌తో మూడు సినిమాలు చేశాను. దర్శకుడు శివ నాకు మంచి మిత్రుడు. గోపీచంద్‌తో అతడు రూపొందించిన 'శౌర్యం' సినిమా చూశాను. అందులో గోపీచంద్ నటన, బాడీలాంగ్వేజ్ నన్ను ఆకట్టుకున్నాయి. అతడితో ఎప్పటికైనా యాక్షన్ సినిమా చేయాలని నిర్ణయించుకున్నాను. ఏడాదిన్నర క్రితం 'చాణక్య' కథ గోపీచంద్‌కు వినిపించాను. వెంటనే ఓకే చెప్పారు. అయితే లవ్‌ట్రాక్‌లో గోపీచంద్ ఇదివరకు చేసిన సినిమాల ఛాయలు కనిపించడంతో వాటిలో మార్పులు చేయమని సూచించారు. అది తప్ప కథలో ఎలాంటి మార్పులు చేయలేదాయన.

**మంచి చెడు మధ్య పోరు**

తెలుగులో ఇదివరకు వచ్చిన గూఢచారి సినిమాలతో పోలిస్తే విస్తృత పరిధిలో యూనివర్సల్ కాన్సెప్ట్‌తో సినిమాను తెరకెక్కించాం. అన్ని భాషలకు కనెక్ట్ అవుతుంది. 'చాణక్య' అనే రహస్య ఆపరేషన్ ప్రధానంగా ఈ కథ సాగుతుంది. ఆ మిషన్ లక్ష్యమేమిటన్నది ఉత్కంఠను పంచుతుంది. వాణిజ్య విలువలతో పాటు వాస్తవికతను బ్యాలెన్స్ చేస్తూ రూపొందించాం. భావోద్వేగాలతో ముడిపడిన స్పై థ్రిల్లర్ ఇది. గోపీచంద్ పాత్ర స్టైలిష్‌గా, హుందాగా ఉంటుంది. మాస్ డైలాగ్‌లు ఇందులో వినిపించవు. ఇండియా-పాక్ శత్రుత్వం కథలో ఓ అంతర్భాగంగానే ఉంటుంది. అదే ప్రధానాంశం కాదు. మంచి, చెడుకు మధ్య జరిగే పోరు ఇది. రా, సీఐఏ లాంటి సంస్థల పనితీరు ఎలా ఉంటుంది? రహస్య ఆపరేషన్స్ ఎలా నిర్వహిస్తారు? గూఢచారిలు ఏ విధంగా పనిచేస్తుంటారో పరిశోధించి కథ, కథనాల్ని రాసుకున్నాను. బ్లాక్ టైగర్‌గా పిలవబడే రవీంద్ర అనే నిజమైన గూఢచారిని స్ఫూర్తిగా తీసుకొని హీరో పాత్రను డిజైన్ చేశాను. బాలీవుడ్‌లో రూపొందిన 'ఏక్థా టైగర్', 'డీడే', 'టైగర్ జిందా హై' సినిమాలతో ఈ కథకు ఎలాంటి పోలికలు ఉండవు.

**భయపడిపోయాను..**

రాజస్థాన్‌లో యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరిస్తున్న సమయంలో గోపీచంద్ బైక్‌పై నుంచి పడటంతో తీవ్రంగా గాయపడ్డారు. ఆ ప్రమాదం చూసి నేను చాలా భయపడిపోయాను. కానీ గోపీచంద్ మాత్రం ఆత్మవిశ్వాసాన్ని కోల్పోలేదు. ఆ ప్రమాదం కారణంగా సినిమా తిరిగి ప్రారంభం అవుతుందో, లేదో అనుకున్నాను. కానీ గోపీచంద్ మాత్రం ఐసీయూలో ఉండి కూడా రెండు నెలల్లో షూటింగ్‌కు వస్తానని చెప్పారు. ఆయన పూర్తిగా కోలుకున్న తర్వాతే తిరిగి షూటింగ్ పునఃప్రారంభించాం. తదుపరి సినిమా విషయంలో ఇంకా ఎలాంటి నిర్ణయానికి రాలేదు. తెలుగు, తమిళ భాషల్లో అవకాశాలు వస్తున్నాయి.


రామ్‌చరణ్, చిరంజీవి

# 'సైరా'తో స్వప్నం నెరవేరింది!

'ఆంగ్లేయులను ఎదురించిన మొట్టమొదటి యోధుడు చరిత్ర తెరమరుగై పోకూడదనుకున్నాం. అతడి కథ ప్రతి ఒక్కరికి తెలియాలి. దానికి సినిమా కంటే గొప్ప మాధ్యమం లేదనిపించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయులు ఈ సినిమా ద్వారా గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడి చరిత్ర తెలుసుకునే అవకాశం లభించింది' అన్నారు చిరంజీవి. ఆయన కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం 'సైరా నరసింహారెడ్డి'. సురేందర్‌రెడ్డి దర్శకుడు. రామ్‌చరణ్ నిర్మాత. ఇటీవలే ప్రేక్షకులముందుకొచ్చింది. గురువారం థాంక్స్‌మీట్‌ను నిర్వహించారు. చిరంజీవి మాట్లాడుతూ 'ఈ సినిమా ద్వారా ఉత్తర, దక్షిణాది సినిమాలనే భేదాలు పోయి..భారతీయ సినిమా అనే ముద్ర ఏర్పడిందంటూ ముంబయి మీడియావారు మెచ్చుకున్నారు. 'చిరంజీవి కెరీర్‌లో చేసిన 150 సినిమాలు ఒక ఎత్తు.. ఈ సినిమా ఒక ఎత్తు' అని కీర్తించడం గర్వంగా అనిపిస్తున్నది. దర్శకుడు సురేందర్‌రెడ్డి తెలుగు ఇండస్ట్రీకి దొరికిన అద్భుతం. ఒక ఎపిక్ సినిమాను పరిశ్రమకు అందించారు.ఈ సినిమాలో నా గురువు పాత్రలో నటించిన అమితాబ్‌గారికి శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను' అన్నారు. సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ 'ఈ ఆనందం చూస్తుంటే మూడు సంవత్సరాల కష్టాన్ని మరిచిపోయిన భావన కలుగుతున్నది. ఈ స్క్రిప్ట్ దగ్గర పెట్టుకొని నిద్రలేని రోజులు ఎన్నో గడిపాను. తండ్రికి గొప్ప సినిమా ఇవ్వాలన్నది రామ్‌చరణ్ కల. ఈ సినిమాతో అది తీర్చారు. వారిద్దరి స్వప్నానికి సాఫల్యత చేకూర్చానని నేను గర్వంగా చెప్పుకుంటాను' అన్నారు. దిల్‌రాజు మాట్లాడుతూ ' తెలుగు సినిమా పరిశ్రమలో 'సైరా' చిరస్థాయిగా నిలిచిపోయింది. ప్రపంచవ్యాప్తంగా తొలిరోజు 85కోట్ల గ్రాస్ వసూలు చేసింది. ఈ సినిమాలో బలమైన ఉద్వేగాల్ని పండించి దర్శకుడు సురేందర్‌రెడ్డి కన్నీళ్లు తెప్పించాడు' అన్నారు. రామ్‌చరణ్ మాట్లాడుతూ 'ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఆత్మ మా అందరికి ఆశీస్సులు అందించింది. నా కలలో కూడా ఆ స్థాయి విజయాన్ని ఊహించలేదు. 'సైరా'తో నా కల నెరవేరింది. ఈ సినిమా కోసం నేను షూటింగ్‌కు ఇరవైరోజులు బ్రేక్ తీసుకున్నాను. విడుదలకు కొన్నిరోజులు ముందు రాత్రి 3 గంటల టైమ్‌లో ఉలిక్కిపడి లేచేవాణ్ణి. నిర్మాతగా ఎలాంటి టెన్షన్స్ ఉంటాయో ఈ సినిమాతో తెలిసింది' అని చెప్పారు.

# తెలంగాణ, ఆంధ్ర కబడ్డీ కథ


పవన్‌కుమార్,సంపత్‌నంది, గోపీచంద్ ,తమన్నా , శ్రీనివాసా చిట్టూరి

గోపీచంద్ కథానాయకుడిగా సంపత్‌నంది దర్శకత్వంలో రూపొందిస్తున్న తాజా చిత్రం శుక్రవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. తమన్నా కథానాయిక. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ పతాకంపై శ్రీనివాసా చిట్టూరి నిర్మిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశానికి బోయపాటి శ్రీను క్లాప్‌నివ్వగా, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్‌రామ్ కెమెరా స్విఛాన్ చేశారు. గోపీచంద్ చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'నిర్మాతలతో ఎప్పటినుంచో పరిచయం ఉంది. చాలా కథలు అనుకున్నాం. ఇది పర్‌ఫెక్ట్‌గా కుదిరింది. 'గౌతమ్‌నందా' తర్వాత సంపత్‌నందితో సినిమా చేయడం ఆనందంగా ఉంది. ప్రేక్షకులకు నవ్యానుభూతిని పంచే కథ ఇది' అన్నారు. 'క్రీడానేపథ్య కథాంశమిది. దీనికోసం చాలా పరిశోధన చేశాను. ఈ సినిమాలో ఆంధ్రా మహిళా కబడ్డీ టీమ్ కోచ్‌గా గోపీచంద్, తెలంగాణ మహిళా కబడ్డీ కోచ్‌గా తమన్నా నటిస్తున్నారు. 25 మంది ప్లేయర్స్ కనిపిస్తారు. బలమైన కథతో భావోద్వేగప్రధానంగా సాగే సినిమా ఇది' అని దర్శకుడు తెలిపారు. సంపత్‌నంది దర్శకత్వంలో తాను నటిస్తున్న మూడో చిత్రమిదని, హృదయాన్ని స్పృశించే ఎమోషన్స్ ఉంటాయని తమన్నా చెప్పింది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సౌందర్‌రాజన్, ఆర్ట్: రాజీవ్‌నాయర్, సమర్పణ: పవన్‌కుమార్, కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: సంపత్‌నంది.


రాయ్‌లక్ష్మి

# ప్రతినాయిక పాత్రలో

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన షీనాబోరా హత్యోదంతాన్ని తెలుగు తెరపై ఆవిష్కరించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. మర్డర్ మిస్టరీ కథాంశంతో రూపొందుతున్న ఈ చిత్రంలో రాయ్‌లక్ష్మి ప్రధాన పాత్రను పోషించనున్నది. షీనాబోరా హత్యకేసులో ప్రధాన ముద్దాయిగా ప్రస్తుతం జైలుశిక్షను అనుభవిస్తున్న ఆమె తల్లి ఇంద్రాణి ముఖర్జీయా పాత్రలో ఆమె కనిపించబోతున్నది. యథార్థ సంఘటనలకు కల్పిత అంశాలను జోడించి రూపొందించిన ఈ చిత్రంలో ప్రతినాయిక ఛాయలతో ఆమె క్యారెక్టర్ సాగుతుందని చిత్ర బృందం చెబుతున్నది. స్వరాజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించబోతున్నారు. 'కెరీర్‌లో ఇప్పటివరకు గ్లామర్, పాజిటివ్ క్యారెక్టర్స్ చాలా చేశాను. నెగెటివ్ షేడ్స్‌తో కూడిన పాత్ర చేయాలనే చిరకాల కోరిక ఈ సినిమాతో తీరనున్నది. జీవితాంతం గుర్తుండిపోయే విభిన్న క్యారెక్టర్ అవుతుందనే నమ్మకం ఉంది' అని రాయ్‌లక్ష్మి చెప్పింది.


అక్షయ్‌కుమార్

# ట్రాన్స్‌జెండర్ లక్ష్మి

బాలీవుడ్‌లో నవ్యత, వైవిధ్యతకు అక్షయ్‌కుమార్ సినిమాలు చిరునామాగా నిలుస్తుంటాయి. తాజా చిత్రం 'లక్ష్మిబాంబ్'లో ట్రాన్స్‌జెండర్ పాత్రలో కనిపించబోతున్నారు అక్షయ్‌కుమార్. సినిమాలో తన పాత్రకు సంబంధించిన ఫస్ట్‌లుక్‌ను గురువారం ట్విట్టర్ ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ఈ ఫస్ట్‌లుక్‌లో నుదుట పెద్ద తిలకం, ముక్కుపుడకతో ఎరుపురంగు చీర ధరించి మహిళా వేషధారణలో వినూత్నంగా కనిపిస్తున్నారాయన. 'లక్ష్మి అనే పాత్రలో నటిస్తున్నాను. కంఫర్ట్‌జోన్ నుంచి బయట పడినప్పుడే అసలైన జీవితం ప్రారంభమవుతుంది' అంటూ అక్షయ్‌కుమార్ పేర్కొన్నారు. తమిళ చిత్రం 'కాంచన' ఆధారంగా రూపొందుతున్న ఈ చిత్రానికి రాఘవ లారెన్స్ దర్శకత్వం వహిస్తున్నారు.


అవంతిక, వాణి

# మంచోడి వినోదాలు

'మంచోడు అనే ఇమేజ్‌ను కాపాడుకోవడానికి ప్రతి మనిషి ప్రయత్నిస్తుంటాడు. ఆ ఇమేజ్‌ను డామేజ్ చేసే చిన్న తప్పును సరిదిద్దుకునే క్రమంలో ఓ యువకుడికి ఎదురైన సరదా సంఘటనల సమాహారమే ఈ చిత్రం' అని అన్నారు విజయ్ దేవరకొండ. ఆయన నిర్మాతగా మారి వర్ధన్ దేవరకొండతో కలిసి రూపొందిస్తున్న చిత్రం 'మీకు మాత్రమే చెప్తా'. తరుణ్‌భాస్కర్, అభినవ్ గోమటం, అనసూయ భరద్వాజ్, వాణిభోజన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. షమ్మీర్ సుల్తాన్ దర్శకుడు. నవంబర్ 1న ఈ చిత్రం విడుదలకానుంది. ఈ సందర్భంగా నిర్మాత వర్ధన్ దేవరకొండ మాట్లాడుతూ 'యువతరాన్ని అలరించే వినోదభరిత కథాంశమిది. ప్రారంభం నుంచి ముగింపు వరకు ప్రతి సన్నివేశం నవ్విస్తుంది. ఇటీవల విడుదలైన టీజర్, పాటలకు మంచి స్పందన లభిస్తున్నది. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు తుదిదశలో ఉన్నాయి' అని తెలిపారు. పావని గంగిరెడ్డి, నవీన్ జార్జ్, అవంతికా మిశ్రా, వినయ్‌వర్మ, జీవన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ:మదన్ గుణదేవా, సంగీతం:శివకుమార్, కళా దర్శకత్వం: రాజ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: అనురాగ్ పర్వతనేని.







